అంకితము

వరమున్ మున్నిడి పక్షపాతమున
నావ్యాసంబుఁ గైకోక
బందరునం దుండెడికృష్ణ మార్మసలినంతన్
నేఁ గలం ధర్మముం
బరిపాలించెద నంచు సింహాపురిఁ
జెప్పం జాల్ప్రజాసేవ
నా కరితిం· గూరిచె దాని కంకితముగా
నర్పింతు నీగ్రంథమున్.

గ్రంథకర్త:

చెళ్లపిళ్లవారి చెరలాటము

ద్వితీయ భాగము.

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారికిని నాకును నడచుచున్న వాదోపవాదములు పత్రికాముఖమున పాఠక మహాశయులెఱింగియే యున్నారు. "తల్లికిబెట్టరావసంత" మనునట్లును సర్వవిధముల నసమర్థుడనై యెట్లో కాలము వెళ్ళఁబుచ్చుచున్న నాపై నకారణముగా ద్వేషించి శాస్త్రిగారు మహోన్నతవ్యాసరాజములు ప్రకటించినారుగదా? వలదని వారించివ్రాసియు నేను వానికన్నిటికి చేతనగునట్లు సమాధానములువ్రాసి పత్రికలలో ప్రచురించి యవి యన్నియు నొక పుస్తకరూపము గావించితిని. వలయువారు నాకు వ్రాసి దాని నుచితముగాఁ బడయఁగలరు.

— ఘోరాసత్యకల్పనము —

మఱియు నీనడుమ శాస్త్రిగారు తమతప్పును గప్పిపుచ్చుకొనుటకు వేయితప్పులను జేసినట్లు ప్రజాసేవ, గోలకొండ లోనగు పత్రికలలో చర్విత చర్వణముగా నేమేమోచెత్తవ్రాఁతలు వ్రాయుచున్నారు. నేను వాటికన్నిటికిని సమాధానము వ్రాసినచో నావ్రాఁతలు నట్టివే యగునను భయముచేతను నాకీనడుమ స్వాస్థ్యము చక్కఁగా లేకపోవుటచేతను, కార్యాంతరవ్యగ్రతచేతను, పై నుదాహరించిన పత్రికలలోని వారి వ్రాఁతలు సరిగాఁజూచుటకు నేని నాకు వ్యవకాశము గలుగలేదు. నేను సమాధానము చెప్పకున్నను వారి వ్రాఁతలే వానికి సమాధానము చెప్పుచున్నట్లగుచున్నవని కొంత విశ్రాంతికలిగించుకొనుటకుఁ గారణమగుచున్నది. యిదికాక యిప్పటి వ్రాఁతలు కొన్నిలోగడ వ్రాసినవే. వానికి నేను సమాధానము చెప్పియేయున్నాను. భావగర్భితములు పరిహాసపాత్రములైన నిందావాక్యములు మాత్రము మిగిలియుండును. వానికిపుడు సమాధానము చెప్పనక్కఱలేదని యూహించితిని.

ఈనడుమ గోల్కొండ పత్రికలలో "ఊరిపిడుగు పీరిశెట్టి మీద" యనువ్యాసము కానుపించినది. అందు మహాఘోరాసత్యము లైన వ్రాతలున్నవి. చిత్తగింపుడు. లోగడనేను వ్రాసిన వ్రాతలలో "రాజమహేంద్రిమున చింతామణీ ముద్రాక్షరశాల సమీపమున ప్రభాకరశాస్త్రిగారు నన్నుఁగలసికొని వెంకటశాస్త్రిగారు మీయొద్ద మూడుమాసములు మాత్రమే చదివినట్లు పత్రికలలో వ్రాయుఁడని తిరుపతిశాస్త్రిగారు చెప్పుమని"రని చెప్పినట్లు వ్రాసితిని. అదిసత్యము గాదనియు దానంజేసి నాకు 20 యేండ్లనుండి వారిపై నసూయ పుట్టి యున్నదని శాస్త్రిగారు నిర్ణయించి వ్రాసినారు. ప్రభాకరశాస్త్రిగారు నాతోనట్లు ప్రసంగింపకున్నచో నాదియసత్యమనుటకు సందేహము లేదు. దీనికి సాక్షి భగవంతుఁడొక్కఁడే. అయిన నట్లు జరుగలేదని భారతము నెత్తిపైబెట్టుకొని పదుగురియెదుట ప్రభాకరశాస్త్రిగారుగాని వెంకటశాస్త్రిగారుగాని ప్రమాణముచేసినచో నావ్రాఁత యసత్యమని నేనంగీకరించి క్షమాపణము గోరుచున్నాను.

మఱియు పంతం ఆంజనేయకవిగారు దివాంధమను నొక ఖండ కావ్యము కల్పించి వ్రాసియున్నారు. వారిని నేను మున్నెఱుంగను. వారు విశాఖపట్టణమునకు వెళ్లుచు రాజమహేంద్రవరమున రైలుదిగి నాయొద్దకువచ్చి తమ్మెఱింగించి తాము చేసిన దివాంధగ్రంథమును చదివి వినిపించి దానిపై నాయభిప్రాయమునుగోరగా నాకుఁదోచినవిధమున నొకయభిప్రాయము వ్రాసియిచ్చితిని.

సదరుగ్రంథమున మొదటనాపేరును వెంకటశాస్త్రిగారిపేరును గణబద్ధములైయున్నవి. ఆగ్రంథ మందంతకన్న శాస్త్రిగారినిగూర్చిన ప్రసంగమేమియులేదు. అందు తమ నిరసనమున్నదనిభావించి దానికి కర్తృత్వము నామీదపెట్టలేదుగాని కారయితృత్వ ప్రేరకత్వ, అనుమోదత్వములన్నియుగాని అందుకొన్నిగాని నాయందున్నవని నన్నునిరసించి

వ్రాసినారు. అందుఁబై నుదాహరించిన సంగతికంటె నేనేమియు దోషము చేయలేదని ఏపాపపుణ్యము నేనెఱుంగననియు బాసచేయుచున్నాను.

ఇంతియకాక గంధర్వ లోకమునుండి పంపుచున్నామని వెంకట శాస్త్రిగారిని నిరసించుచు కొన్నిపద్యములు వ్రాఁతమూలకముగా కొందఱకు పోష్టులో పంపబడినవి. అట్టికాగితమొకటి నాకునువచ్చినది. అది యెవ్వరు వ్రాసిరో యెవ్వరుపంపిరో నాకిప్పటికిని దెలియదు. ఇట్టిస్థితిలోదాని కర్తృత్వము నామీదబెట్టి పాపమున కొడిగట్టి శాస్త్రిగారు వ్రాసి మహాపాపముచేసినారు. నే నెప్పుడు నట్టిఆడుపని చేసినవాఁడను కాను. చేయనుఁ చేతనైనచో నాచేవ్రాలుచేసి బహిరంగలేఖయే పంపుదును. ఇంతనాకు దోషమారోపించుట ప్రాజ్ఞలక్షణముకాదు. ఈసూచించిన మూఁడు విషయములలో నాదోషమున్నచో తత్ఫలము నే ననుభవింతునుగాక. నాదోషము లేక అంతయు శాస్త్రిగారికల్పితమైనచో ఆపాపమచిరకాలములోనే వారిని కట్టికుడుపక మానదని త్రికరణశుద్ధిగాఁ జెప్పుచున్నాను. ఇత్యాదులు చెత్తవ్రాఁతలువ్రాసి యిప్పుడు శాస్త్రిగారు క్రిందబడినను మీఁదఁబడితినని చెప్పుకొనువానివలెఁ బత్రికలకు విరామముగలుగకుండ వ్రాయుచున్నారు- అందు నేను సమాధానము చెప్పదగినయంశ మింతయును బొడకట్టుటలేదు. కావున వారింతటినుండి యెన్నిపత్రికలలో నెన్నివిధములుగా వ్రాసినను నేనేమియు బదులు వ్రాయక పాపము పండి కుండనిండువఱకు నూరకుండి చిట్టచివర బిట్టేసి భళ్ళుమనిపించి కృతకృత్యుఁడనగుచున్నానని విన్నవించుచున్నాను.

— కృతజ్ఞతాభివందనము —

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు ప్రజాసేవ, గోలకొండ లోనగు పత్రికలలో చర్విత చరణముగా వ్రాయుచున్నారు ఆవ్రాఁతలన్నియు ముగియువఱకూరకుండి తరువాత తద్విషయ మాలోచించెదను. నావంశ మాహితాగ్నివంశ మనుటకును, నాపూర్వులు దివాన్ పని

చేసినవారలనియు, గర్హించి నన్నుగూర్చి నొకపద్యము నిందించినవారైరి. వారి తర్కము తదితర విషయములం గూర్చియు నవ్వుల విశదీకరించినారు.

నే 5-5-36 తేదీ ప్రజాసేవ పత్రికలో "ప ని లే ని పా ట" యను నొక నిష్ఫల-వ్యాసములో తన్నుం దండ్రిగా భావించు నొకశిష్యుడు తనకు వ్రాసిన యుత్తరము ప్రకటించినాడు. అది ప్రకటించుటలో నేమి యభిప్రాయమో తెలియదు. ఎవరివారు వారికెట్టి యెట్టి యుత్తరములైనను వ్రాయుదురుగదా! నామిత్రులు వ్రాసినవెన్నో నాయొద్దను నున్నవి. అట్టివి ప్రకటించుకొనుట తమ గౌరవమును బ్రకటించుకొనుటయా? ఆయుత్తరము వ్రాసినవారిపేరు ప్రకటింపలేదు. శిష్యుని వారింగూర్చి కొంచె మిట వ్రాయనవసరము గలిగినది. ఆ యుత్తరమందు:—

"కవిత్రయమువారు వ్రాసిన భారతమును గూడ వ్రాయ సంకల్పించి కృతార్థులైరనియు, కవిసార్వభౌములను బిరుదు వడసి కనకాభిషేకము చేయించుకొనం గలిగి మీచేతిమీదనే గండపెండేరము ధరింపం గలిగినారని యెఱింగియుంటిని............ మన యాంధ్రదేశమున బుట్టిన మహాపురుషులలో వీరుగూడ నొకరని యిప్పటికి నిప్పటికిం గూడ నాకు వారియందు భక్తి గౌరవములు మెండు" అని వ్రాసియున్నారు. వారు రెండవపక్షమునకుం జెందియున్నవారైనను, నన్నుంగూర్చి యిట్లువ్రాయుటచేత వారికి ధన్యవాదము లర్పించుచున్నాను. మతము నారచించిన దురుద్ధరదోషశృంఖలము వారు సావధానముగాం జదివి యర్థము చేసికొనలేదనియు, చేసికొనినచో గర్హించి వ్రాయక నన్ను గేలుమోడ్పులు స్తుతించుచు నెత్తిపైం బెట్టుకొందురనియు, నా యభిప్రాయము. వారు నాయొద్దకువచ్చిగాని నేనువారి యొద్దకుంబోయి గాని శృంఖలమంతయుం జదివి వినిపించి వారి దురభిప్రాయమును దొలంగించి సదభిప్రాయము గలిగింపం గలనని విన్నవించుచున్నాను.

కృతజ్ఞతాభివందనములు.

మఱియు "భారతాదిమహాగ్రంథములతో సహా 108 గ్రంథములు వ్రాసి పాఱవేసిన కవిరాక్షసుఁడు" అనిరి. మహాగ్రంథములు వ్రాసి పాఱవేసి రనగా దేశమంతయు, వెదజల్లినారని నన్నుఁబొగడుట కాదా? "కవిరాక్షసుడు" ఇది వారు నాకు దయచేయించిన మహోన్నతబిరుదముగా నేను స్వీకరించి కవిసార్వభౌమాది బిరుదములకన్న నిది వేయిమడుంగులు మిన్నయని సంతసించుచు వారికిఁ గృతజ్ఞతాభివందనము లొనర్చుచున్నాను. "కవినాం రాక్షసః = కవిరాక్షసః" సామాన్య కవులకు రాక్షసునివంటివాఁడు. (అనేక కవుల గ్రంథములు విమర్శించి దోషములు చూపి వారి నంజఱను వేసినవాఁడు) అనిసూచించు చున్నారు. "వారితో వివాదములకు దిగుటకూడ ప్రమాదమేమో. ప్రతివారు మొదటినుండియు, ఆయన దదేరకము. మీరుకూడాయిలాంటివారితకు దిగడమేమీ బాగులేదనే అభిప్రాయాన్ని వెల్లడించు చున్నారు" అని లేఖకుఁడు తమగురువును చక్కఁగా సమందలించి యున్నవాఁడు.

మఱియు గొన్నివిషయము లందున్నవి. అవి యన్నియు భావగర్భితములే వెంకటశాస్త్రిగారియుత్తరము తమ్ముఁబొగడి నన్ను తెగడుచున్న దనుకొని దానిని బహిష్కరించినారు ఇది తెలివితక్కువలో నొక తెలివితక్కువయని తెలియఁ జెప్పుచున్నాను.

చెళ్ళపిళ్ళ శాస్త్రిగారు నన్నమాయకుఁ డని వ్రాయుటకు నే నెంతయు సంతసించుచున్నాను. "అమాయకుఁ" డనగా తెలివి తక్కువ కుంకయని సమాయకులయిన శాస్త్రిగారి యభిప్రాయ మనుటకు సందేహము లేదు. సమాయకుఁడు గనుకనే తాను మొట్టమొదట తప్పు చేసి వ్యాసములు వ్రాసి వానికి నేను బదులు వ్రాయుటవలన తప్పంతయు నాదియని లోకమూహించునట్లు మఱియు మఱియు వ్రాయుచున్నారు. నేను వారినిదిట్టితినని వేయిసారులు వ్రాసినారు. నేనువ్రాసిన చెరలాటములో నాయనను దిట్టితినన్న స్థలముఁ జూపించినచో

వారిమాటల యందెంత సత్యముండునో లోకమునకుఁ దెలియ పోదు.

—మోసకృత్యము—

ఇప్పుడు వా రంగడిలోది పింగళిలోను పింగళిలోనిది కాలయు లోను పెట్టినట్లు దారియుండెన్నను లేనట్లు గోలకొండ, ప్రజాసేవ, కృష్ణ, మున్నగుపత్రికలలో వ్రాయుచున్నారు. అందప్రస్తుతము లకములు కలవు. పత్రికలు నిండిపోవుచున్నవి. ఆవ్రాత లన్నిఁటికి సమాధానము చెప్పనక్కఱలేదు. చెరలాటము ప్రథమభాగమే చెప్పుచున్నది. తమకు శిష్యులు వ్రాసిన యుత్తరములుప్రచురించు చున్నారు. అవి తమకే తగిలివచ్చుచున్నవని తెలిసికొనకున్నారు. అందొక యుత్తరమునకు సమాధానము జూన్ 20 ప్రజాసేవలో వ్రాసియున్నాను. అదిచూచి మన సమాయకుఁడు సిగ్గు పడవలసియుండును. అమలాపురమునుండి నల్లా చినవెంకటరెడ్డిగారు వ్రాసినపద్యములు కొన్నిమాత్రమే ప్రకటించి యవి నన్నుగర్హించుచున్నవని చెప్పుచున్నారు. అవి యన్నియును బ్రచురించినప్పుడు లోకమెట్లూహించునో? ఇదియే సమాయక లక్షణము! ఇదియే లోక ప్రతారము! ఇదిగాక యాంధ్రపత్రికలో సుబ్బరామయ్యగారును, గాండీవములో బంగారయ్యగారును మమ్మిద్దఱను మందలించియున్నారు. వారు వ్రాసినట్లు మేమిద్దరమును నిందార్హులమే కాని వీరు వారును వ్రాయుట కెట్టిబీజముండును? ఎవరి వలన దోషమున్నది? మున్నెవరీకలహమునకు కారణ భూతులు! మొదట వ్రాసినవాఁడు దోషియా? సమాధానము వ్రాయవలయునా? అక్కఱలేదా? ఇట్లు విచారించి వ్రాయవలసి యుండును.

ఈనడుమ పత్రికలలో వారు వ్రాయుచున్న వ్యాసములుతీసి సాకల్యముగాఁ జదివితిని. గాని సమాధానము చెప్పఁదగిన విషయములు రెండో మూఁడోకన్న హెచ్చులేవు; తక్కినవన్నియుఁ జెరలాటమునఁ జరితార్థములే. గోలకొండ పత్రికలో హరినాగభూషణముగారి

ప్రశంస, శిష్టి
ప్రాయ విః
హిరంగలేశి
వాసి వ్రాసి
నమిచ్చిర
ల్పను. నేనే
మాయనకల
ది దూషణ
ట్టువాని తవ
వాతఁను దిఁ
నితమ్మఁ
ను తిట్టుకొ
నె ప్రతారః
నిగారు" ఁ
పమువారు
నారు. అది
ందుచున్నఁ
రిని "దివ
కలను దుష్ట
షదివాంధవిః
కాశరామన
ప్రజాసేవలో
న్నఁ గాదః
రికెట్టి య
దుగాక

దెలియ(ప్ర)శంస, శిష్టావారి ప్రశంస, ఏకలవ్యశిష్యుని ప్రశంస, దానిపై నాయ
ప్రాయ విషయము, గంధర్వలోక పద్యాల విషయము. వారికిచ్చిన
3 కాలయ్యహిరంగలేఖ విషయము లోనగునవి చర్విత చరణము. పిష్టపేషణముగా
పత్రికా సేవ వాసి వ్రాసి పాఠకులను విసిగించుచున్నారు. ఇందు కొన్నింటికి సమా
ప్తతము లక్ష్యానమిచ్చియే యున్నాను. తక్కినవానికి లోకమే సమాధానము చె
ంటికి సమర్పును. నేనేదేని పేరెత్తినంతలో "నన్ను దూషించినాఁడు" అనుట
చెప్పుచున్నయాయనకలవాటు. ఎందేని నేఁజేసిన దూషణముఁజూపి లోకముచే
న్నారు. అవి యది దూషణమనిపింపగలఁడేమో? చూతముగాక. అందు "తద్దినముపె
యుత్తరముప్రవాని తమ్ముఁడువలె" అని యెవరినో యంటినట! అది తిట్టట! నా
యున్నాను, వాతఁను దిరస్కరించి వ్రాయువారు నాకుఁ దద్దినము పెట్టువారు. అట్టి
అమలాపుర ానితమ్ముఁడనుటచేత వీరును నాకుఁ దద్దినము పెట్టువారే. అని నన్ను
న్ని మాత ను తిట్టుకొనుసట్లైనదిగాని వానిఁదిట్టునట్లుకాదని లోకమూహింపదా?
రు. అవి వి ప్రతారణముగాక యేమగును? వారి యీవ్యాసములో "దివాంధ
దియే స నిగారు" అని మ. రా. రా. పంతంఆంజనేయకవిగారిని దూరినారు.
యాంధ్ర పమువారు వారిగ్రంథములో నన్నును వారిని పద్యరూపముగా స్తుతిం
్యగారును నారు. అది స్తుతికాదనియు, అందలివిషయము మా యుభయులకుఁ
ద్దరముచు ందుచున్నదనియుఁ దెలుపుటకట్లు వ్రాసిరనియు నెంచి
ను? ఎవరి రిని "దివాంధ" మనగలిగినారు. గ్రంథముఖమున మావంటి కూ
ను! మొద లను దుష్టులనుఁ బేర్కొనినందున వారికిట్టిమర్యాద జరుగఁదగినదియే.
యునా? ఈ దివాంధవిషయముఁగాని గంధర్వలోక పద్యముల విషయముగాని,
కాశరామన్న యర్జీల విషయముగాని, నేనేపాపము నెఱుంగనని నేను
ములుతీసి పత్రికాసేవలో వ్రాసియున్నాను. గంధర్వలోకపద్యముల విషయమై
షయము న్నుఁ గాదని యిప్పుడు వారు వ్రాయుచున్నారు. ఆభాగముఁజదివిన
బాటము రికెట్టి యభిప్రాయముపుట్టునో "గోలకొండ" నొక్కమారు తిల
ముగారి ్పదుగాక అదియటుండనిమ్ము. దివాంధము విషయమై నా ప్రోత్సాహ

మాన్యులని వ్రాయుచున్నారు గదా! ఉన్న నేనును లేకున్న వారును నా శిష్యులనుకొనుముగాక! వారు వారి "పనిలేనిపాట" వ్యాసములో లోకము నన్ను నిందించుచున్నదని వేయిసారులు వ్రాసినారు. అది నా శత్రువులు చెప్పవలసినమాటకాదు. మా వాదోపవాదములు వినిన లోకము చెప్పవలసినమాట. శిష్యులు, మిత్రులు చెప్పవలసినమాట కాదు. ఇప్పుడైనను ధర్మజ్ఞులొక సభఁజేసి మావాదోపవాదములు విని తప్పున్నవారిని దండింతురుగాకయని కోరుచున్నాను. నేను వారిపై కృతఘ్నత్వమాపాదించినానఁట! అది పాపుకొనుటకిట్లు వ్రాయుచు న్నానని కోటిసారులు వ్రాసియున్నారు. వారిపై నే నే కృతఘ్నత్వ మాపాదించితినో నాకిప్పటికిని దెలియదు. వారెన్ని క్రూరవ్యాసములు వ్రాసినను నేను నోరుమూసికొనియున్నాను. నాశత్రుపక్షముఁజేరి నన్ను వంచనచేయుతలంపుతో నన్నావారి కపాత్రపుటభిప్రాయము వ్రాసి యిచ్చియుండ దానిపై నేను బదులువ్రాసితినిగాని ప్రచురింప లేను. అదియు "మాఘమువఱకుఁజదివెను" అని వ్రాసినదియు నా దోషములగునేమో! ఇదియే కృతఘ్నత్వ మాపాదించుట యనుకొం దును. అదియే నిజమైనచో దానివిషయమైనవ్రాఁతలే వ్రాయవల యునుగాని నాగండపెండేరమునుగూర్చియు, నాబిరుదములఁ గూర్చియు నా చదువుఁగూర్చియు, నాకవిత్వమునుగూర్చియు, నాభారతమును గూర్చియు నాసర్వవిషయములం గూర్చియు గర్హించి, నిందించి, పరిహసించి, వ్రాయనేమిటికో? మృదువు తప్పకుండ మూడువ్యాసాలు వ్రాసినఁట! దాననాకుఁ గోపమువచ్చినదఁట! మృదువుతప్పకుండసనగా మెత్తనిచెప్పుతో కొట్టితినని చెప్పుటయా యది? ఆవ్యాసములుచూచి నే నూఱకుండక యిహపరాలుచూడక వ్రాసితినట! ఆవ్యాసములు చదివిన వ్వఁడెట్టి శాంతమూర్తియు సైచియుండఁజాలడనియు, నేనిహపరదూరు డఁ గాలేదనియు ఋజువుచేయుచున్నాను. ఆ వ్యాసములు నా మానప్రా ణాపహారములు సాధించుశక్తివిగాని సామాన్యములుగావు. "ఇహపరాల

చూడక......గురుతల్పము, దొంగతనము, వక టేమిటి? రెండేమిటి? ముప్పదిరెండుదాకా దోషాలాపాదించినారు” అని వ్రాసినారు ఇవి వారికాపాదించిన దోషాలని యెట్టి మూర్ఖుఁడును దలంపఁడు. వీరినోటికి హద్దుపద్దులేదు. ఈయన తనవ్యాసములో “చదువేకాక మఱికొన్ని దురభ్యాసాలునేర్చుకొంటి”నని సూచించినారు. దానిపై లోకము నఁగల కొన్నిదోషము లుదాహరించి యిం దేదోషమునావలన నీకుఁ బట్టుపడినది? అని ప్రశ్నించితిని. ఇది వారిపై దోషమారోపించుటయా? దోషాలభ్యాసమయినవని వ్రాయుటతప్పని ఖండించుటయా? బుద్ధిమంతులకుఁ దెలియకపోదు. నావలన నీకీదోషములలో నేది యభ్యాసమైనది? యనుటచేత ఆ దోషము నాకుఁగలిగినపిదప గదా! వారికిఁగలుగునది! కాదందురా? కావున నీ దోషము నాకేగలిగినదని నేననుకొనుటకూడ సమంజసమేయగునా? ఇట్లు నేను వ్రాసినందులకే కృష్ణ నన్ను గర్హించినదని వీరు వ్రాయుచున్నారు. నాయీ మాటలుచదివి కృష్ణ యిప్పుడేమి చెప్పఁగలదో! మఱి యెవ్వరేమిచెప్పఁగలరో! చూచెదనుగాక. నా వ్రాసిన యీదోషములు తనమీదపెట్టుకొని యిట్లువ్రాయుట గుమ్మడికాయల దొంగసామెతను బోధించునట్లిదగుచున్నది. ఈ సంగతి యీయనకుఁ దోపకున్న మఱియొక బుద్ధిమంతునితో నాలోచించుకోవలయునని తెలియఁ జెప్పుచున్నాను.

ఓ బుద్ధిమంతుఁడుగారూ! సమాయకుఁడుగారూ! “సోలెడు బియ్యానికి సోదికెడితే” అని సోది మొదలుపెట్టినారేమి? మీ సోదికి నా సమాధాన మక్కఱలేదు. “కర్ణంజాలక గురువుగారిభారత సాసారము నేఁటారికి ఆధారమైన పద్యాల్లో మొదటిదఁ దగ్గది “స్త్రీ స్వాతంత్ర్యము’ అనేదాన్ని వుటంకించినాను. అని వ్రాసితిరి. ఎందులకు నుటంకించితిరి? మీకేమి యవసరమువచ్చినది? మీకేమి తెలియును? కృతఘ్నత్వమును తొలగించుకొనుటకిది మార్గమా? ఇది నా భారత

మును నిరసించుటకాదా? నేను దానికిబదులు చెప్పనక్కఱలేదా ? దానిపై నాసమాధానము చక్కఁగాలేదంటిరి ? చక్కఁగానున్నదియు లేనిదియు భారత జ్ఞానములేని మీకేమితెలియును ? తెలిసినవారి నడిగి తెలిసికొనవలెను. కర్మముచాలక వ్రాసితినంటిరి. నిజముగాకర్మముచాలకయే యీ పాడువ్రాతల కుపక్రమించితిరని నేను నామాటను బలపఱచుచున్నాను. నా భారతమును నిరసించినప్పుడు మీ గ్రంథమును నేను విమర్శించుటతప్పా? "స్త్రీలనుగూడ" అను పద్యము నేను విమర్శించితినిగదా ! దానిపై మీసమర్థన మెత్తికోలు మొత్తికోలుగానున్నది "స్త్రీలను" ఈ ద్వితీయకు సప్తమ్యర్థము చెప్పుట శాస్త్రప్రకారము తప్పు. జడవాచక మైనప్పుడేయొప్పు. భారతములోని "మనుజుల విప్రుండు" అనునది నే నెఱుఁగనిదికాదు. కను కనే యేకదేశపతితము పనికిరాదని యటనే చెప్పితిని. అది తిక్కన కృతముకాదు. సంస్కర్తల దోషము. "నే నువిదపదిగియెద" అను పాఠమెట్లు "నేను వెనుకకదియెద" అని సవరింపఁబడినదో యిదియు నట్లే సవరింపఁదగినది కాని సాధువని స్వీకరింపఁ దగినది కాదు.

ఇత్యాదులు మనవాండ్రచ్చులో పాడుచేసినవి భారతములో వేనవేలున్నవి. కావున "స్త్రీలను" అనుచో సప్తమిచెప్పుట తప్పు. తప్పున్నదిర; "గురువుగారు నను కంటె యింతకన్న వ్రాస్తే బాగుండదు" అంటిరి. ఇంతకన్న వ్రాయఁదగినవి లేవన్నంత వ్రాసియు "వ్రాస్తే బాగుండదు." అని వ్రాయుటయేమో? ఇది మాయావి మాటకాదా? నీకు నేను స్వల్పముకన్న స్వల్పముగా నైనను గురువునుగాను. నాకునీవు శిష్యుఁడవుకావు. ఇట్టిమాట లోకము ఇంతనుండి వినఁగూడదు. నన్ను నానాదుర్భాషలు పలుకగలిగినప్పుడు మనకీ పాడువరుస లేమిటికి? నీవు నాకపకారమున నావిర్భవించిన గర్భశత్రుఁడవు. కావున నీ శక్తియంతయును నాకడఁజూపి నీయవతారంబునకు ఫలంబు నొందవలసినదనియే యాని నాయభిప్రాయము. "మాఘమునఱకు" అని నా వ్రాసినముక్క

కింత చేసిన నిన్ను నాగర్భశత్రువుగా నేనెంచి నా రక్షణోపాయము నేన చూచుకొనియెద. ఈవిషయమై నేనన్యసాహాయ్య మపేక్షింపను. "మా బిరుదాన్ని వెక్కిరించారు గురువుగారు" అంటిరి మీ బిరుదు మీరె పెట్టుకున్నదని గీరతము చెప్పుచున్నది. అయినను నాబిరుదముల విషయమయి నేను యాచించి తెచ్చుకొంటినని పరిహసించి నప్పుడు నేను మీబిరుదువిషయమై చర్చించుట తగిదా? 'కింకవిసింహబిరుదు' అని వ్రాసితిరది నింద్యము కాదా? దానికి నేఁజెప్పిన యన్యార్థములేదా? ఆక్షేపించినారు. పరిహసించినారు. తిట్టినారు. ఇత్యాది మాటలిఁక వ్రాయవలదు. చేతనయినట్లు వ్రాయవలసినదియే మీరు "కవీంద్ర జగసింహులా?" ఎంతమందిని మ్రింగినారు? లోకకంటకమైన యీబిరుదు తగుల్చుకొనుటకు మీరర్హులా? దివంగతులయిన పేరి కాశీనాథశాస్త్రిగారి మాట తెచ్చినారు. వారెక్కడ? మీరెక్కడ? వారియెదుట మీరు వ్యాకరణములో నోరు మెదలుపగలరా? నాఁడు విజయనగరములో జరిగిన వైభవమంతయు లోకమెఱుంగదా? ఆ విషయ మెత్తకుఁడు. ఎత్తిన మీఁదుమిక్కిలి యగును. మీవ్యాకరణజ్ఞానము లోకమెఱింగినదియే. ఇప్పుడు పాఠశాలలలో జదువు నొకవిద్యార్థితో వాదించి పాణినీయమున విజయము నొందలేరని ముమ్మాటికిం జెప్పుచున్నాను. ఆమేకపోతు గాంభీర్య మట్లుండనిమ్ము. 'స్త్రీస్వాతంత్ర్యము' అను నాభారత పద్యమునకు నాసమాధానము సమంజసము కాదంటిరి. సమంజసమో కాదో మీకేమి తెలియును? పండిత లోకము లేదా? విమర్శకతాశక్తి సామాన్యమా? నన్నయ భట్టారకుని పద్యముతో నాపద్యము తులతూఁగునని నేను చెప్పలేదు. నన్నయగారి పద్యమునకు నాపద్య మామడదూరముగాదు కోటియామడల దూరమందేని నిలువఁజాలదని వ్రాసినను నాకంగీకారమే. వారు త్రిమూర్తులు. నేను వారి పాదరేణువును. మనవిషయమై లోక మేమనుచున్నదో నాకుఁ దెలుపుటకు మీకు మీవారువ్రాసిన యుత్తరములు ప్రమాణము గా

నోవవు. కన్ను తెఱచి చూచిన లోక మేమనుసదియుం దెలియును. 'శిష్ట్రింద్రాతెచ్చి పాద్యాప్రాతలు పాపప్రాతలు, చేతగానివ్రాతలు వ్రాసి, క్రిందపడినను మీఁదపడితి ననుచున్నాఁడు. చెళ్ళపిళ్ళ' అనుచున్నాఁడని యెఱుఁగుము. యేమనుకొంటూందో సూత్రె తెలస్తుని ముచారిత్రె బోఁదపడతది. మీవ్రాతలకు సమాధానముం జెప్పుచున్న నన్ను దూషించువారు మీశిష్యులలోనైన నుండరని నానమ్మకము. నాయిందంతగా నిష్టములేనివారయినను వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, పింగళి లక్ష్మీకాంతముగారు, కాటూరి వెంకటేశ్వరరావుగారు "మీరిట్లు వ్రాయుట తగ"దని మిమ్ము మందలించినట్లు నాకుఁ బ్రత్యక్షదర్శి సాక్ష్యమువచ్చినది. న్యాయాన్యాయములు, సత్యాసత్యములును వా రెఱుంగకుందురా? పాపమున గొడిగట్టుదురా?

ఇక్కడ మఱియు వనంవారి పద్యములం బేర్కొని "సంస్కార మొనరించుకొమ్ము" అనునది పెద్దదోషముని వ్రాపోయినారు చెళ్ళపిళ్ళవారు, దీనికిసమాధానము చెప్పియే యున్నాను. తనకు సంబంధింపని విషయమునైం దానిట్లు వ్రాయుట యెట్టి సమాయకత్వమో తెలియదు. "ఎవరికి నొప్పికలిగినప్పుడు వారేమేని చేయుదురు. వీరువ్రాసిన విట్టివికావు. బూతులుతిట్టినవి కోటులు మేటులున్నవి. "పాశుపతాగ్ని హోత్రమున భగ్గునమండి" అను నొక్కపద్య ముదాహరించితిని. దానికేమో సర్దుబాటు చెప్పఁబోయినారు. అదిచదివిన వారికి వారి సమర్థనము తెలియక పోదు. వీరొక్కప్పుడు రాజమండ్రి ఆర్ట్సుకాలేజిలో నుపాధ్యాయపదనికి (తెలుగుపండితపోష్టునకు) దరఖాస్తు పెట్టినారు. ఆపనికి వీరు సమర్థులు కారని మల్లాదిసూర్యనారాయణ శాస్త్రిగారి కిచ్చినారు. ఆపని తమకు రాకుండఁ జేసినది అప్పుడట క్లార్కుగానున్న అదిభట్ల సోమన్నగారని తెలిసికొని వారిమీఁద పద్యములు

చెప్పినారు. "శా॥ మాదరోద్భవు నీవు..........సామా, పాపహర గ్రామణీ" ఇత్యాదులు సుమారేబది పద్యములు. ఇందు ప్రజాపతి ప్రయోగములు లోనగు నశ్లీల పదములు విన సనర్హములైనవి. పెక్కులున్నవి. అట్టినీచ సంభాషణ మెట్టిజాతి వాఁడైనఁ జేయునా యని సందేహించునను నట్లున్నది. అట్లువ్రాయఁగలిగిన వీరు "సంస్కారమొనరించుకొమ్మా, భూతిగలవాఁడ వగుదువు" అని నేనెవరింగూర్చియో వ్రాసిన పద్యమును దోషయుక్తమని వ్రాయుట యెట్టిదో లోక మూహించుఁగాక.

ఇక్కడ మఱియొక ముద్దుమాట వ్రాసినారు. "యాథార్థము తెలుపడానికి శిష్యుఁడేమో అక్షరాలు వ్రాసుకుంటే యీకోసంయెందుకూ" అనిరి. వీరు వ్రాసినవి యక్షరాలేనట! వీరి పాండిత్య మంతయు చెరలాటము ప్రథమ భాగమున వ్రాసి ముద్రించితిని. దానివలన వీరిచర్య లోకమునకుఁ దెలియక పోదు. మఱియు ప్రజాసేవలో నావిశ్వకర్మ శిష్యుఁడు వ్రాసిన హరికథలో పట్టసాచలమున భద్రకాళి ప్రత్యక్షమైనట్లు వ్రాయుటయే గాక పాణినీయము పాడినట్లు మొదలగు నంశములు వ్రాసెనఁట అదివీరికి కంటగింపైనదట. అందలి గౌరవాగౌరవములు నావికాని వీరివికావుగదా! అట్టిచో నిట్టియోర్వలేమి యెందులకో? "ఒకని కలిమిచూచి యోర్వజాలనివాఁడు తనంతతానే చెడిపోవును" అనినబాలబోధ పుస్తకమైనను జూఁచియున్న నిట్లువ్రాయరు. వీరి కీయోర్వలేమి నేఁడుపుట్టినది కాదు. కొంతకాలమునుండి పుట్టియే యున్నది. నాకు కవిసార్వభౌమ బిరుదమువచ్చుట, స్వర్ణాభిషేకము జరుగుటకు, కవిగండ పెండేరము సంప్రాప్తమగుట, భారతము వ్రాయుట వీరి కిష్టములేదు. మొన్ననీనడుమ నాజన్మదినోత్సవము చేసికొనునప్పుడు వీరికి జబ్బుచేసినదని విని చూచుటకు వెళ్ళి మాటలాడివచ్చితిని. ఆనాడు నాతో ననుకూలముగానే మాటలాడినారు. ఆమరునాటినుండి వ్యాసములు ప్రారంభించినారు. జన్మదినో

త్సవసభలో శిలావిగ్రహముచేయించుటకు దీర్మానము జరిగినట్లు వీరు విన్నారు. వినినప్పుడే వ్రాంతలు ప్రారంభించినారు. వీరివ్రాంతలలో “కృష్ణమూర్తిశాస్త్రిగారే కవిసార్వభౌములైనచో నిఁక వెంకటశాస్త్రి గారో” అని యెవరో తమకు వ్రాసినట్లు వ్రాసినారు. వారు అంతకన్న హెచ్చు పేరుసంపాదించుకో వచ్చును. ఈనడుమ నెవ్వరో “నతనానా కవిసార్వభౌమ శిరఃపాదపీఠుఁడు” అను బిరుదము నొందినారు. వీరంతకన్న హెచ్చయిన బిరుదము సంపాదించుకోవచ్చును ఎవరిదేమి పోయినది. తాము రత్నాభిషేకము నొందవచ్చును. వారును 100 గండపెండేరాలు వేసికోవచ్చును. దానికై చూచుకోవలయును గాని యొకరికి వచ్చినదని పరిదేవనముచేఁత నిరుపయోగమే యగును. వీరికి బందరులో నాటకసమాజమువారు కాలికొక గొలుసు వేసినారు. దాని పేరు నిట్టిదే పెట్టినారు. అది నాచేతిమీఁదనే వేయఁబడినది. దాని కెవరేడ్చినారు? మఱియు వీరికి షష్టిపూర్తిమహోత్సవముచేసి వీరి పుస్తకములన్నియు సంపుటలుముగా ముద్రించినారు. దీని కెవరేడ్చినారు వీరు సాలునకు 10 వేలు వచ్చు భూములు సంపాదించినారు దానికెవరేడ్చినారు? ఏనుగుపై వీరినెక్కించినారు దానికెవరేడ్చినారు? అదృష్టము మంచిది. సంపాదించుకొనినాఁడు మంచిపేరు తెచ్చుకొనినాడని సంతోషించినారు. ఆసంతోషించినవారిలో నేనొక్కఁడనని ప్రమాణముచేసి చెప్పగలను. ఇట్టి నాపై వీరికిట్టి యసూయ పుట్టుట న్యాయము కాదనుకొందును ఇట్టి యసూయాగ్రహ మావహించుటచేతనే యిట్టివ్రాంతలు ప్రారంభమైనవి. తాను వ్రాయువ్రాంతలకేదో కారణము చూపవలయును గావున 4 సం॥ నాటి “శృంఖలము” 3 సం॥ నాటి “మాఘమువఱకు” అనునవి బీజములుగాఁ గొని తనలోపలనున్న మౌర్ఖ్యలేమి సంతయుఁ గ్రక్కవేయవలయును గావున నిట్టిపాడువ్రాతలు వ్రాయ సాహసించెనని మఱియు మఱియు విన్నవించుచున్నాను. ఈ నావ్రాంతతకు దైవమే ప్రమాణము.

పట్టసాచలమున భద్రకాళి ప్రత్యక్షమయ్యెనను విషయములో నించుకంత చెప్పుటావశ్యకము కావునఁ జెప్పుచున్నాను. హరికథలో విశ్వకర్మశిష్యుఁడు ప్రత్యక్షమయ్యెనని వ్రాసియున్నాఁడు. అతనికి నే నేమియుఁ జెప్పియుండలేదు. అనంతపంతుల రామలింగస్వామిగారు "శ్రీకృష్ణకవి జీవిత" మను పేర నాచరిత్రము వ్రాసియున్నారు. అందు పట్టసాచలంబునకుంజని యట భద్రకాళి యెదుటం గూరుచుండి పదునొకండుదినంబులు నిరశనవ్రతంబుపూని (శ్యామలామంత్రము) జపించి సిద్ధింబడసె...... తదేకదీక్షతో ఱెప్పవ్రాల్పక విగ్రహము నిరీక్షించుచుండగా దేవి నానావిధరత్నభూషణ భూషితాంగియై దేదీప్యమానముగ వెలుఁగుచు చిరునగవుతో నేదియోమాటలాడఁబోవుచున్నట్లును, ఆమె వామభుజముపైఁ దన కుమారుఁడు సుదర్శనుని శీర్షమాత్రము కానిపించినట్లును దోఁచెనఁట! అనియున్నది. నాకుమారుఁడు కాలధర్మమునొందినకాలమున ప్రపంచ సంబంధము విడిచి పట్టసాచలంబున భద్రకాళియెదుట జపముచేయుచున్నప్పుడు నాకుఁ దటస్థించిన విషయము రామలింగస్వామిగారితోఁ జెప్పితిని. వారది తమగ్రంథములోఁజేర్చిరి. అదిచూచి విశ్వకర్మ శిష్యుఁడును తన హరికథలో "అమ్మవారిఁగూర్చి తపమొనర్పఁగ సత్యమా శుభదినమున సాక్షాత్కరించె నాభద్రకాళి సద్భక్తితో మనకవి వీక్షించె" అని వ్రాసినాఁడు. అది వీరికన్నుకుట్టినది తెగడుచుఁ దెగవ్రాసిరి. భద్రకాళియెదుటఁ దిండిమాని నేతపించుట సత్యమో కాదో తదర్చకులే సాక్ష్యమీయగలరు. ఇపుడు ధవళేశ్వరములో పుస్తకభాండాగార స్థాపకులైన సత్యనారాయణగారప్పుడటనున్నారు వారినడిగిన నిందలి యాథార్థ్యము తెలియకపోదు. జీవేచ్ఛలేని నేను తదేకదీక్షతో ఱెప్పవ్రాల్పక దేవీ విగ్రహముఁజూచుచుండ దీపముకాంతులా దేవి కవచముపైఁ బ్రసరింప నార్ధరాత్రి కంటికట్లు కానవచ్చినది ఱెప్పవ్రాల్పక ధ్యేయవస్తువునుజూచిన

లోక యద్భుతము కానిపించకపోదు. ఈవిషయము నేఁ జెప్పుటయు స్వామినారు వ్రాయుటయుఁ దప్పుకాదు. అదియె సాక్షాత్కారమనుటకుఁ గారణమైనది. నాకొక వ్యక్తిగావచ్చి దర్శనమిచ్చి నాతో మాటలాడి నాకు వరములిచ్చి దీవించి పోయినదని చెప్పుటయు, నట్లువ్రాయుటయు. దానికి నేనంగీకరించుటయుఁ దప్పయిన నగుఁగాని యిది తప్పుకాదని మనుష్యుఁడైన వాఁడంగీకరింపకమానఁడు. ఇందు నేనించుకంతయు నాత్మవంచనము చేసికొనలేదని బాసచేయుచున్నాను. చూపోవని వారు వెల్లడించినను వ్రాయుచుగాక హూష్ కాకీ! యనుటయే దానికి సమాధానము.

— బెదరించుట —

చెళ్ళపిళ్ళకన్న నా విశ్వకర్మ శిష్యుఁడు గొప్పవాఁడు. యోగ్యుఁడని వారినిట్లు వ్రాసినారు. వ్రాయకున్నను వ్రాసితిననియే యనుకొందును. లోకమున మనుష్యుఁడు రెండుముక్కలు చదివినంతమాత్రమున గొప్పవాఁడు, యోగ్యుఁడు, కాఁజాలఁడు. "ఆత్మవత్సర్వ భూతాని యః పశ్యతి స పశ్యతి" భూతదయకలిగి, పరోపకారపరాయణుఁడై, పరుల కీర్తికసూయపడక, దేవబ్రాహ్మణ భక్తియు మాతా పితృ భక్తియు, గురుభక్తియుఁగలిగి సత్యసంధుఁడై యున్నవాఁడే గొప్పవాఁడు, యోగ్యుఁడు, నావిశ్వకర్మ శిష్యుఁడు సుస్వభావముగలవాఁడు. పరుల మేలుకోరువాఁడు కావున నాయభిప్రాయమును వెల్లడించుటలో నేను దోషినికాఁబోను. పెద్దశిష్యుఁడని తన్నెత్తి పొడిచినాఁడఁట! విశ్వకర్మశిష్యుఁడని నన్ననినపుడు ఎత్తిపొడుపుకాదా? అనినాఁడనిననిదిమాత్ర మెత్తిపొడుపెట్టగును? "యిందులోయింకో చిక్కు, నక్షే కూర్చుంటిమేమే అంతతక్కువా? "అని వారినెప్పుడో ప్రశ్నించినారఁట! ఏదేమో నాకికి సర్టిచెప్పినారట యింకావారి తిగాయిదా పూర్తిగా నిచ్చినదిలేదఁట! ఏమో అడుగుతారఁట అని నన్ను బెదరించుచున్నారు. నా వ్రాతలలో వారి యెక్కువతక్కువ లేమియున్నవి?

వారేమడిగిన నడుగవచ్చును, వారెల్ల వారిని ప్రేరేచిన ప్రేరేపవచ్చును వారివద్దశిష్యుడుగారు పైవిషయమై నన్ను నిందించుచు కొన్ని పద్యములు వ్రాసినట్లు వినుచున్నాను. ఆఫలము నిర్దోషిని నన్నుఁజెందక వారినే చెందఁగలదని నాయభిప్రాయము నేను ఓగిరాల సుబ్బారావుగారిని దూషించినట్లు వీరు వ్రాసినారు. వారేమో వీరికివ్రాసిరఁట! వీరు దానిని దొక్కిపెట్టి మీరు గలుగఁజేసుకోవద్దని వారిని వారించినారఁట! వారింప నక్కఱలేదు. లవమాత్రమైన సుబ్బారావుగారిని నేను దూషించినట్లు నావ్రాఁతలలోఁ జూపఁగలిగినచో వీరు సత్యసంధులని లోకమనును. లేకున్న సీ యనును. ఇవన్నియు సమాయకుని మాయవ్రాతలు సరస్వతీ నాములు కొందఱు పురుషులున్నారని నేనేఁజెప్పియున్నాను. ధర్మశాస్త్రము మాత్రమే చెప్పినాను. సన్న్యాసులలో బ్రహ్మానంద సరస్వతి బోధానంద భారతీ, యను నవి సంప్రదాయమును దెలుపునని. "కరంచందుగాంధి" యను నట్టివని సంప్రదాయమును దెలుపునవి, బోధించుచున్నాను. వారింటిపేరు "చెళ్ళపిళ్ళ" యని నేనెఱుంగుదును. బుద్ధిపూర్వకముగా నేను "చళ్ళపిళ్ళ" యని గేలిచేసినట్లు వ్రాసినారు. బుద్ధిపూర్వకమనుట పాపహేతువు. నేనెప్పుడట్లు వ్రాయను. అందు నాకుఁగలుగు ఫలము లవమైనను లేదు. నావ్రాతలో నెటనైననట్లు పడియున్నదేమో నాకుఁదెలియదు. పడియున్నచో నది యచ్చుతప్పుగాని నాకలముతప్పుగూడ గాదు. కవిమండన బిరుదాంకితులగు మంగళగిరి కృష్ణద్వైపాయనాచార్యులవారి 22 పద్యములును ప్రచురించినప్పుడు తద్విమర్శనము చేయకమానను.

జూన్ 20 తేదీ "గురువుగారు పట్టి అమాయకులు" అను శీర్షికతో పెద్దవ్యాసము వ్రాసినారు. ఆవ్రాతలన్నియు, మును పేర్కొనఁబడినవియే, నావ్రాసిన శృంఖలములో పండితులను దిట్టితినని లోఁగడ నేయునాథులు వ్రాసి ఇప్పుడది ప్రకటింపఁబడినది గావున సందు లో

షములు తామన్నటులు కానిపింపమింజేసి "శృంఖలములో కొంతభాగము ప్రకటింపలేదు. ఆప్రకటింపని దానితో తిట్లున్న" వని వ్రాయ మొదలు పెట్టినారు. నేనువ్రాయునది చెర్లాటముగాని శృంఖలము కాదుగావున దానిలోవలసినంత మాత్రమే తీసికొంటిని. పౌరుషము గలవారైనచో నావిడిచిపెట్టిన భాగములో పండిత దూషణ మెంతయున్నదో ప్రకటింతురుగాక. చెరలాటములో నే నుదాహరించిన వారితప్పులకు సమాధానము చెప్పలేక, తమతప్పులవంటి తప్పులనుకొని, నాభారతమునుండి కొన్ని చెప్పిచూపినారు. వానికిసమాధానము చెప్పి తప్పులు కావని పండితులను ఒప్పింపఁగలను. కాని యిప్పుడుమాట వరుసకు నావన్నియుఁ దప్పులేయని యొప్పుకొందును. ఈచెప్పుటచేత తమగ్రంథములో నేను జూపినవన్నియు తప్పులేయగు చున్నవి గదా! తామును నావంటి కవియే యయ్యెను గాని విశేషమేది? ఇట్టిస్థితిలో "బ్రహ్మయ్య శాస్త్రిగారి శుశ్రూషచేయుకుంటే నేనున్నూ తమవంటి కవినే యగుదును." అనివ్రాసిన తన యహంభావము ఏమి కావలసియున్నది? పటాపంచలు కావలసియున్నదికదా? వీరి కవిత్వమునకు బ్రహ్మయ్యశాస్త్రిగారి శుశ్రూషగడ్డి కరకంత ప్రయోజనకారికాలేదని లోఁగడనేను వ్రాసినది సత్యమైనదని లోకమునకుఁదెలిసియుండలేదా? నేఁజూపిన తప్పులు వ్యాకరణముచే తప్పులు కావని నిర్ణయింప లేకపోయెఁగదా! కఱికుక్కను గంగగోవును జేయుటయెట్లు? తప్పు లెప్పుడును దప్పులే. యొప్పు లెన్నటికిని గాఁబోవు ఎంతవారి కవిత్వలోనైననుఁ దప్పులుండవచ్చును. ఇట్లు తెలిసి వివేకి యైనవాఁడు నేనింతవాఁడ నంతవాడనని విఱ్ఱవీగఁడు "నేనును మీవంటికవినే యగుదు" ననుటచేత నాభారతము గణబద్ధమనుట చేతవారికవిత్వము జోలికిఁబోయితిని. కాని నే నెప్పుడు వృథాగా నొరుల కవిత్వాదికము నాక్షేపింపను. నాపైవచ్చినపుడు నేనూరకుండను. ఇది నాస్వభావము తెలిసినవారికిఁ దెలియకపోదు. "తమరు నొకళ్ళను ఆక్షేపించడానికి ఆరంభించకూడదు." అనివ్రాసినారు. కత్తిపుచ్చుకుని నఱకవచ్చినవాణ్ణి

క్షమింప వలయునని యేశాస్త్రమును జెప్పదు. నేను వెనుకముందులు పాఱఁజూడక కలమాగకుండ పద్యమల్లు స్వభావము కలవాఁడను. నాభారతములో పెక్కుస్థలముల తప్పులు పడియున్నవి. నేనిప్పుడు "శ్రీకృష్ణభారతభావార్థదీపిక" అను నొకగ్రంథమువ్రాసి ముద్రాభ్రంశములు, ప్రమాదములు, అజ్ఞానజములులోనగునవియేకాక భావార్థములంగూడ సువ్యక్తములగునట్లు చేయుచున్నాను. నాభారతములో నెట్టి తప్పులుండునో మచ్చునకొక పద్యము 40 పుట భీష్మపర్వము;—

శా. చాపాచార్యుఁడు దగ్రకోపమున నప్పాంచాలరాట్సూతిచేఁ
జాపంబుం దెగనేసి సారథితలంజక్కాడి క్రొవ్వాడియై
వాచింపందగు నాల్గునారసములన్ వార్వంబులంద్రుంచినం
గోచంబింతయులేక సింహారవముతోఁ చస్థితిం జేయుచున్.

ఇందు మొదటిపాదమున యతి దప్పినది. కారణము మొదటి 'చా'కు పాంచాలలోని 'చా' యనునట్టిది భ్రమపెట్టినది. ఈ చాపాచార్యుని లోని 'చా' 'యే' "వాంచింపందగు కోచంబింతయు" అని పకారప్రాసమునకు చకారప్రాసము వేయించినది. ఈపద్యమునన్నుఁ గూర్చి యేమిచెప్పుచున్నదియో లోకమూహించుగాక. యతిప్రాస లక్షణము తెలియక చేసినతప్పని చెప్పునా? ధారాప్రవాహములో నిట్లయినదని చెప్పునా? దీనినిట్లు భావార్థదీపికలో—

"శా. చాపాచార్యుఁడు దగ్రకోపమునఁ బాంచాలాత్మజుందాకిత
చ్చాపంబుం దెగనేసి సారథితలంజక్కాడి క్రొవ్వాడియై
రూపింపందగు నాల్గునారసములందుంగించి వార్వంబులన్
గోపంబెంతయుమీఱ సింహారవముతోఁ చస్థితింజేయుచున్"

అని సవరించితిని మఱియు ననేకస్థలములలో నకారమునకు రకారము, లకారమునకు టకారము ప్రాసములుపడినవి. ఈ దోషము యతులలో గణములలోగూడ పడియుండవచ్చును. మఱియు నచ్చు

తప్పు లనేకములున్నవి. నేనింతవాఁడనని గర్వించి నా తప్పు తప్పు కాదని యహంభావమున మూర్ఖ వాదముచేయువారిని సహింపను. చెళ్ళపిళ్ళవారు తప్పయినను తమది తప్పుగాదని వాదించితిరస్కరింపఁబోయి తిరస్కరింపఁబడుదురు.

జూను తే 20 ది కృష్ణలో కొండంతవ్రాసినారు అదియంతయు లోగడవ్రాసినదియు, విమర్శింపఁబడినదియును. ఇట తిరువెంగడాచార్యులవారి ప్రశంసతెచ్చి "డిల్లీకిడిల్లే" అనునది సాధువని పింగళి సూరన్నగారిదనుచు "రోళ్ళాగోకళ్ళుంబాడిరి" అనునది ప్రమాణీకరించినారు. ఇదిలేఖకదోషము. నేను చెరలాటము 85 పేజీలో సూచించినవారి తప్పులకుప్పలో రెండుమూఁడు తప్పులుమాత్రమెత్తుకొని "తేలప్రొల్విభుఁడు సింహాద్రిరాట్పుత్రిక—" ఇట నేకాన్వయదోషమనినచో మీ భ్రాంతములో "నాదగుపాణిగ్రహణంబానర్పఁదగు" అనుచోట నీ దోషమున్నదని చెప్పుటకుఁ గాఁబోలు వ్రాసినారు. "త్రికమునకు నానీమామి" లకీ దోషముపట్టదనివీరికింతెలి.సుదేమో? అయిన ఇటనాదగు పాణిగ్రహణము (వివాహము) అని కాని నాదగు పాణియని కాదు. అట్లయిన నేదీయేకదేశాన్వయదోషము? "దేవతాచక్రవర్తికి నాచార్యుని యంతవానిసుతుఁడు" ఇదేటికివ్రాసినారో? ఇందు నేకాన్వయమునియా? వ్యస్తమైనప్పుడును దోషమా? లేక దేవతాచక్రవర్తి, ఆచార్యుఁడు, సుతుఁడు, ఇవి తప్పులనియా? "నీదు నధరామృతము" ఇట నమృతమేకాని యధరము కాదు. అమృత మధరసంబంధమని యర్థము; "నాదుహితృప్రాణవిభుఁడు" నా యల్లుఁడనియర్థము; 'జామాతాదుహితుఃపతిః'. ఇట నలుక్సమాసము దుహితృప్రాణవిభుఁడు=లుక్చమాసము; ఇంతేభేదము ఇంతమాత్రము తెలియనందులకు లోకమానందపడవలసియున్నది. మఱియునందు సూచించిన అందచందములు, ప్రతిప్రభవాబ్దము, చూపఱులు, చెవు

లూరుచు, జటప్రోలిండిర, జితకాశి. కోమిరెలు (కూతులు) అలఘుని యాజ్ఞ గైకొని మృతాయిత్తుఁడు, (హల్లుతోడనే యతిచేయవలయును) ఇంతేనిని, కింకవి గజసింహబిరుదు, ఇత్యాదులెన్నో నేనుతప్పులని వ్రాసితిని. అన్నిటికి నాభారతమే ప్రమాణీకరించి సమర్థింపగలిగినప్పుడు నా ప్రయోగములు తప్పులు కావనియు, వీరివితప్పులనియు. కోర్కాలు చూపటులు, లోనగువానికి వీరిచ్చిన ప్రయోగము లపప్రయోగము లనియు, రుజువుచేయుచున్నాను. "స్త్రీలనుగూడ" అను వీరిపద్యము తప్పుల పద్యమని చెప్పితిని. సమాధానమురాలేదు. ఇవియన్నియు గ్రంథవిమర్శనభాగమున వివరించుచున్నాను. నా బిరుదములు లోఁగడ నేను యాచించి సంపాదించుకొంటినని వ్రాసియు తచ్చరిత్రము నేను వివరించుటంజేసి యావిషయము విడిచి "కవి సార్వభౌమ బిరుదము" అశ్వమేధము వంటిది. లోకజయముం గాంచినప్పుడే తగును గాని లేనప్పుడు తగదని ముచ్చటించినారు. నేను 120 గ్రంథములు రచించుటయేగాక మహాభారతము 18 పర్వములు నొక్కచేతిమీఁద వ్రాసితినని కాంబోలు లోకమునాకాబిరుదమును గ్రహించినది. సమర్థుఁడనుకాకున్నను లోకానుగ్రహము గాదనక స్వీకరించితిని. నా ప్రతిపక్షులు నాకన్నమిన్నగా కవిత్వము చెప్పఁగలిగినప్పుడు ఆ బిరుదము విషయమై ఆలోచింపవలసియుండును. అంతవఱకు వారు కిమ్మనుటకేని యధికారముగలవారు కారు మఱియు మావంశమాహితాగ్ని వంశమనియు, మాతాత తాతగారును మాతండ్రిగారును దివాన్‌పని చేసిరనియు, ఆహితాగ్నులవిషయం జెప్పితిని. శ్వపిళ్ళవారు కాదని పరిహసించినారు. ఆత్మవంచనము చేసికొంటిరని వ్యాసములు వ్రాసినారు. మా వంశమువారిని సుమారు 150 మందిని నే నెఱుంగుదును. అందు అర్ధముకన్న పైగానే యజ్ఞములుచేసినవారు కలరు. మా తాతగారు నేకయజ్ఞములుచేసియు కంచిలో నప్పయ్యదీక్షితులవారివలె నాధా

కము నాఁటిపేరనే పిలువఁబడినారు. మాతండ్రిగారు మున్నటి పార్థివ సంవత్సరములో నగ్నిష్టోమము చేసినారు.

—అసత్యకల్పనము—

"యజ్ఞంచేస్తే యెవరికయినా సోమయాజిబిరుదం వుండదా" అన్నారు. సోమయాజి బిరుదమెక్కువయా? దీక్షితబిరుదమెక్కువయా? వీరికేమి తెలియును? సోమముచేసి చయనాదులు చేసినవారిని, సోమయాజులు, యాజులు, చయను లనుటకంటె "దీక్షితు" లనుటయే యుత్తమమని పెద్దలందురు. ఇప్పటికిని దక్షిణాది దేశములలో యజ్ఞములు చేసినవారు దీక్షితులనియే పిలువఁబడుచున్నారు. మాతండ్రిగారు పార్థివసంవత్సరములో నగ్నిష్టోమము చేసినారు. అందునే నాధ్వర్యవము చేసితిని. వారికి సోమయాజి బిరుదమున్నది. ఇట్లుమన చెళ్ళపిళ్ళకుఁ దెలియును. తెలిసియు నట్లువ్రాయుట స్మృతిచెడియని మనము ఊహింపనగు.

"మాతాతతాత శ్రీమందపాటన్వయ మండలేశ్వరు చెంత మంత్రియయ్యె, మాతండ్రి కోటరామమనుహేంద్రు చెంగట మంత్రి పదంబున మహిమగాంచె" అని నేనువ్రాసికొంటిని. మాతాతతాత సర్వేశ్వరదీక్షితులుగారు. వారిధర్మపత్ని పాపసోమిదేవమ్మగారు ఆమెకు ఘనాంతము వేదము, చయనాంతము శ్రౌతము తండ్రి కేశవావధానిగారియొద్ద వినికి వలనవచ్చినవి. ఆమెమహత్త్వము దెలుపు గ్రంథము లెన్నియోయున్నవి. మాతాతతాతగారు రఘుదేవపురము రాజధానిగాగొన్న మందపాటివారి సంస్థానమున దివానుగా నుండినట్లును, మాతండ్రిగారు కోటరామభూపతి దేవుంగారియొద్ద 20 సంవత్సరములు దివాన్‌గా నుండినట్లును అనేకనిదర్శనపత్రములు కలవు. అవసరమైన నవియెల్ల ప్రమాణీకరించెదం గాక. ఇట్టిస్థితిలో "మావంశమాహాత్మా

గ్ని వంశము, మా పూర్వులు దివానులుగ నుండి” రని నేను వ్రాసి కొనుట పరిహాసపాత్రమగుటకగునా? ఇట్లు మావంశమును బరిహాసించుటచేత పుణ్యలోకములలోనున్న మాపూర్వులే వీరికి బుద్ధిచెప్పగలరను దృఢవిశ్వాసముతో నూరకున్నాడను. ఈతుంటరి వివాదమున మాలో నేమి తిట్టుకొనినను దిట్టుకొనవచ్చునేమో కాని వంశమును దలపెట్టుట వేంకటశాస్త్రిగారికి తగునో తగదో పెద్దలే నిశ్చయింతురుగాక. తమవంశములోని నారాహితాగ్నులు ఉద్యోగమును చేసినారని చెప్పరంటగాని “కొంచెముగానో గొప్పగానో కవిత్వముచెప్పువారు” అని వారువ్రాసికొనిరి. నేనావిషయమై వ్రాయకూడదు గాని వారి వంశమంతయుం దెలిసికొనినచో చెళ్ళపిళ్ళ సగసకవిగారు, వీరు, మాత్రమే కవులనిపించుకొనినారు గాని మూడవవారిని పేర్కొనుటకు తావు లేదని మనవిచేయుచున్నాను. వారివంశముంగూర్చి నేనిప్పుడంతకన్న వ్రాయందలంపలేదని విన్నవించుచున్నాను.

ఇట్లు మాకిద్దఱకు వాదోపవాదములు జరుగుచున్నప్పుడు మ. రా. రా. నిడమర్తి జలదుర్గాప్రసాదరాయుడుగారు మొదలగువారే కాక. రాజమహేంద్రవరమునందలి బోధనాభ్యసన కళాశాలలో ప్రిన్సిపలుగా నున్న మ. రా. రా. విస్సా అప్పారావుపంతులుగారు నాయింటికి దయచేసి “మీరును వేంకటశాస్త్రిగారును వివాదపడి వ్యాసములు వ్రాసికొనుట మంచిది కాదు. మీరువిరమింపుడు. వారిని నేను విరమింపజేసెద” అని నాకెతో బోధించినారు. అప్పుడు నేను మీసెలవుప్రకారము చేయుటకు సిద్ధముగా నున్నాను. వారు వ్రాయకున్నచో నే నింకం గలమెత్తను. అని చెప్పితిని. వారు మంచిది. అని చెప్పి దయచేసినారు. తరువాత వారు కడియమునకు వెళ్ళి వెంకటశాస్త్రిగారితో నాతో చెప్పినట్లే చెప్పినట్లు తెలియవచ్చినది. వీరికి వారేమిచెప్పినారో తెలియదు గాని వేంకటశాస్త్రిగారు వ్యాసములు వ్రాసి నన్నుగర్హించుట మానలేదు. కృష్ణాపత్రికలో గోలకొండలో

గొన్నివ్యాసములు శరపరంపరలుగా వచ్చుచునే యున్నవి. అవిచూచి యును అప్పారావుపంతులుగారి కిచ్చిన వాగ్దానమును బురస్కరించు కొని 29 దినములు కలమెత్తి యేమియు వ్రాయకూరకుండియు, "వారువ్రాయకున్నచో" అను నామాటలోని సందునుబురస్కరించుకొని ఈద్వితీయభాగము వ్రాయుటకుం గడంగి యిట్లు వారి వ్రాతలకు సమాధానము మాత్రమే వ్రాసి— "బ్రహ్మయ్యశాస్త్రిగారిశుశ్రూష చేయకుంటే నేనును మీవంటికవినే యగుదును" అని తనయతిశయమును వెల్లడించుకొనుట చేతను, నాభారతములో "స్త్రీస్వాతంత్ర్యము అనుపద్యము దోషభూషిత మనుటయే కాక చేతగానియాక్షేపణములు కొన్నిచేయుటచేతను, పుణ్యై ర్యశోలభ్యతే" అనునట్లు తనపూర్వపుణ్యము మంచిది గనుక తనకేతప్పులును రావనియు, దానే సర్వోత్కృష్టుఁడనని చెప్పుకొనుటచేతను, మఱియు ననేకవిధముల నన్ను గర్హించుటచేతను, సర్వజ్ఞుఁ డెవ్వఁడును గాఁడు, ఆయనయుఁ గించిద్ జ్ఞుఁడు వారికవిత్వము తప్పులతడక యని లోకమూహించునట్లు చేయుటకు వారిగ్రంథముల సారభ్య మంతయు విమర్శింప నెంచి మొదటనే గ్రంథము విమర్శింతునో యని కొంతచర్చించి దేవీభాగవతము, భారత నాటకములు లోనగునవి యుభయకర్తృకములు అందలి దోషములు చెప్పిననవి "జితకాశి" లోనగు శబ్దములకుం జెప్పినట్లు "మాతిరుపతి శాస్త్రి చేసినదికాని యాతప్పు నేనుజేసినదికా" దని తప్పించుకొనునను భయముతో నాగ్రంథములు తరువాత విమర్శింతు మని యీనాడుమ వీ రొక్కరే రచించిన "బొబ్బిలిపట్టాభిషేకము, విక్రమచెళ్ళపిళ్ళ" అను రెండుగ్రంథములను విమర్శించుటకుం బూనుకొని కృతకృత్యుఁడనైతి నని విన్నవించుచున్నాను. ఈవిమర్శనముపై వారిసమర్థ మున్నచో దానిని నిందే ఖండించి వారిదోషములు దురుద్ధరములేయని యిందుమూలముఁ దెలుపుకొను చున్నాను.

శ్రీరస్తు.

చెళ్ళపిళ్ళవారి చెరలాటము

బొబ్బిలి పట్టాభిషేక విమర్శనము.

పీఠిక

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు "నే నింతవాఁడ నంతవాఁడ మూఁడు లోకములకుం జాలినవాఁడ నాకు దైవసహాయమున్నది. నేనేకవి" నని పత్రికలలో వ్రాయుచుండుట పాఠకమహాశయు లెఱింగినవిషయమే. తొల్లివీరును తిరుపతిశాస్త్రిగారును గలసి దేశసంచారముఁ జేయుచు గద్వాల లోనగుచోట్ల నవధానములుచేసియున్న కారణంబున "ఘటం భిత్వా" న్యాయంబునఁ గొంతపేరు సంపాదించియున్నవారు. తిరుపతి శాస్త్రిగారు కాలధర్మము నొందినవెనుక వీరు నీరెండినచెఱువులోని చేఁపవలె బయటఁబడవలసినవారైనారు. వీరు శ్రవణానందము, గీరతము, లోనగుగ్రంథములు వ్రాసినారు. ఆ గ్రంథములలో నేదిలోకోపకారకమై నిలువఁదగినదో యని వానిని చర్చించి వ్రేలు మడిచి లెక్కపెట్టవలసివచ్చినప్పు డొక్కటియు లెక్కకు రాదనియే చెప్పవచ్చును. అన్నియు గ్రామ్యభూయిష్ఠములే. శ్రవణానంద మొకకవి సమారుఁ డొక భోగముదాని నుంచుకొనినసంగతి కలది. అది యన [illegible]వ్యము; గీరతము రామకృష్ణకవులను దిట్టుట కేర్పడినది. అందు వారువ్రాసిన యుత్తర ప్రత్యుత్తరములు లోనగువిషయములుండును. "పుష్పైర్యశో లభ్యతే" అని వీరు వ్రాసికొన్నట్లు వీరికి పేరువచ్చినది గాని గురుకు[illegible] నేర్పు[illegible] వచ్చినది కాదని స్పష్ట మగుచున్నది [illegible] భీరస్యను. ఇట్టిస్థితిలో వీరి

కిప్పుడు రెండుచిక్కులు వచ్చిపడినవి. తిరుపతిశాస్త్రిగారు గొప్పపండి తులు మంచికవిత్వము చెప్పువారు, వారితోఁగలసియుండినప్పుడే వీరి ప్రతిభ యనునది యొకటి. వెంకటశాస్త్రిగారు కృష్ణమూర్తిశాస్త్రి గారి శిష్యులనునది మఱియొకటి; ఈరెండు చిక్కులలోఁబడి శ్లేష్మము నంబడిన యీఁగలాగునం గొట్టుమిట్లాడుచు, ఇపుడు నిష్కారణముగా నాపైఁ గలహించి నే నింతవాఁడ నంతవాఁడ నని నన్ను నిందించుచుఁ గొన్నివ్యాసములు వ్రాసి "నేను బ్రహ్మయ్యశాస్త్రిగారి శుశ్రూష చేయకున్న మీవంటికవినేయగుదు"నని నన్ను గర్హించి నా భారతము దోషదూషిత మని నాకవిత్వ మధమ మని నిందించినారు ఆ కారణముం బురస్కరించుకొని నే నిపుడు వారికవిత్వ మిట్టిదని లోకమునకు నివేదింపవలసినవాఁడనైతిని. వారియుపన్యాసములు "నానాకూళకషాయము" అనునట్లు తలయుఁదోఁకయు దారియుం దెన్నునులేక యెట్లుండునో కవిత్వము నట్లేయుండును. ఇపుడు వీరు వ్రాయువ్యాసము లెల్ల గ్రామ్యరమ్యములో గ్రంథభాషయు నట్టి రమ్యతనే పొందియుండును. పూర్వకవుల గ్రంథములలోని ప్రమాదములు ఇప్పటివారు తెలియక యుపయోగించునవియు వీరి వ్రాతలకుఁ బ్రమాణము లగుచుండును. వీరికవిత్వమందు గాంభీర్యము నుందునకైనం గానరాదు. సందర్భశుద్ధియు నట్టిదిగానే యుండును. ఈవిషయమంతయు ఋజువుచేయువాఁడనై వీరిగ్రంథము లిట్లు విమర్శించుటకుం బూనుకొంటిని. అందు మొట్టమొదట వీ రిటీవల రచించిన బొబ్బిలిపట్టాభిషేకము :—

ఇందు మొదట కృతి సమర్పణ పద్యములు గ్రంథారంభమున ప్రభవ సంవత్సరవర్ణనము శిశిరర్తువు, వెంకటశాస్త్రిగారి కొడుకు ఉపనయనము, వెంకటశాస్త్రి బంధువులను బిలువ గ్రామాంతరముల కేగుట, ఉత్తరమువచ్చుట,వీరిజవాబు, పట్టాభిషేకమునకు వెళ్ళివచ్చి ... ఉపన్యాసములో బంధువులు బొబ్బిలిసంగతిచెప్పుమనుట, ఇఁక

మూడు నెలలలో తన కుమారుని పెండ్లిలో చెప్పుదుననుట, వసంతము వచ్చుట, విభవసంవత్సరము పెండ్లిలో నీకథ బంధువులకుఁజెప్పుట కళింగదేశము, బొబ్బిలి సంస్థానము, బొబ్బిలిమేడలు వర్ణించుట, బొబ్బిలియుద్ధపుమాటలు, వెంకటగిరివారిం జేరఁ్కొనుట, ప్రభవాబ్దము, మాఘము, శాలి 1049, హూణ 1928 ఫిబ్రివరి తే 2 ది ద్వాదశి పురోహితుఁడు ముహూర్తముఁబెట్టుట, గృహములలంకరించుట, సీతారామస్వామికి శుభలేఖ, గవర్నమెంటునకు లేఖ, మైసూరు మొదలగు వారికి లేఖలుపంపుట, పురిలోని మేడ లలంకరించుట, పందిళ్ళు వేయుట, వెంట్రప్రగడలోనగు రాజులు ఇంగ్లీషుదొరలు మొదలగు వారు వచ్చుట, వారికి విడిదులిచ్చుట, రాజు మోటారెక్కుట, గుడివద్దదిగుట, ప్రదక్షిణించుట, భోగమువాండ్రాడుట, పాడుట, ఉత్సవము, సూర్యోదయము, రాజు తలయంటుకొనుట, రాజులను వేర్వేఱచెప్పుట, సింహాసనమెక్కుట, అభిషేకముజరుగుట, వేటలాడుట, పోలోయాడుట, వెం॥ శా॥ గారికి దర్శనమిచ్చుట, నాగరత్నముపాట, బాతులవేట, బహుమతులిచ్చుట, రంగవాక, రంగరాయ బిరుదమువచ్చుట లోనగునవి క్రమముగా వర్ణింపఁ బడినవి. నడుమ నడుమ శాస్త్రిగారి కొమరుని ఉపనయన ప్రసంగములు నువచ్చినవి. ఆజ్ఞపుచ్చుకొని కవిగారింటికి వచ్చుటయును వర్ణింపఁబడినది. అట్టి కల్పనలతోఁగూడిన యీ గ్రంథమందు మొట్టమొదట కృతి సమర్పణ పద్యములున్నవి. అవి యీ క్రింద నుదాహరించుచున్నవి. పండితులాదరించి చూచుపుసురని ప్రార్థించుచున్నాను

కృతిసమర్పణ పద్యములు.

శా. చేసెన్ దీనిని వేంకటేశుఁడనుచున్ జెప్పంగ నీ లోకమం
దే సత్యమ్మును లేమ లేశమును నే నేతాదృశ పుంగవి
త్వాసక్తిన్ దిగఁద్రావియున్న యపుడె ట్లబ్బెన్ గృతార్థత్వముల్
నీ సంకల్పబలమ్ము నమ్ము నృపతీ నిక్కమ్ము నేఁ జెప్పితిన్"

ఇది కృత్యాది పద్యముగాన నాది శ్రీకారముండుట శ్రేయము. ఈ సనాతనాచార మిప్పటివారు పాటింపరు. ఇందు మొదట “చేసెన్” అను భూతార్థక్రియ నెలకొల్పఁబడినది. చకారము వాయు బీజము, పద్యాదిని నిలిపిన భేదము; సకారమగ్ని బీజము ఆతిక్ష; వాయ్వగ్నులు రెండును గూడి గ్రంథమును నడపుచున్నవి. “జేసెన్ దీనిని వేంకటేశుఁడు” దీనననఁగా దేనినో? వస్తు నిర్దేశము లేదు. చేయుచున్న గ్రంథముఖమున నున్నది గావున నీ గ్రంథమునని మనమూహించుకొనవలయునుగాఁబోలు! ఇదియొకపలకపై వ్రాసినచో నావలకనేయని చెప్పవచ్చునా? “ఏ సత్యమ్మును లేదు లేశమును” ఏసత్యమును వ్రాసినలననే యర్థమువచ్చుచున్నది. “లేశము” అనునది నిరర్థకము. నేను కవిత్వశక్తిని విడిచిపెట్టినప్పుడు గ్రంథముచేయుట నిశ్చయింపను. కావున వేంకటేశుఁడు గ్రంథము చేసెనన్న లోకము నమ్మదు. అనఁ బరు ఏ సత్యమును లేదనుట సరిగాదు. వేంకటేశుఁడు అను కవియను పురుషము చెప్పి పిదప “నేను” అని చెప్పుటం తనసంస్థముగాఁబడెను. “నే సంకల్పబలంబు” అదియేది? కృతార్థత్వముఁబున్నది కాదా? అందులేని “ఎట్లబ్బెన్” అన్నదాని కేదేని గతి కల్పింపవలసియుండును.

2 వ పద్యము :—“నరకృతి యాత్మకూరుఁనర నాథునకిచ్చి” కృతిఁ నరనాథునకిచ్చిన వెనుకనే నరకృతియైనది గాని తత్పూర్వము కృతియేఁగాని నరకృతిగాదు. నరకృతి, దేవకృతియని సిద్ధనామములున్నప్పుడిట్లు తగును. ఆత్మకూరి నరనాథునకుఁ గృతియిచ్చి చిక్కులు పడినది మొదలుకొని నరకృతులందు బుద్ధిపుట్టుట లేదు. అని చెప్పిన నొప్పియుండును. “నీకృతనిశ్చయంబ నన్నతిముక్తిమైఁ గృతార్థునిగ నాదటి కేసె” అతిముక్తి సంభ్రమము, కలత; ఆదట-ప్రేమము; నీ నిశ్చయమునన్న సంభ్రమముచేతఁ గృతార్థునిగ ప్రేమముచేతఁ జేసినది, ఈ కార్యము నేర్చు చిత్రించుఁడు. నీనిశ్చయమునన్నుఁ శీఘ్రముగఁ గృతా

ష్ఠునిఁజేసె" అనఁదగు ఇందజిమిఁటే, అదట, నిరర్థకములు; నిశ్చయ మునకుఁ దొందర, ప్రేమ యుండదు ఇందలి కవిత్వమంతయు నిట్లే యుండును.

౩ వ పద్యము:—పై పద్యములలో నీ సంకల్పము, నీ దృఢ నిశ్చయము నాచే నీ కృతినిజేయించెనని నిది యొప్పునందము, ఇందు నేను నిమిత్తమాత్రుఁడను నీవేరచించితివి నిక్కమనిరి ఇది రాజగారు రచించినారా ? వీరురచించినారా ? "నిమిత్త మాత్రం భవ సవ్య సాచిన్" యుద్ధమున నర్జునుఁడు నిమిత్త మాత్రమయినట్లు అని సమా ధానమందురేమో? అటఁ గృష్ణునకువలె నిట రాజు గారి కర్తృత్వముం డదని తలంతును. సరే! రాజుగారే నిక్కముగా రచించినారుగదా ! అపుడు వీరికి సత్కృతి చేయనేమిటికి ? "సత్కృతియుఁ దావక యో గ్యతఁబట్టియుండు నిమ్మాన్సిఁబట్టియుండుట సమంజసమంచనకోక" ఇమ్మానిసి ఎమ్మానిసియో ? తానా ? తన్నుఁబట్టియుండుట సమం జస మనుకోవలదనిరి అనగానేమి యర్థమో ? నీ యోగ్యతనుబట్టి సత్కారము చేయుదును. నన్నుఁబట్టి చేయుటతగదనె. అట్లయిన గ్రంథము రాజుగారుచేసినదియే గావున వీరికి సత్కారము చేయనక్క అయే లేదు. ఎట్లు చేసిన తోడిసంస్థానాధిపతులు సెబాసందురో ? తెలియదు ఇట్లున్నది కవితాధోరణి

4 వ పద్యము:—పై పద్యములో కృతిన్ రాజకర్తృత్వ మున్నదనిరి. ఇదిదానికి వ్యతిరేకము నేనొక్కఁడనే యీకృతియును గెప్టుపహాను కట్టినాఁడనని చెప్పినారు.

5 వ పద్యము:—ఇందుమూఁడవ పాదమందలి "యిల" నిరవ సరము ప్రాసార్థముపకరించును. 'మాయోవంశజుల్' ఇందు "ఈ" కేమర్థమో? మావంశజులన్న జాలదా? చాలినను యత్యారాధనము ముఖ్య కర్తవ్యము గావున నిది దోషభాక్కు కానేరదు. సంస్థానము చూడఁగా వలయుననఁగా నొప్పయేమో? ఎల్లరును జూడవచ్చును.

ఇక్కడ సత్కారము నొందుచుండె వలయునని వీరి యభిప్రాయము కానోపు

6 వ పద్యము:—"అపీందు తారకోత్కరమునకేని నాశనము వా ఘటియింపగవచ్చు" ఇందు 'దా' యతిపూజ్య నిరర్థకము. అపీందు తారలకు నాశనము మహాప్రళయమునువనగు అప్పుడును సత్కవివాక్యము నాశనము లేకయుండు ని ప్రమాణము మృగ్యము. అప్పుడు విరాట్టుతప్ప సర్వము నశించునని తెలియదగు "ప్రాతిజ్ఞ" ఇదిప్రాతిజ్ఞాయతిభిక్షయే. ప్రాతిజ్ఞ మదినుంచుమనుట సరికాదు నిశ్చయముగ నెమ్మది నుంచుమనుట సరి.

8 వ పద్యము:—"జన తుష్టా ద్విజానష్టా స్సంతుష్టా ఇవపార్థివాః" రాజులకు సంతృప్తిదోషమునిచెప్పి "అదియే గొనమ్ముగవ యెందున్ సూక్ష" అని చెప్పుటచేతఁ దమకు సంతృప్తిదోష మని యర్థమగుచున్నది గాని మీరా సన్మానముననే బ్రహ్మానందము నొందు చున్నది మీరైన యీ కన్యయిూ పవి దగుచున్నది 4 వ పాదమందలి "యెంతే" అనునది పాదపూరణము యత్యారాధనము.

12 వ పద్యము:—"పెద్దతనంబునం గనిన బిడ్డ" సుధామధురాపలాప, విద్దెలు నేర్చినది, వివేకిని లోనగు నుత్తమగుణములు గలదని చెప్పుకొనుట "కాకిపిల్ల కాకికి ముద్దయినట్లే" "చెట్టు చెడుకాలమునకుక్క మూతిపిందె" అని చెప్పుదురు. "పెద్దతనంబునఁగనినబిడ్డ" అనిమొదటఁ జెప్పి "కవితా కన్య" యనిమరల జెప్పుట సత్కవిత్వము కాదు. "ఇచ్చితిన్" ఎవ్వరికోయిదు లేదు. తెనాలిరామలింగని కుడ్య విగ్రహమువలె శంకింపవలసి యున్నది.

15 వ పద్యము:—ఇది=ఈకన్య: శార్దూల విక్రీడి తమ్మునకుఁ గతంగు విక్రీడితము=మిక్కిలి యాడబడినది; పులిచే విశేషముగాఁ గ్రీడింపబడినది అని యర్థమగును భావార్థమున క్త్రప్రత్యయముచేసిన దోషము "క్రీడిత" యగునందము. అపుడు శార్దూలమువలె నాడునని చెప్పవగు. పులిచేఁ గ్రీడింపబడునని, పులివలె నాడునది గనుక వేటలలో నేర్పరు యైన మీరాధు దీనికి విశేషముగా గౌరవించి సత్కారము చేయ

వలయునని రాజుగారితోఁ జెప్పుచున్నారు. సత్యాగ్రహ = "శ్రృణ్గ్ హింసాయాం" అనుటవలన హింసచేయుమని యర్థము. ఆహా! పులితోఁ గ్రీడింపఁగలిగిన యీకన్య యెంతకూరురాలో యీబాలికా హంతకురాలుగాక వేటలో నేర్పరు లనుటచే శార్దూల విక్రీడితమునుచేయు సింహ [illegible] తగిన ట్లాలోచింపుఁడని ధ్వనియునున్నది.

17 వ పద్యము—

ఉ. "దగ్గరనున్న భర్తనిది తావరియింపక; యందచందపు
న్నిగ్గులు చూచికావలయు నిన్నువరించినదోన్నృపాల! కే
లొగ్గుము తాతలప్పటిది యున్ గడుమాన్యము రావువారి స
మ్యగ్గుణముల్ గణించి మరియాదకువారలపొత్తునత్తుటల్."

"దగ్గరనున్న భర్తనిది తావరియింపక, నిన్నువరించినది" దగ్గరనున్న భర్తయనుటచేత దీని కదివఱకే వివాహమయినట్లును, వానిం ద్రోసి రాజని యీరాజును వరించినట్లును దెలియుచున్నది. భర్తయని చెప్పుటచేత 'భృఞ్' అను ధాతువునకు భరణార్థమున్నను 'భర్త' యను పదము పెనిమిటికే రూఢియగుచున్నది. రాజునకు భూభర్త యనుట సుప్రసిద్ధము; కావున నిదిమగనివిడిచిపెట్టి వచ్చిన చెడిపె యని తేలుచున్నది. దానికెంత గౌరవముండునో చదువరులే గ్రహింతురు గాక. అందచంద పున్నిగ్గులు" ఈసమాసము సరికాదు. స్త్రీసమశబ్దమే ద్వంద్వముగ సమసించును. అందము, చందము నపుంసకములు ఈదోషమున కే బుడబుడక్కల గ్రంథము ప్రమాణీకరింతురో చూడంతుముగాక! "కేలొగ్గుము" అనునది మొదలుకొని 3, 4, పాదములు అర్థరహితములు, అనన్వితములు, అసమంజసములు, "పున్నిగ్గులు" ఇకార్యము కొండొకచో స్థిరము పరమగునపుడును గానఁబడునని యున్నను కొండొకచో సనుటచేసుకవులిట్లు వ్రాయరు, వీరిందు స్థిరపరచినారు.

18 వ పద్యము:—ఈ కన్యరావుల కెడమైన యప్పారావుల నను సరించినది ఇప్పుడు నిన్నుఁజేర్పఁబడినది అని చెప్పుటచేతఁ బద్యము

... త్రైస్త్రముచే గలిగిన దోషమును మఱింత పోషించుచు బహు ... ముసి చుప్పాయించుచున్నది. ఇట్టి స్త్రీని రాజు చెట్టుపట్టుట ... పాశ్చాత్య ధర్మ ప్రియుడేమో? యని ...

21 వ పద్యము — మహాభిషేక పరిపూతము తావక మౌళినుండె...
... విశేషణముల షష్ఠీకిం బ్రియమయగును సూత్రము చేనిది సాధువ్రాదు. ఇట సప్తమికిం బ్రథమ ఇట్లు కొందఱు సామాన్యకవులు వాడియున్నారు ఇది యప ప్రయోగమనక తప్పదు.

22 వ పద్యము — ఏనుఁగు నెక్కుట లోనగునెల్ల సంతోష ములు మున్నే తీఱిపోయినవి. తీఱనిది యొక్కటియు లేదు. అనిచెప్పి "నేయనుకొనపత్రైన సమ్మాన మొసర్తువో" యనుటయెట్టిదో? లోక ములో నన్నియువారు పొందిన సన్మానములే యైనపుడు మిగిలి యేమి యుండును? ఇందుఁబ్రతి పద్యమందు నేవో కొన్నిదోషము లున్నవి. 24 వ పద్యమందు "రాజితపేమ" అని సంయుక్త పూర్వమును లఘువుఁ చేసినారు కలయు ధాతువు "కలియు" గా వేయిస్థలములవా ...వారు. అచ్చుతప్పులని తోసిపేయఁదగనవి. అనునన్నలు బండిరాలు లోనగునవి ధాతు వైరూప్యములు కోటానుకోటులు. అట్టి విందు నిమర్శింపఁబడవు ప్రధానవిషయములు మాత్రము విమర్శించి లోకము నకు నివేదించుచున్నారు.

ప్ర ం భా ర ం భ ము.

౨. ప్రభవాబ్దము — శుభసర్గోదయము. అనేకనృపతి స్తోమాత్మ భూనూత్న భూపరిభూతా పాదకము. నరేంద్రి, తురగేంద్రి స్యందనేంద్ర ప్రస్థార ధరణీ సారిపకము, కవిశ్రేణివచః ప్రఖ్యాతి కావాలము. సంత తసు ఖ్యనప్రావభూయిష్టము, ఇందొక్కటియుఁ బ్రభవకుసార్థక విశేష ణము కాదు. ఏవత్సరమునకైన, నేదేశమునకైన, నేగ్రామమునకైన, మఱి

దేనికైన నీ విశేషములు పరిపడును. ఇట్టిచో ప్రభవకే యివి చెల్లు నట్లు వ్రాయుట కవి సామర్థ్యము.

3. "ప్రతిప్రభవాబ్దమిట్టులు" ఇట సంయుక్తపూర్వము గురువు గాక లఘువై గ్రంథమును లఘువుచేయుచున్నది. ప్రతిప్రభవాబ్ద మిట్లు శుభావహమగునో కాదో యెఱింగినవారు తెలిసికొందురట! పండితులు తెలిసికొనలేరట గత మెఱింగినవారైననొకటిరెండు ప్రభవలకంటె హెచ్చు చూచియుండరు.వారెఱుంగుదురు. పండితు లెఱుంగరనుట తప్పు.పండితులు శాస్త్రద్రష్టలు వారు సర్వము నెఱుంగుదురనియే చెప్పనగు కాని యిటు "అస్మదాదిపండితు" లనుటచే పైదోషము పోయినదనిసమాధానము చెప్పవచ్చును.

2 వ పుట:—4. గతముగూడ నిట్టిదేయని తెలిసికొనవచ్చునట! బ్రహ్మసృష్టికిది మొదటిదిగనుక మంగళ మాది నగుననిరి.ఎందయినను మొదటిసృష్టికంటె తరువాత సృష్టియే చక్కగానుండును. మొదట చిత్తువ్రాసి తరువాత సాపువ్రాయుదురుగదా! కావునప్రతిప్రభవాబ్దము నుమంగళకరమైనదని చెప్పఁజాలము. "ప్రభవాబ్దమే మొదటఁ జెన్నలరారెడి దయ్యెనేని" యనుటచే.ప్రభవమొదలో విభవ మొదలో కవికి సంశయమగుచున్నది.

5. "ప్రభవాబ్ద మఖిల సస్యప్రభవాబ్దము"విభవాదులు సస్యప్రభవాబ్దములు కావా?

6. ప్రభవలో శిశిరర్తువువచ్చినదనినఁజాలును.వసంతము. గ్రీష్మములోనగు ఋతువులం జెప్పిన పద్యము పూరించిన వెనుక శిశిరర్తువువచ్చినదనుటలో విశేషమేమిమో? "కంజముఖీకబరీభరోత్కరానందదము"—కంజముఖి = స్త్రీలయొక్క, కబరీభర = కొప్పుల బరువుయొక్క, ఉత్కర=అతిశయముచేత, ఆనందదము=ఆనందమిచ్చునది లేక స్త్రీకబరీభర సమూహమురాశిచేత ఆనందమిచ్చునది శిశిరర్తువు. ఇదిబాలసరస్వతిగారి యభూతకల్పనము. స్త్రీల కానందమిచ్చునది యని

దగు ననిపించును. ఈకొప్పి
తేహా! ...లేమో? ...కల్పనలేమో? ఎవరికిఁ దెలియును?

...సక్" ఇది వ్యావహారిక పదము. సాదకుధనవం
... "సా...=మంచివాఁడు" దుర్జనులఁగూడి
... పరిణామములు "సాద" యని పూర్వకవి
...ములు ... "వలె" శబ్దార్థక పదమూంక్షితము.

...—౭ "భవ్యకము" ఇది తప్పు. భవికము
... భవః వాంఛి
... ఇది విశేష్యము. విశేషణముగా
...యోగము ...=గ్రామ్యధానములను కవి యభిప్రాయ
ము... గ్రంథస్థము కాదు ఇది విశేషణమై సుం
... అప్పుడిట్లు ప్రయోగింపరాదు.

12 "...=... యుపమావాచకమైన "వలె"
... వేయిమారులు పడియున్నది
... "వెనక్" అనునది నిరర్థకము, పాద
...ము.

4 ...-14 లో...టు=లోఁగిలియందు; ఇట్లు పూర్వప్రయో
గములు ... "లోగలి" యనుటకు "లోఁగిలి" యని
... వ్రాయుచున్నారు. "లోగింట" యనుట చింత్యము
1... "...ముక్కోమున్" "మిక్కిలిన్" అననేమి యర్థము?
... మిక్కిలిగా యను నర్థమిచ్చునా!
"...న్" ...; ఇట పశ్చాత్తాప కారణములేదు.
... దప్పని తెలిసికొను నప్పుడే పశ్చాత్తాపము.
...=...చుటకనఁదగు; ఇట్టివి పీఠికవిత్వమందు
... మేటులు.

... ఈయార్శ్వర్ణమునకుఁ గారణము లేదు. రావుల్లి

గవిభుడుఁ త్వరము వినిపించ రాజు సందియమేల? తోడ్తోఁబంపుదమని పల్కె నీ సందర్భమున నహో! యను పెట్టిదో తెలియదు. వెన్వెంట వెను=వెంట=పశ్చాద్భాగమున కర్థము. తత్క్షణమే యను నర్థము లేదు. ఇట నెవరివెంటనో తెలియదు. "పచ్చనటులన్" అటులు= కళగాని దుర్గితముగాదు. "అటులన్" అనుట తప్పు. వ్రాయుండు. వ్రిసెన్=కర్మము లాకాక్షితములు.

5 వ పుట—19 "భవుకము" తప్పు. "భవికము" అనఁదగు. ఈవిషయము మున్నే చర్చింపఁబడినది. పోలిమానిసులని వ్రాసి మఱియు "ఎల్లవారు" అని వ్రాయుట సరికాదు. పాదపూరణార్థము సరియే.

20. "మహోత్సవంబులు" అనివ్రాసి "అయ్యుత్సవంబు" అని వ్రాసిరి. పోది=వేడుక; మూడుసారులుత్సవమును ముచ్చటించి నట్లయినది. "చూపులు" "చూపు" అనునది నిత్యబహు వచనము దానిపై బహువచన ప్రత్యయమగు "లు" ప్రయోగింపరాదు. సామాన్యులు ప్రయోగించినను వీరసామాన్యులు ప్రయోగించుట తప్పు కాకపోదు.

6 వ పుట—23—"చెవులూరుచు" ఇది నోరూరు వంటిది గాదు. చీముగారునప్పుడే యిట్లు ప్రయోగింపనొప్పు. ఇది అవధాని గారి క్రొత్త ప్రయోగము.

7 వ పుట—28 "ఎల్లెడల, ఏప్రాంతమ్మందున, ఆశాంతముల్" సర్వత్రియను నర్థమందు మూడు సారు లుపయోగింపఁ బడినది "యాత్మప్రభుత=సంయుక్తపూర్వమైన త్మ గురువుగాక లఘువు చేయఁ బడినది. "ఏప్రాంతమ్మందున" సప్తమీప్రత్యయ మయిన "అందు" పై "న" కారము నిశ్చయార్థకమై కళయై యుండును. సప్తమియగు "నందు" పై నుండదు. అధునికుల ప్రయోగములందిట్లు కానంబడియెడి "స్త్రీపుంజనస్వాంతమ్ముల్" అచతురేత్యాది సూత్రముచే స్త్రీపుంస

జనమునవలయును. స్త్రీశబ్దమునకును, పుంజనశబ్దమునకును, ద్వంద్వ మునఁటలు చెల్లదు.

29—నిర్మల శీతలతానుభూతి=శీతలత్వమునకు నిర్మల విశేష ణము "ఆరత్నము రుచ్యముగా నున్నది. ఈజలము సుందరము గానున్నది" అనునట్లే యున్నది. నీలగిరికి పశ్చిమ ఖండవాసులు వెళ్ళి రని జమీందార్లను బరిహసించుచున్నది. ఇదివసంతర్తువర్ణనా సౌభా గ్యము! వర్తనల్=మువర్ణము లేక ప్రియోగములు మృగ్యములు. ఇది చరిత్రామలం జేరదు.

8.వ పుట—30—"నవనవపుష్పిణుల్ లతలు...భూమిరుట్ప్రి వరముల్ స్వయంవర వివాహవిధిన్ వరియించె" పూచినలతలు (ఇందు కన్యలుధ్వని) వృక్షములన్ ఇందువరులు ధ్వనించుచున్నారు" స్వయం వరవిధిని వివాహమాడెనన తామేవచ్చిచెట్ల నల్లుకొన్నవి. అమ్మహో త్సవము చూచి స్వైరిణులు=అంకుటా గ్రము; తమకునచ్చినవారిని స్వయం గ్రహణముచేసి తనియించిరి అని కల్పనము. లతలు వివాహమాడుటను జూచి వాండ్రుకూడ నట్లేచేయవలయునుగదా! దానికి భిన్నముగా వ్యభి చరించినట్లు వ్రాయుటవలన పూర్వోక్తకార్యమునకిది భిన్నకార్యమగు చున్నది. వసంతమున లతలు వృక్షముల నంటు ననుకొందము. స్వైరి ణులు కూడ వసంతముననే మనోనుకూలురఁదనుపుదురని ప్రమాణము మృగ్యము. సర్వదా నట్లు చేయుదురు.

ఇట్లు వర్షకాలమునం జెప్పిన నింత యొప్పుననుకొందుము, "పుష్పిణుల్ స్వయంవర వివాహము చేసికొనిరి" అని చెప్పుటచేత ముట్టయినవాండ్రు పెండ్లిచేసికొనిరని నిందార్థము వచ్చుచున్నది ఇపుడు రజస్వలయయిన వెనుకనే స్త్రీలు శారదా శాసనంబున వివాహ మాడుచున్నను తత్కాలముననే వివాహ మాడుచున్నట్లు వినము కనము. ఇంతటినుండి యీధర్మము చెళ్ళపిళ్ళ శాసనమై వ్యవహరింపఁ

బడునేమో! "తనియించిరి" ఇది యసాధువు. ప్రేరణమున తనిపిరి, తనియఁజేసిరి యనఁదగు

31 "విందైన పుష్పమ్ములున్" విందుచుట్టములకుఁ బెట్టుభోజనము, ఆతిథ్యము, చుట్టము. అతిథియను నివి యర్థములు. ఇటవిందనను భోజనము, ఆతిథ్యము. అని చెప్పుకోవలయును. ఈ రెండును తినదగినవి, పుష్పములు తినఁదగినవిగా నుండునా? ఉండుననుకొన్న నిట్లుకవి సమయములేదు పరిమళార్థమిట నందు కైన లేదు. కావున నీవిందు యతి సమారాధనమున కనుట నిశ్చయము, "పరిలసచ్చంద్రద్యుతుల్ యామినుల్" వసంతరాత్రిలలో వెన్నెలయున్నను దానినిట్లు వర్ణింపరు. శారదరాత్రిలలోని వెన్నెలనిట్లు వర్ణింతురు. ఇవివసంత రాత్రిలుగాని, శారదరాత్రిలు గావు. "వసంతవిభూతి న్వాలయించె" అని వాక్యసమాప్తింజేసి పిమ్మట "చందన కుభృత్సంజాతముల్" అని చెప్పుట సామాన్యమనక తప్పదు,

9 వ పుట—36—"వివేకులగు భూమీపాలకశ్రేణితో" వివేకులగువారు భూమీపాలురుగాని శ్రేణిగాదు. అయినచో నేకదేశాన్వయదోషము పట్టినది. శ్రేణికన్వయించునప్పుడు "వివేక" లని యుండదు. "కల్పాంతస్థాయివైభవముతో" ఇది దినప్రళయమని చెప్పినప్పుడును ద్వీపములు, వర్షములు నశించుననియు మహాప్రళయమున బ్రహ్మాదిలోకములన్నియు నశించునని యు గ్రంథములు చెపుచున్నవి. కావున కల్పాంతస్థాయి వైభవమన నొప్పదు.

37. "నిగమవాక్యోదారులౌ దారకుల్" వేదపర్వతములు లేక పరిమళ్లు; బాలకులు; ఇట్లు చెప్పనొప్పునో లేదో పండితులే నిర్ణయింతురు, "తృణీకృత తద్బ్రహ్మ పురందరుల్" ఇందు తత్తుపాద పూరణార్థమే; తృణీకృత బ్రహ్మపురందరులనియే వాడుక. అర్ధరామండలిన్=ధరామండలిమీదనే యుండి యీగ్రంథము చెప్పుచున్నప్పుడిట్లు చెప్పఁదగదు. "నిర్ధరామండలిన్" అనఁదగు,

38 ఛందస్సుల్ కనిపెట్టిపట్టె ఋషులుక్ = ఇందు కనిపెట్టి గ్రా మ్యము, "కనిపట్టి" యనందగు; ఛందస్సులు కనిపట్టిన ఋషియెవ్వఁ డును బుట్టలేదు. ఛందస్సులు = ఉక్తాదులు, వేదములు; అవి సృష్ట్యాది నేపుట్టినవి. వానిని గనిపట్టినవాఁడు పరమేశ్వరుఁడే. వాల్మీకి ఛంద స్సులను గనిపట్టినవాఁ డందురేని, కనిపట్టలేదు; అతఁడు కిరాతునిగూర్చి యన్నమాట లౌకిక ఛందస్సునకు సరిపడినవి. అది ఛందస్సులు కని పట్టుటయగునా? ఎన్నటికినిగాదు.

10 వ పుట—40—

"చ. ఇహసుఖమందుపట్టునను యిందలి సంగతులన్ గ్రహించి వా
రహరహముక్ బ్రభూతసుఖ మందఁగనేరిచి రంతెకాని ధూ
ర్వహులయి పారమార్థికపు వైభవమందగ నల్లవారికిన్
దహదహ లేమి లేశమును దద్గతి వారికి లేదు నేటికిన్."

ఇహసుఖమందునప్పుడు ఇందలి సంగతులు తెలిసికొని ప్రతి దినము గొప్ప సుఖము (ఆ పొందుసుఖముకంటె హెచ్చుగా సుఖము, ఇహసుఖమే) పొందగ నేర్చికొనిరి. అంతియేకాని శ్రమచేసి పారమా ర్థికసుఖ మొందుటకు కుతుకముంజేయలేదు కావునఁ గొంచెమైన తద్గతి (పారమార్థికము) వారికిప్పటికిని లేకపోయినదని సుగమముగా నర్థ మగుచున్నది. కవి యభిప్రాయము "వినాయకం ప్రకుర్వాణోరచయా మాసవానరం" అనునట్లయినది. పండితులు దీని నిశ్చయింప సమర్థు లగుచున్నారు.

11 పుట—43—వింధ్యాద్రిసద్గ్రావోపేతము = మంచి ఱాలు కలది. అని చెప్పిరి. పర్వతము ఱాలుకలదనిచెప్పుట సామాన్యకల్ప నము కాదు ఇదియే స్వభావోక్త్యలంకారమని పాఠకులు సంతసింతురు గాక. "అమ్మేరువన్ గ్రావమ్మందలి యూసుచే" అమ్మేరువు = ప్రసిద్ధార్థ మందు తత్ప్రత్యయము యుక్తమగుంగాని "మేరువన్ గ్రావము" ఇట అనుకార మప్రసిద్ధిని బోధించుచున్నది. ప్రసిద్ధ్యప్రసిద్ధులు, కీర్త్యప

కీర్తులు, మంచిచెడ్డలు ఒకదానివెంట నొకటిగా నుండునని కవి సూచిం చినట్లూహింపనగు 46 లో "అంతును బొంతు" గ్రామ్యము; గ్రామ్యములకీ గ్రంథము నిలయము.

12 వ పుట—49 పేరున=నామమున పేరుశబ్దషష్ఠీవిభక్తి కము; పేరను అనందగు. అనిన యతిచెడును. పూనిక + అయి—పూని కయి; అత్వసంధి; 50—నేఁజెప్పితి. అని యుత్తమపురుషము; ఏకవచ నము; పోయినారము=కర్తృపదములేమ; ఎవరో తెలియదు.

14 వ పుట—53—అల్జడి=ఆపద; ఇట సంయుక్తముతగదు; అలజడి విశేష్యముగావున యుద్ధమునకు విశేషణము చేయరాదు; "అబ్బురమున్ ఘటించునలజడి" యనిన నాపదలాశ్చర్యమును ఘటి యించుననుట సరికాదు; "అన్నగరి పాడఱి" పాడు + అఱి=పాడు శబ్దమునకుఁ జెడి నదను నర్థము వ్యవహారమందున్నది. గావున నిట నయ్యర్థమే తీసికొని, పాడు=చెడ్డ, అఱి=పోయి; మంచిదనియే యర్థమగుచున్నది. అయినచో "జాడఱికాదు వాఱి దిబ్బగమాఱె" అని పైనున్నదిగావున నిట్లుతగదు. జాడఱి=అత్వసంధి ఇట్లుచెడి దిబ్బ గా మాఱినది పరిధితదృశ్యమగునని వ్రాయుట తగదు.

15 వ పుట—59—పట్టుకపోవుట ఆత్మార్థమందు కొనికి 'క' తప్పు 60—"నడిపించు" తప్పు ప్రేరణమున "నడపు" అనందగు; "బంధమునుండి నిమేషంబునఁ దెచ్చియిచ్చుటకుఁ దద్ధీర త్వమున్" ఇట యతి చెడినది. అనుస్వారపూర్వమైన "డ" కారము నకారముతో యతిం జెల్లు. మఱియు ననుస్వారపూర్వములైన టవర్గ తవర్గములకును జెల్లును ఇట వీరికిట్లు యతి పనికిరాదని తెలియక చేసిన తప్పుగాని ప్రమాదముగాదు గణయతిప్రాసములలో ప్రమాదమునఁ దప్పువడిన కవితప్పనరాదు గాని యిట తప్పనక తప్పదు. చాలు + అనాచాలు; ఇది కళ దీనిపై దుర్నితముతప్పు "అయ్యున" అనుటచేతనే

యర్థస్ఫూర్తి యగుచుండఁగా "అనఘుం"డని మఱియు వ్రాయుట ప్రాసార్థమే యని యెఱుఁగుఁడు;

20 వ పుట — 81

చ. అటుపయి నియ్యోడం బొడమి యన్న్యుల వంశము నిల్పుపొం లె నే
గుట ఘటియించెఁ గాని తమకోసము వేఱొకచోటినుండి యి
ప్పటికి మఱొక్కఁడియ్యోడకువచ్చు ప్రసక్తి ఘటింపలేద య
చ్చొటు మహిమంబ యిట్టికులశోభకుఁ గారణ మెన్నిభంగులన్.

అటుపయి=ఎటుపయినో తెలియదు దీనిపై పద్యములో "క్రొత్తకోటఁగట్టినమీఁదఁగొనలుసాఁగె దనదువంశము తామరతంప రగుచు" అనుటచేతఁ దనవంశము కొనలుసాఁగినపయినని తోఁచుచున్నది. అటుపయి=వంశముకొనలు సాఁగినమీఁద; ఇయ్యోడఁబొడమి యన్న్యుల వంశమునిల్పుపొంలెనేఁగుట ఘటియించె,ఇక్కడపుట్టి యన్న్యులవంశమునిల్పుటకు వెళ్ళినవారెవ్వరో చెప్పలేదు. ఇక్కడపుట్టిన యే రాజుగారైన సాత్యవతేయుని వలె నియుక్తుఁడై యన్న్యులవంశమునిల్పుటకు నేగె నేమో? యనితోఁచుచున్నది. : తమకోసము మఱొక్కచోటునుండి యిక్కడకు రాలేదట!

21 వ పుట. 82

"ఉ. స్త్రీలనుగూడఁ గొందఱు పతివ్రత లొక్కొక చిక్కనందు ని
ర్వేల మనీషవంశముభివృద్ధికిరాఁ దగునట్టి తంత్రముల్
పాలక సత్కుటుంబినులు పాడిగఁజేయుట మున్నువిందు మీ
శీలవతీలలామ మిటఁజేసిన సత్కృతి కవ్వి లొచ్చగున్."

స్త్రీలను=ఆఁడువారిని; గూడ=సహితము, ఇట్లర్థము చెప్పిన పొసఁగుటలేదు; స్త్రీలను=స్త్రీలయందు; అను నర్థము చెప్పుకోవలె యునుగదా! ఈ ద్వితీయకు సప్తమ్యర్థము చెప్పనొప్పదు. ఏకదేవతితములు, లేఖక ప్రమాదము లున్న నవి నింద్యములే "కాంచనమును మున్నులు విప్రుఁడు సముధికల్క" యనునది లేఖకదోషము

"నమును జనులందు" అనికాని "నరులందు" అనికాని యీతప్పును సవరింపవచ్చును. యతిప్రాసములలోఁగాక భారతమున నిదియొక్కటియే కానవచ్చు నిదితప్పు. జడవాచకమైనప్పుడే ద్వితీయకు సప్తమి చెప్పవచ్చును. ఇది జడవాచకముకాదు. స్త్రీ=మహత్యర్థకము; "నిశ్శ్వేల మనీష" వేల=చెలియలికట్ట, పొలిపోర, అనాయాసమరణము, రోగము, ఈ యర్థములలో పొలిమేరను తీసికొని దానికి "హద్దు"అని యర్థము చెప్పుకోవలయును; ఇట హద్దులేని బుద్ధియని యర్థమగును. హద్దుమాలినబుద్ధి యొట్టి చెడ్డపనుల నైనఁ జేయించును. కావున నీ పదము ప్రాసస్థానమున, తత్ప్రగా గణబద్ధమయినది; పాడిగా=ధర్మముగా, ఇది నిరర్థకము యతికైన గణబద్ధము. ఇదిగాక ప్రథమ చరణమందు పతివ్రతలు "ఒక్కొక్కచిక్కునందు హద్దులేనిబుద్ధితో వంశమభివృద్ధికి వచ్చునట్టి తంత్రములు అని పైని మూడవచరణములో "పాలక సత్కుటుంబినులు" అని పతివ్రతలకు విశేషణముగా ప్రయోగించుట దూరాన్వయదోషము నాఁబడుంగాని సత్కవిత్వము నాఁబడదు. పతివ్రతాశబ్దమువిడిచి పాలకసత్కుటుంబినీశబ్దము గాని, దీనిని విడిచి పతివ్రతాశబ్దముగాని యున్నఁ జాలును. ఇందొకశబ్దము నిరుపయోగమే. ఇదిగాక ఈపద్యమందు అన్యాపార్థమొకటి పొడకట్టుచున్నది. కొందఱు (పురుషులు) స్త్రీలను గలయఁగా (అట్టివారు కొందఱు బయలుదేరఁగా) పతివ్రతలొక్కొక్కచిక్కులోఁ బడి హద్దుమీఱినబుద్ధితో వంశాభివృద్ధికొఱకు (పిల్లలనుగని వంశమభివృద్ధి నొందించుటకు) తంత్రములు చేయుటయు, దానిని పాలకసత్కుటుంబినులు న్యాయమేయందురనియు దుష్టార్థము వెన్నంటి వచ్చుచున్నది.

౪౩—ఏ మైననేమి ఏ విధముగా నైననేమి "వంశమభివృద్ధి గానుట కీమెయె మూలము" అనుటచేత పై రెండు పద్యములలో ధ్వనించు నశ్లీలార్థ మీపద్యము పోషించుచున్నదని ధ్వనముగాఁ జెప్ప

వచ్చును. ఈవిధముగానే వీరివంశ వృక్ష మెదుగుఁగాకయని యాశీర్వచనముఁగూడఁ జేసియున్నారు. ఔచిత్యమరయుభారము పెద్దలదే.

84—పై పద్యములో చెల్లయాంబ వంశమభివృద్ధిఁబొందించినది. దత్తస్వీకృతి చేయునవసరము పట్టలేదు అనిచెప్పి యీపద్యములో నీమె వేంకటగిరి ప్రభుపుత్రుని దత్తుగా స్వీకరించెనని చెప్పుట ప్రక్రమభంగమని నన్నిఁతెలుచున్నది. దూరస్థయగు చెల్లమాంబను యీగుణపేటి. ఈయమ యనవలయునో? ఆగుణపేటి. ఆయమ యనవలయునో? విచారింపనగు 85 "మనుమల ఘనముల" ఇట్లునపుంసకముగా బ్రయోగములు లేవు "ఘనుల" సననొప్పు "తనయుల" మనుమల మునిమనుమల గని యండఁజను మహీపతులంజేసె" నని వ్రాయుట తగునా? ఒక్కొక్కఁడేకదా మహీపతియగునది!!

89—"మహాస్తరణులు" గొప్పదైనయాసనము కలవారు; "కవిప్రశంశ" సంయుక్తపూర్వముగురువుకాలేదు.

24 వ పుట 94 "సత్కీర్తిఁ బూజ్యభావమందె" పూజ్యము, సర్వమంగళము. లోనగుశబ్దములు నాస్తిపర్యాయ భోధకములు ఇట కీర్తిలేనివాఁడు అని ధ్వనికలుగుచున్నది. "భగవత్పదంబునకరిగె" భగశబ్దమున నిందార్థమున్నదని నీనడుమ నీకవి యశ్లీల మనుచు వాపోయినాఁడు, ఇబఁదానట్టిపదమే యుపయోగించెను.

96—చ. నృపులకునుండు సద్గుణములేయితనిన్ వరియించెగాని త
న్నృపతులకుండు దుర్గుణములేవియు నీయనఁజేరలేదు శౌ
ర్యమహిమంబగాదె యిటియావనమున్ ధన మాధిపత్యమున్
రిపునవివేకమున్ సఖునిరీతిగఁ జేర్చుటయందుఁ జూడమే.

"యావనము, ధనము, ఆధిపత్యము "రిపునవివేకమున్ సఖుని రీతిగఁ జేర్చుటయెందుఁజూడమే" అనఁగా నర్థమేమియో విచారింపనగును,

25 వ పుట—98—"ఇన్నశపాల మాళియున్" ఇందు "యున్" అను సముచ్చయము నిరర్థకము. పాదపూరణార్థము మాత్రమే.

26 వ పుట 101—"వంశమున్ వినికిఁజేసితి" వంశమును వినిచితివను నర్థమురాదు. "వినికిఁజేసితివి" నీవువింటివనునర్థమై చేయు ధాతువంశమును, వినికిని యను రెండు కర్మములుకలదై వంశమును గూడ చేసినదగుచుండును. "వరించుచు నట్టియభిషేక కథాక్రమము వరియించునట్టిది యభిషేకమా? కథయా? క్రమమా? ఏదోయొకటియై సమాధానపడుదము "మీరుచేసితిరి" అని పూజ్యార్థ బహువచనముగాఁబలికి యంతలోనే ఈవు అనియేకవచనముగా పలికినట్లు వ్రాసిరి. "కృతకృత్యత నొందగదయ్య" కృత=చేయఁబడిన కృత్యుఁడు=పనిఁగలవాఁడు. అవివదార్థమగుచున్నను, కృతకృత్య కృతార్థశబ్దములు ధన్యుఁడను నర్థమందు రూఢములు. ఇట్లుచెప్పి ధన్యుఁడవుకావలెనని శ్రోత లనుచున్నట్లు వ్రాసిరి, వినువారు ధన్యులగున దిందేమియులేదు. కావున చెప్పినవారే తమకార్యము నెరవేర్చి ధన్యులైరని స్పష్టమగుచున్నది. "మఱి" పాదపూరణము.

27 వ పుట ద్వితీయాశ్వాసము.

1—"మఱుచటి" గ్రామ్యము. మఱునటియనఁదగు; 2—"ప్రస్తుతము" విశేషణము. సిద్ధముచేయఁబడినది. నేను వ్రాసియుంచినదని భావము. దీనికిట్టి ప్రయోగము మృగ్యము "మాఘము వదంపడి మాసము" మాఘము తరువాతిమాసము అనఁగా ఫాల్గుణమగును "చెచ్చెరన్" పాదపూరణము.

28 వ పుట 4—మఖర్క్షమున్ బొయనిరాక" మఖానక్షత్రముతోఁ గూడిన పూర్ణిమఁగలది మాఘమాసమని యిచ్చట తేలుచున్నది. రెండవపద్యమున ఫాల్గునమని యిట మాఘమనియున్నది। ఏది పట్టాభిషేకమైనమాసమో తెలిసికొనందగు. బొబ్బిలివారి కృత

రము వ్రాసిగాని పంచాంగము చూచుకొని గాని తెనిసికొనుట సుకరము.

29 వ పుట 10—"ప్రేమగా" స్వామియెడ భక్తినిఁజెప్పవల యునుగాని ప్రేమను జెప్పనొప్పదు.

30 వ పుట 13—"తేలఫో(ల్ నృపతికి నోలివెంట్రిప్రిగడ" ఇట సంయుక్తపూర్వమగు "ట్రి" ను గురువునుంజేసినారు. "చిమ్రిప రిత్యాదులందు వలె నిది లఘువేయగుఁగాని సంయుక్తపూర్వమైనను తెలుఁగుగావున గురువు కానేరదు. ఇందే 52 వ పుటలో 100 వ పద్యమున "నగారాకోట ద్వారాన" సంయుక్తపూర్వమైన "ట" కారము తెలుఁగుకావున గురువుకాకుండె. అట్లే యిటనుండఁదగినది.

32 వ పుట 18—"తనజామాత్రభిషేకదర్శనవితాంతప్రీతితోన్" "తనజామాత" యని విడిపోక సిద్ధసమాసఘటితంబగుటంజేసి యేకదేశాన్వయదోషదూషితమగుచున్నది; "మానించి" మానఁజేసి విడువఁజేసి యనునర్థము; సమ్ముపూర్వకమై నప్పుడే గౌరవించియను నర్థము కాని మానించి కీయర్థము తెలుఁగున లేదు; "తోడ్తెచ్చిరి" దీని కర్తృపదము కానరాదు.

33 వ పుట 21—"బంగరుకుఁదావి" ఇందునగాగమములేదు. ఇట్టి ప్రయోగము లిందు వేనవేలు. 22—"పెత్తాత, పింతాత" ఇవి వ్యవహారసిద్ధములు, గ్రామ్యములు; పెత్తనము లోనగునవి చెల్లినట్లివి చెల్లవు. 23—"బంగాళయందునఁ దాడిగియు" సప్తమీప్రత్యయమైన "అందు" పై "న" కారము దుష్టముగా వాడుటతప్పు. నృపేందుస్త్రీడూ యీసముచ్చయము పాదపూరణము.

34 వ పుట 26—"అందుండిరభంగురముగ" అభంగురము= నశింపనిది లేక వంకరలేనిది, యని యర్థము. మేడమీద నభంగురముగ నుండిరనుట యెంత సొంపుగా నుండెనో గ్రంథకర్తయే చెప్ప

నగు. 28—"వేంకటరామవిభుఁడు" సంయుక్తపూర్వమైన "మ" కారము గురువుకాక లఘువై కవిత్వమును లఘువుఁజేయుచున్నది.

౩౫ వ పుట 99—వీతెంచె=వీచె; గాలి వీతెంచె యందురు గాని వాద్యము వీతెంచెనని యేకవియును వ్రాయలేదు. గాలివలెనే శబ్దమాకాశజనకము కావున నిట్లు వ్రాసెనేమో? "వాద్యముల్ వీఁ తిఁ గౌరవభావముప్పతిలఁగా వీతెంచె" యీప్రీతియు, గౌరవభావ మెవ్వరివో చెప్పలేదు. సిపాయిదండువో, వాద్యములవో యని మన మూహింపవలయు. 84—"ఊరేగింపు" ఊరేగు అను క్రియ కిట్టి కృదంతరూపము మృగ్యము. వీరి కవిత్వములో "దా", యూతపద ములేని పద్యము లేనేలేదని చెప్పవచ్చును. దానితోపాటు "వుంపు" లును లెక్కలోనివే.

౩6 వ పుట 36—ఇందు బొబ్బిలిరాజుగారు స్వయముగ రైలు నొద్దకు పిఠాపురము మహారాజావారి కెదురుగా వెళ్లిరని యున్నది. 32 లో నగరికిం జేర్చినట్లు చెప్పి; 33, 34 లలో చెప్పినదేచెప్పి, 37లో మఱియు మఱియునదే చెప్పి యిట రైలునొద్ద కెదురేగిరని చెప్పుట యేమో తెలియదు.

౩౩ వ పుట 42—వేడుకెలమి = అత్వసంధి ఏసం ధి మెట్లున్న నీ సందర్భమున వారును వారును బొబ్బిలికి వచ్చుటయు వారి వారి నెదుర్కొనుటయు వారివారికి విడి దలిచ్చుటయు లోనగువిషయము లెంతోవింతమాటలతో విన సొంపు గా పడికట్టుఊాలులేకుండ ఓలి, కడక, తా, తా, తాను,ఎసలారు,వెండి, ఇనుము, సీసము, వరలు, ఎలమి, ఇత్యాది భూషణములతో వుంపులతో పాదములుపూరించుచు పద్యములు చిత్రించినందుల కెంతయో సంత సింపవలసియున్నది. ఇది సామాన్యవిషయము కాదని పండితులకుఁ దెలియక పోదు.

"తే. రాజమహలిచ్చి రవ్వారికోజ విడిది
భోజనాది సౌకర్యముల్ పొందుపరుపఁ
జెన్నపురినుండి పిలిపించె నన్నరేందు
డలబసోటా బ్రిదర్సు బొబ్బిలికి నెలమి

ఈయొక్క పద్యమువలననే గ్రంథ సారస్యమంతయుఁ దెలియంగఁగు.

39 వ పుట 49 "నీకు తేజపుర్వ్వలనవు హెచ్చుతగ్గులు" పుంపులిట్టివి. ఇవి సొంపులేయనుకొందము. 50 "మాపూర్వులు సామాన్య ప్రియత్నముచే నిన్నుఁ గొల్చి భూనేతలైరి" యీసామాన్య శబ్ద సారస్యమేమో? ఈశ్వరభక్తి భరితాంతః కరణులై గొల్వలేదా? ఇట్లుకొలుచువారిపై నీశ్వరునకనుగ్రహము వచ్చునా? అదియు నయ్యదియు "నిందలంకారములు "నీసెలవుకై" ఇందు "న" కారమును విడుచుట నాస్త్యర్థ భోదకమైనదను నభిప్రాయమునఁగాబోలు.

40 వ పుట 51 "పర్వతం బయినయట్లే తాఁబరార్థంబగున్ దేవాయప్పర మాణువు" ఇది యెంతచక్కగా నున్నదో చిత్తగింపుడు. నడుమతా పెట్టుట దేవ పెట్టుట సామాన్యమా?

54 "దరిసెనము" దర్శనార్థము దీనికిలేదు. కానుకకేయిది పూర్వకవులచే వాఁడబడినది. "చేదరిసెనము=చేతికానుక, ఇత్యాదులు దృష్టములు.ఇటకానుక కాదు, దర్శనార్థమే యుండవలయును. "వానికితన సొమ్ము దరిసించె" ఇత్యాదులందువలె "దయితం దరిసించె" ననియర్థము ధ్వనించు చున్నది.

41 వ పుట 55 "పేర్మిమ్మన్నించు" ద్రుతముమీద స్థిరవర్ణమైన మకారము పరమైనప్పుడా ద్రుతము మఱియొక మకారమగుటకు మాత్రము అధర్వణుఁడు వ్రాసెఁగాని అందు "కేచిత్తు" అనియుసమ్మతింజూపె సత్కవు లెవ్వరు నిట్లువాడరు. "నేర్మిన్మన్నించు" అనఁదగు. ఇత్యాది కింకవి ప్రయోగము లిందనేకములు 'పేర్మిన్మన్నించు' అను

చోఁ బ్రాసము చెడును. మన్నించు=సమ్మానించు ఇది తక్కువవారు ఎక్కువవారిపట్ల చేయఁదగినది. ఇట నీశ్వరుఁడే రాజును గౌరవింపవలయు ననుయర్థము వచ్చినది. కానియిది తెలుఁగునఁ "మన్నింపు" అపరాధక్షమమున కర్థమగును. మన్నించుట కట్టియర్థము స్ఫురింపదు.
56—ఇందు భక్తిలోలుఁడు ఉద్ధురభక్తిన్, ఎంతోనమ్రితన్ రహిన్, చేతోముదంబొప్ప, పునః పునః పునరుక్తార్థములు; గణయతిప్రాస బద్ధములు.

57 బొబ్బిలీకటకములు అన్యదేశ్యమైన నవలాశబ్దమువలెఁ దెనుఁగైన బొబ్బిలిశబ్దమునకు "బొబ్బిలీ" యని దీర్ఘముఁబెట్టుట భాష్యపారవైదుష్యమేమో ఇందు "తా" యలంకారము 59 "తద్వీల సద్దవీకలన నాస్థానంబు శోభిల్లె" చంద్రుఁడు ప్రకాశించుచున్నపుడు నక్షత్రములకుఁ బ్రకాశముతగ్గునని కవులు వర్ణింతురు. "అందందసద్రాజులొప్పారె" అని యుందేచెప్పుటచే చిన్నచిన్న నక్షత్రములు కానరాక అందందు గ్రహాదులే కానవచ్చుచున్నవని యూహింపనైనది. ఇట్టిచో నక్షత్రములకుఁ బ్రకాశముఁజెప్పుట కవిసమయముకాదు. ఇట్లు రాత్రియగుటను వర్ణించి 42 వ పుట 60 లో

"క. జనవరినెలయిటు ముగియఁగఁ
జనుదెంచెన్ ఫిబ్రవరివెసన్ భూపతిమా
నరవేణు గోపదేవుని గని
యాజ్ఞనుస్వీకరింపగా మదినెంచెన్."

ఆరాత్రి జనవరిముగిసినది. వేగముగా ఫిబ్రవరి వచ్చినది యనుట యెట్టిసంవిధానమో? జనవరి 31 వ తేదీ యారాత్రి 12 గంటలకు పోయి ఫిబ్రవరినెలవచ్చును. గావున నిట్లు చెప్పెనని మనమూహింపనగు. ఫిబ్రవరిలోనే రాజేసుగునెక్కి వాహ్యాళి వెడలెననుటచే రాత్రి ఒకగంటవేళ యందని స్ఫురించును. కావ్యమునకు ధ్వనియు వ్యంగ్యము

పరిధానములుకదా! ఈకథయంతయు నిట్టులే "తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదం" అనునట్టులేయున్నది. "మదినెంచెన్" అని సమాపక క్రియఁ జేసినప్పుడు అట నంతో గింతో, నప్పుడో గిప్పుడో, ఏదో గీదో, వేయక పైవిషయముఁ వ్రాయుట యీకవి సంప్రదాయముకావచ్చును. 63. అలంకరించి తెచ్చి ద్వారమున నిల్పినది యొకగజము రాజెక్కినది రామమోహనమను నుతియొక్కగజమనని తోచుచున్నది. ఈ గజనామము మొదటనేయున్నచో నీసంశయము పుట్టదు. "స్వారికి" ఇది వాహ్యాళికిఁగాదు. స్వామిదర్శనార్థముపోవుట వాహ్యాళియనుట తప్పు. ఇందు "ఒగి" పాదపూరణము.

43 వ పుట 66—"వారమృగనేత్రలాడు లాస్యములు" లాస్యము=నృత్యము; ఆడునృత్యమొకటి పాడునృత్యమొకటియా? పాడు నృత్యమన్న నింత చెల్లినఁజెల్లునుగాని ఆడునృత్యమేమో? వారస్త్రీల నృత్యమన్నఁజాలదా? ఇవియే పాదపూరణములు.

44 వ పుట 67—"పట్టుక, వట్టుక" యని కొనికిఁబదులు 'క' వేసినయపశబ్దములురెండు వానికి తంపువేత్రములు సహాయము. 69—"దరబారుమహాలు" తేఁకువమై=ధైర్యముతో, భయముతో, విడిచి యేనుగునెక్కుచుంటిమనియా భయము? అది మదపుటేనుఁగేమో? వెలమదొరగనుక యేమయినను సరియను ధైర్యమా? రెండునుఁగావు. యతీశ్వరారాధనమునందు భయభక్తులుండవలయుఁగావున నిట్లువ్రాయుట సమంజసమని సమర్థింపబడవచ్చును. "చూపఱు లదేపనిగా దనుఁగాంచుచుండగన్" చూపఱు నిత్యబహువచనము దీనిపై 'లు' తప్పు. భయకారణములేదని పద్యమంతయుఁ జదువక "కాచిత్కాంతా" యని సవరించినట్లు మనము సవరింపనెంచితిమిగాని యదితప్పు. దీనిక్రిందివాక్యమున చూపఱుతన్నదేపనిగాఁజూతురు వారినిశ్చలదృష్టి తననుఁ గీడుచేయునను నది పెద్దభయకారణమే గనుక నట్లువ్రాయుట

యొప్పునని సవరించుకొందము. 70పై పద్యమున రాజు వీథికి వచ్చెనని వ్రాసి, ఈపద్యమున 'అటుచనుదెంచె జేఁడు' అని మఱియు వ్రాసె; "ఆగజ రథమ్ము వెనువెంటనే" యనుటచే నిది పూర్వోక్త గజము కాదు. గజములఁ బూన్చిన రథమని తెలియుచున్నది. ఇట "ఆ" ప్రసిద్ధవాచకమగు నేర్మిమీఱ సొంపెసలార నిరుపయోగములు. గణబద్ధములు.

45 వ పుట—73 ఈకవికిఁ బుంపులపైఁ బ్రేమమెండని మున్నే చెప్పియుంటిని. ఇందు వేదపుణ్యాహనము, శంఖపుష్కరవము; అని రెండు స్థిరపూర్వములయిన పుంపులు; 'తోతెంచెడిస్వామి పాదుకలు' తోతెంచుపగుదెంచు వంటిది కాదు. తోడ + తెంచు = తోతెంచు; తెగఁజేయు అని యర్థమగును. "తోతెచ్చు" అనినాస "తోడ్తెచ్చు" అనికాని యుండవలెను; దీనికిఁ బిలుచుకొనివచ్చు అని యర్థము. తీసికొనివచ్చు అనునర్థము మృగ్యము ఆయర్థమున్న దనుకొన్న నదియిట సరిపడదు "ఎదురై తోతెంచెడి స్వామి పాదుకలు" ఎదురుగావచ్చుచున్న పాదుకలని యర్థమగును. ఎగిరిగాని, నడిచి గాని పాదుకలు వచ్చుచున్నవేమో?

46 వ పుట—77 "ఆరాధనపొంటె" మువర్ణలోపము రహిం= పాదపూరణము లేక యతిపూరణము.

48 వ పుట—86 ఇది సూర్యాస్తమయ వర్ణనము, ఇందు 41 వ పుటలో సూర్యాస్తమయ వర్ణనము. చంద్రోదయ వర్ణనము చేసినపిదప రాజోత్సవముతో నూరేగినట్లున్నది. ఆ రాత్రియే యుత్సవమైనపిదప రాజు కోటలోనికి వెళ్ళినట్లు వ్రాసెను. మఱియు నిట సూర్యుఁడస్తమించెనని వ్రాయఁబడి యున్నది. నేనింత వాఁడ నంతవాఁడ నాకు దైవము తోడునీడ; నేనే దేవుఁడనని చెప్పికొను నీకవి లేనిమాట వ్రాయుచుండు. ఆనాఁడు సూర్యుడు రెండుసారు లస్తమించియుండును. అందుచేతనే యిట్లు వ్రాసినాఁడు.

49 వ పుట—90 "వేశ్యకాంతలు నృత్యవిస్ఫూర్తిగానంపు

మెఱుఁగులొప్పెడిరీతి మేలమాడ" మేలమాడ=పరిహసింప; ఈ పరిహాస మేమో? దేనినేది పరిహసించుచున్నదో? తెలియదు.

50 వ పుట—92 "ఉత్కటపు మతాంబులుఁ కడు నుదార ములై తగు మాదుగుండ్లు" ఈ తెలుఁగులలో సంస్కృత పదములెట్లు సుందరములగుచున్నవో చిత్తగింపుడు. ఉదారము=ధాన్యవిశేషము, ఉదారుఁడు=గొప్పవాడు-దీని నపుంసకము కాబోలు "నుదారము" మందుగుండ్లకెంత వైభవము వట్టినదో? ఒకట = కూడ; 93—తిరువీథు లేగిన వెనుక పురికివచ్చినట్లున్నది. కోటచుట్టు నుండు పురమువీథులు కాక తిరువీథులు వేఱేయుండునా? అవి గుడిలో నున్నవా? లేక యేతోటలోనైన నున్నవా? 94 ఆ దేవోత్సవము చూచి తిర్మలనాథుఁడు (వెంకటేశ్వరులు) సభార్యుఁడై బొబ్బిలికి వచ్చినట్లు "చూపటుల్ వాగడిరి" వేనినిచూచి వెంకటేశ్వరుఁడు సభార్యుడై వచ్చినాఁడని యూహించిరో? ఆయుత్సవములో నూరేగు వారు గరుఁడవాహనముపై రుక్మిణీ సహితుఁడైన వేణుగోపాలుఁడు, గజవాహనముపై సీతారాములు, సర్పవాహనముపై చక్రినారాయణ స్వామియుఁగదా! ఇట్టిస్థితిలో దేవోత్సవము చూచినంతనే తిర్మల నాథుఁడు వచ్చినట్లు భావించుటకు హేతువు మృగ్యము. చూప టుల్=బహువచనముపై బహువచన ప్రత్యయము తప్పు.

52 వ పుట—102.

""ఉ. సానులమేళముం గడు బసందగుబ్యాండు నినానిశుల్ కన
ద్దాన పురస్సరంబులు నగారలు దాసజనప్రతాన దా
సీనికరంబులున్ మతివిశిష్ట పురోహితు లిందరేగిరా
నూన్నెయు లోనుఁగాఁగలుగు నూతనవస్తువు లాహరింపఁగన్."

ఇందు నూనె నూతనవస్తువని క్రొత్త సంగతిమనము దెలియనై

నది. యతి కొఱకై న నూతనపుని లోకమనఁగూడదు. అప్పుడేనూవు చెట్లుకోసి దులిపి నూవులు యంత్రమునఁబోసి తీసిన నూనెయని గ్రహించునది. ఇట్టిపద్యముచే గొల్లవాడుమొదలు గొడ్లకాపువాని వఱకును హాయి మనిపించునవి. 103 "నలుగుపిండియు, సీకాయకుంకు మపసపు నిలాధపుడకుఁ బట్టమహిషీ యుతునకు నభ్యంజనమ్ము పొంటెఁ బరిచారికలు తెచ్చియుంచిరంత" కుంకుమ-తప్పు; కుంకుము; కుంకు ము తలయంటుట కుపయోగించుననియా? "అభ్యంజనముపొంటె" యనిరి తలయంటు కొఱకు తెచ్చియుంచిరనుట విశేషమని తెలియునది.

53 వ పుట—104 "ధరణీతనూభవాకాంతుని రాధికాహృ దయు కాంతుని పాదుకలన్" రామునియు కృష్ణునియు పాదుకలు, అవినాలుగా? లేక రెండా? రెండయినచో రామునిపాదుక యొకటియు, కృష్ణునిపాదుక యొకటియునని తేలుచున్నది. "అర్చన గేహము" అర్చ నాగేహమనిన మనోహరముగా నుండును. ఇందు "ఒగి" "అల" పాద పూరణములు.

54 వ పుట—108 "గృహదేవతార్చనార్థముగ" గృహదేవ తలను బూజించు నిమిత్తము; గృహదేవతలను బాదుకలచేఁ బూజించు టయెట్టిదో? గృహదేవతల నెత్తిపైఁ బాదుకలచేనొక పెట్టుపెట్టుటయా?

55 వ పుట—111.ఒగిన్. వినుఁడు.ఆర్యుల్' ఈమూఁడు ప దములును బాదపూరణములు. అం"దొగిన్", అనునదిముఖ్యస్థానము నలంకరించుచున్నది. 112 సప్తాంగవృద్ధి దమ్మగు లక్ష్మీహృదయేశుఁడు నారాయణుఁ పదుల పూజయును" సప్తాంగవృద్ధిదమైనది పూజ యన వలయునుగదా! నడుమనున్న లక్ష్మీహృదయేశాదిపదములచే దూరా న్వయ మగుచున్నది. "పూజయును" ఈ సముచ్చయము తగదు

తృతీయాశ్వాసము.

57 వ పుట — 1 ఇందు కవికిష్టమగు తాఁవులు పడియున్నవి. "కంపులగ్నము" జగుప్సాకరము 2, 3, 4 చదివినయెడల కొన్ని యపభ్రంశతురుష్కపదములు సకలజన మనోహరములు.

61 వ పుట — ఇందు 14, 15 పద్యములలో రాజు సభకు వచ్చినట్లు వ్రాసియు రాని యప్పటికథనందుకొని కొంతచెప్పి ప్రియాణమై వైభవముతో సభకువచ్చినట్లు మఱియు వ్రాయఁబడినది. ఇట్లు కాక పూర్వకథ పూర్వమే వర్ణించి సభకువచ్చినట్లు చెప్పటతగు

68 వ పుట — 44 "సింహాసనంబు" సింహాసనమునకు అనధాతువుంబట్టి యీరూపము సిద్ధింపఁజేయుట చిత్రము.

72 వ పుట — 59 "మతస్థులగు విప్రతతులకు" తతులకు విశేషమైనప్పుడు మతస్థులను రూపముండదు. విప్రులకు విశేషణమనుచో నేకదేశాన్వయము; "ఒసఁగిరి" కిని కర్తృపదములేదు.

74 వ పుట — 68 "సుహృత్, దార పుత్రియుమత్సవంబులరె మూరాయాత" ఇందు యతి క్లిష్టము. ఇది సాగసైనతప్పు.

76 వ పుట — "సతి మనములోన నిమిడిన చతురుఁడె చతురుండు" సతి=పతివ్రత, లేక స్త్రీ; "సతి మనములోన నిమిడిన" యన నేమి? ఆమె కిష్టుఁడై యుండువాఁడు లేక యామె వలలోఁబడియుండు వాఁడు చతురుఁడగునా? వెంబకవి త్తగునా? ఇమిడిపోయినాఁడనుటచే నీయర్థము వచ్చుచున్నది.

77 వ పుట — 81 "పొరిపడుములగట్టుక" కట్టుక=కొనికి ककారము నింద్యము. కట్టుక, తిట్టుక, చేసుక, ఇత్యాద్యులు ఈకవి కవిత్వమునకలంకారములు. నజరులు, నజర్లు, యీపదములు మెక్కుడుపడినవి.

చతుర్థాశ్వాసము,

89 వ పుట — 9 "పోస్టులో నిసచి" నిసిచి=నిండించి; తన

యొక్క యుత్తరమ చేతనే పట్టుపెట్టి నిలిపోయినదా? ఎన్నిదస్తాల కాగితములనిూందనున్నదో గారాయుత్తరము సామాన్యమా?

93 వ పుట—6 ఆశీర్వచన పద్యములలో, ప్రతివారు=ఎల్లరు అను నర్థమున నీ "ప్రతివారు" సంకర సమాసము ఇట్లు కవిత్వముఁ జెప్పగలవాఁడే కాఁబోలు నేనింతవాఁడ నంతవాఁడనని విఱ్ఱవీగుచుఁవాఁడు ఈకవికవిత్వ మహాత్వంబెఱుంగఁగోరువారికీ "బొబ్బిలి పట్టాభిషేక" మొక్కటియేచాలును. ఎంతమృదువు! ఎంతసొంపు! ఎంతయింపు.

95 వ పుట—18 "పురంబరిగె" ఇదితప్పు పురంబునకరిగె యననొప్పు. "ఎలమిన్" వేటలో జంతువులను చంపునప్పుడు క్రోధముఁ జెప్పవలయునుగాని యిట్లు చెప్పరాదు.

96 వ పుట—20 "శ్రీజానకీలక్ష్మణ యుక్తసీతారాం" ఇట్లు వ్రాయుటతప్పు. "వెరసియేసమందున్ చెటనలువురిగ" ఇది యెంత చక్కనిప్రయోగమో తెలిసికొందురుగాక!

98వ పుట—27 "మెచ్చుచే మహోన్నతముగ నన్నుగౌరవము నంగనవీలగునంచు నెంచి యీగతినసదాననంబెటు పాకల్పితముంబొనరించినట్లు" దీనికెంతచక్కని యర్థభావములున్నవో? పాఠకు లెఱుంగుదురు గాక! 28—ఇదికూడ పైపద్యమునకువలె చిత్తగింపుడు.

99 వ పుట—30 "మధ్య నాఁగెసను" మధ్యన్-ఇదితప్పు. మధ్యమున నని యనఁదగు ఆఁగు-ఇది సకర్మకము నిలుచునను నర్థమున సకర్మక ప్రయోగములు లేవు.

100 వ పుట 37—

"చ॥ అలనిశీథమునన్ స్మృతిహోయిగఁ గప్పిన మీఁదనోలిమై
దెలతెలవారఁజొచ్చె తొలిదిక్కుల భాస్కరు తేరవారువం
బులనెమరోయనంగనట మున్నెద్విజేంద్రులు మేలుకాంచి శి
ష్యులకుశ్రుతిస్మృతుల్ దెలుపఁజొచ్చిరిబ్రాహ్మముహూర్తమాటచే॥

నృపతిహాయిగఁగప్పినమీఁద-అననేమి యర్థమో?

నృపతి హాయిగ వస్త్రాదికము కప్పికొనె ననియా? కప్పినయేను టకుఁ గప్పినయచ్చు తప్పనుకొందమన్నను కడపుభాతునకార మధ్యము కలది. దానికీరూపము సిద్ధింపదు. ఉకారమధ్యమైన సిద్ధించు 'భాస్కరు తేరి వారవంబుల నెమరోయవంగ" గుఱ్ఱములనోటి నురుగు తెల్లగా నుండును. కావున తొలిదిక్కు తెలతెలవారఁ జొచ్చెనని వర్ణించినాఁడు. నెమరనఁగా లోగడతిన్న యాహారపదార్థమును విశ్రాంతికాలమున లోపలినుండి గొంతులోనికిఁదెచ్చికొని మఱియు నమలిమ్రింగుట. ఆవారువంబులకది విశ్రాంతి సమయముకాదు. నెమరువేయునప్పుడు నురుగులువచ్చుట లుండదు. వారువములు=గుఱ్ఱములు; నెమరువేయునట్లికవి వర్ణించెను గాని లోకమున నేకవియు వర్ణింపఁడు. అనుభవమునులేదు. గుఱ్ఱమునకిలించిన నాహార పదార్థము జీర్ణించునని శాస్త్రములు చెప్పుచున్నవి. నేనింతవాఁడ నంతవాఁడ నాకు దైవసహాయ మున్నదని తనంతదానే చెప్పుకొన్న సరియా? కవికి యెంత లోకానుభవముండవలయును? 38 —"మృదంగ డిండిమము డెండము ముఖ డండమ ధ్వనులు కీవిమెయిన్" డిండిమము డండమధ్వని చేయు ననవొప్పునో కాని మృదంగముకూడ నట్టిధ్వనినే చేయునా? ధ్వని కీవిగా నున్నదనుట నాకొల్లాయిగుడ్డ శాస్త్ర్యముగా నున్నదనునట్లె యున్నది. ఒగి=పాదపూరణము

101 వ పుట—39 ఆఁగిలేయ జనతాఘనతాస్పదులు" ఆంగిలేయులనుట కింత పొడుగువచ్చినది.

102 వ పుట—43 గిరినిర్ఝరులన్=సెలయేళ్ళయందు; నిర్ఝర శబ్దము అకారాంతనపుంసక లింగము గావున "నిర్ఝరములన్" అనవలయును. స్త్రీలింగమైన "నిర్ఝరిణులన్" అనఁబడు; పొరిపాదపూరణము "అలసి, బడలిరి" ఇంచుమించు రెండును సమానార్థములే.

103 వ పుట—47 బొబ్బిలికి బెబ్బులియనియతికై వ్రాయ

బడినది. "వారికిన్ గుసిగ" అనఁగా సంతోషముగా "ఖుషీ" యను తురుష్క పదమున కీగతిపట్టినది ఇట్లపభ్రంశాన్నేయాది పదములీగ్రంథమున కలంకారములు. వెస=పాదపూరణము 49 "నవనవముగు తన దుపేవ్" క్రొత్తక్రొత్త పేరనఁగా నేమియో?

104 వ పుట—50 చరిత్రమును "తూ, చా" తప్పకుండ చెప్పితినని వ్రాసె. ఇది నిశ్చయమైన వాక్యమే. ఇందలి ప్రతిపద్యమందును జదువునప్పుడు బాలకులట్టు మాటిమాటికిఁ బలుకుచుందురనియే నా నమ్మకము.

105 వ పుట—55 "అర్జనఁజేసి" ఆర్జనము అనవలయును. మార్పునందున, అందుపైన తప్పు. ఇతఁడు అనిచెప్పి అలరాయపగారని చెప్పుట ద్విరుక్తియే యగును. 58 వాక + అనెడె దోట=వాకనెడి దోట: ఇది సరికాదు.

106 వ పుట—53 "సెట్టుపంటగనెటో చల్పట్టి" అన్వాయముగ ననునప్పుడెటో నిరర్థకము; చలము + పట్టి చలపట్టి యగుఁగాని "చల్పట్టి" అను రూపముగాదు.

107 వ పుట—64 "మాదుగుణముల్" యుష్మదస్మదాత్మార్థంబుల నేకవచనమున కేమువర్ణకము వచ్చునుగాని బహువచనమునకు రాదు. ఇట్టి ప్రయోగములు నింద్యములు 65 ఖానుఁడు తనకొడుకునష్టుఁడైనప్పుడు రాజునుబిలిచి తన దుఃఖమును వెళ్ళఁబోసికొనుచు "రామాయణమును మేము నమ్మమని" రాముఁడే మాకిట్టిశాస్తి చేసెను! అని పలికియు నాను వలెనే రాముఁడును లంకకేగు మార్గము తెలియక వెతనొందలేదా? అని పలికెను. ఇట్లు పలుకుట యట్టిసమయమున సరిపడియుండునో లేదో ప్రాజ్ఞులెఱుఁగుదురుగాక. ఇందు "రోజులు" అనునది తప్పనబోయి [illegible]ప్పుటే యుండుఁ గుమ్మలుగా నున్నప్పుడిది గొప్పగ తప్పా? అని [illegible]

108 వ పుట—71 "వాగుబారి కాంగంగాలేక" అంగుసకు నిలువలేక యనునర్థము కవిసమ్మతము కాదు అంగు సకర్మకము.

109 వ పుట—72 'జంతువులేగిరి' జంతుశబ్దము పులింగమై నను సర్వసామాన్య ప్రాణివాచకము గావున నేగిరనుట యుక్తముకా దు. ఏగెననుటయే యుక్తము.

111 వ పుట—81 "ముఖ్యబిరుదు" ముఖ్యశబ్దము సంస్కృ తము బిరుదు తెలుంగు ఇవిరెండును సమసింపవు. ఇది సంకరసమా సము. ఈకవియే "గజసింహబిరుదు లోనగు దుష్టసమాసము లిందు వాడెను. 84 ఇందు నిండారు, పొల్పారు, పెంపారు, సొంపారు అని యున్నవి. లఘురేఫయుక్తములైన యీశబ్దములు సరియైనవేకాని 'బొ బ్బిలినేతకున్ బెంపారి సొంపారగ౯' అని చదువునప్పుడు రేఫ నిర్ణ యము తెలియదు గావున నిక్కువారి కపార్థము కలుగక మానదు. కా వున నాశీర్వచనమున నిట్లు అనర్థకశ్రవణమిచ్చు పదములువాడనొప్పదు.

114 వ పుట—97 "ఏతద్బొబ్బిలి నేలుంగాత" బొబ్బిలి కేవ లము తెలుంగుపదము. దానిని ఏతత్తుతోంగూడసమసింపంజేయుటతప్పు.

ఇట్లు స్థాలీపులా కన్యాయముగా నీబొబ్బిలిపట్టాభిషేకము విమ ర్శింపంబడినది. మఱియు నిందుం బ్రతిపద్యమందును వెదకినచో సుమా రు రెండువేలతప్పులకు తక్కువగా నుండవని చెప్పవచ్చును. ఒగి, ఓలి, తా, తాను, మొదలగు పాదపూరణములును, శకటరేఫ సాధురేప భేదములును కలియు, నడిపించు, పురమరుగు, చూచుక, కొట్టుక ఉడికి యుడుకని, రాముకు లోనగు నపశబ్దములును, బెక్కులున్నను వాని నన్నిటిని విడిచి యింతమాత్రమే విమర్శించి నందులకుం బెద్దలునన్ను మ న్నింతురుగాక. నానిటుల విమర్శకాగ్రేసరులకు శాఖాచంద్రమో న్యాయముం జూపినట్లాత

చెళ్ళపిళ్ళవారి చెరలాటము

—విక్రమ చెళ్ళపిళ్ళ విమర్శనము—

పీఠిక

నే నీనడుమ విశాఖపట్టణమునకు వెళ్ళినప్పుడు శ్రీకవిభూషణ సెట్టి లక్ష్మీనరసింహముగారి యింటిలో "విక్రమ చెళ్ళపిళ్ళ" అనుపుస్తకము నాకంటఁ బడినది. ఇది యేమి యని కవిభూషణముగారి నడుగఁగా వారు—ఇది చెళ్ళపిళ్ళవేంకటశాస్త్రిగారిలో రచించిన దని చెప్పి దానిని నా కొసంగినారు. అది నేనామూలాగ్రముగాఁ జదివితిని. "విక్రమ చెళ్ళపిళ్ళ" యన నేమియని చర్చింపఁగా శ్రీ శ్రీ విక్రమ దేవవర్మ మహారాజుగారి పేరును, కవియింటిపేరును గలయఁ గూర్చి పెట్టినపే రని తెలిసినది. ఇందు విక్రమదేవవర్మ మహారాజుగారి విషయముకంటె బొబ్బిలి మొదలగు వారివిషయమే పెచ్చుపెరిగి యున్నది. కావున బొబ్బిలిచెళ్ళపిళ్ళ యనికాని, బొబ్బిలి విక్రమ నానారాజసందర్శన కామేశ్వరీశతక జాతకచర్యారోగ్య భాస్కరాభ్యుదయప్రియాణోపన్యాస సంభావనచెళ్ళపిళ్ళ యనికాని పేరుపెట్టిన సరిపడియుండును. అట్లుచేయ కిట్లు చేయుట యెట్టిదో తెలియదు. "విక్రమ చెళ్ళపిళ్ళ" విక్రమ శబ్దము సంస్కృతము. చెళ్ళపిళ్ళ తెనుఁగు. ఈరెంటి నిట్లు సమసింపఁజేయుట గ్రామ్యసంప్రదాయము కానోపు. ఇంతకన్న "చెళ్ళపిళ్ళ విక్రమ" మనిన నింత పోలియుండును. ఇదిగాక "తిరుపతి వేంకటీయ" మని మఱియొక పేరు. వేంకట=పాపమును బోఁగొట్టునది విశేషణము దానిపై 'ఛ' ప్రత్యయము సరికాదు. "వేంకట" యను పేరు లేదు. కావున వెంకటేశ్వరీయ మనికాని, వెంకటేశీయమనికాని, వెంకన్నీయమనికాని, వెంకయ్యీయ మనికాని యుండిన సాధువు కావచ్చును.

ఇది క్రొత్తపేరితో వెలసినది దీనిలోనివిషయ మెంతక్రొత్తదిగా నుండునో యని సావధానముగా మఱియు మఱియుం జదివితిని. చదివినంత నాకుఁ బొడకట్టిన దానిలోని క్రొత్తక్రొత్త పోకడ లన్నియు లోకమునకు నివేదింప వలయునను నభిప్రాయము కలిగినది. గ్రంథ మంతయు గ్రామ్యము గ్రామ్యకవిత్వమనఁ దప్పులతడక. దానిలో నది తప్పు. అది తప్పు అని నిరూపించుట కంబళితోఁ దినుచు వెం డ్రుకలను నేర నెంచినట్లే. గ్రామ్యముతో నిట్టిగ్రంథములు వ్రాయు వారి కెట్టిభయము నుండదు. శబ్దముకొఱకు వెదకులాడ నక్కఱలేదు. వ్యాకరణము చూడనక్కఱలేదు. నోటికి వచ్చినట్లు వ్రాయవచ్చును. అందులో నేదో గొప్పయున్న దనియు, ఆకవిత్వమునకుఁ దియ్యనీటికిఁ జేఁప యెక్కినట్లు లోక మిష్టపడుచున్న దనియు వ్రాసికొనుట ఆత్మ గౌరవార్థము. ఇట్టి గ్రామ్యకవిత్వములు గ్రామ్యులు మెచ్చుకొందు రనుటలో సందేహము లేదు. కావుననే వీరికవిత్వము 'గొడ్లకాపువాఁడు మొదలుకొని గొల్లవానివఱకుఁ దేటతెల్ల మగుచుండు' నని లోఁగడ వ్రాసి యుంటిని. ఈగ్రామ్యములో నుదాత్తానుదాత్తాది స్వరసందర్భ మను గొప్పవిషయ మున్న దనియు, అది రామమూర్తి పంతులు లోనగువారు కూడ గ్రహించిరో లేదో తాము మాత్రమే గ్రహిం చితి మనియు వ్రాసి తమగొప్పను జెప్పుకొన్నారు. ఏభాషకైనను, ఏమాటకైనను ఉదాత్తాది స్వరసందర్భము లేకపో దని వీరికిఁ దెలి యదు కాఁబోలు! వీరిగ్రామ్యము వావ్యహారికమును గాక యెందు లకుం బనికిమాలిన "అర్ధాన్నపుభాష" దీనిలో వీరు ముక్కులేని దానికి ముత్యాలనత్తు పెట్టినట్లు బండిఱాలు, అరసున్నలును బెట్టినారు. అదికూడ నక్కఱలేని-చోట వ్రాయుటయు, కావలసిన-చోట మాను టయుం గలిగియున్నది. ఇది సరియైనవ్యావహారిక మనుటకును వీలు లేదు "పట్టాభిషేకపు పాత్రాన్ని" ఇట్లు వ్యవహారములో నుం

డదు. "పట్టాభిషేకం పోస్త్రకాన్ని" అందురు. "ప్రకృతివైచిత్ర్యాలన్నీ" అనిరి. "ప్రకృతివిచిత్రాలన్నీ" అందురు. ఇత్యాదులు వేనవేలు. ఆవిషయమింతతో విడిచి యీవిశ్రమచెళ్ళపిళ్ళలోని కథ సంగ్రహముగా నిటఁ జేర్కొందును.

కథాసంగ్రహము

మొదట బొబ్బిలిపట్టాభిషేకముమాటలు, ప్రమోదూతమాఖములో రాజావారితోఁబుట్టువు వివాహము మూడేండ్లనాడే తన్నాహూయము చేయుట, సేలువులు బంగారుమురుగులజోడా, అర్ధవెయ్యి, పట్టాభిషేకగ్రంథము 70 పద్యములలోనే ముగియుట, బలవంతపుబ్రాహ్మణార్థపుకవిత్వము చెప్పుటలోఁ దనకు సామర్థ్యము లేకపోవుట, శ్రవణానందము గీరతము, గుంటూరుసీమ లోనగునవి పైతరగతికిఁ జెందినవే. అనుట, మల్లేశ్వరశతకములోని కొన్నిపద్యములు, పట్టాభిషేకములోనికొన్నిపద్యములు, అప్పటికప్పుడే నాకు "డభ్భయ్యోపడిలోకి వయస్సు దిగింది, న్యూమోనియాజ్వరము, నిద్రాహారాలు తిన్నగా లేవు, రాత్రి నల్లమందు "విద్వాంసః కవయోభట్టాః" ఇత్యాది, ఇటీవలిచర్యలోనిపద్యములు "చాదస్తం వ్రాస్తూవున్నట్లు కథానరస్వతికి తోచింది కాఁబోలు" అనుట, "ప్రధానాంశం జ్ఞాపకం చేసుకుంటూను బొబ్బిలినుండి కథ జయపురము రాజాగారిసభలోనికి దూఁకినట్లు గజ్జెగట్టుటలోఁ దననేర్పు, బొబ్బిలిరాజాగారు భూమియిచ్చుట కంగీకరించినారఁట, సెలవునిమిత్తము చెప్పినపద్యములు, కృతిసమర్పణపద్యములుకొన్ని, తనవ్రాఁత కొంతమంది వెక్కిరిస్తారని అనుమానం తగులుట, పేరాజుపెళ్ళిలో గురాజు కోపోచ బొబ్బిలినుండి జయపురమునకు వెళ్ళమానుట, నానారాజసందర్శనములో కొన్నిపద్యములు, శతావధానసారమునుండి కొన్నిపద్యాలు, మృత్యుంజయ స్తవమునుండికొన్ని ఆరోగ్యభాస్కరమునుండి కొన్ని నవమనడుమ సందర్భశుద్ధి లేనికొన్ని

మాటలు, కుట్టికవిపద్యము, చెలికాని వెంకటరావుగా రుత్తరమువ్రాయుట, సెట్టిలక్ష్మీనరసింహముగారు వ్రాసినరెండుత్తరములు జయపురముమహారాజువారిపై వ్రాసియిటీవలిచర్యలోఁ జేర్చినపద్యము, మొత్త మిట్టిఅయోమయస్థితి వారమురోజులు, తనజబ్బు, వైద్యుఁడు పొట్లాలు పంపుట, పాటిమీదిగంగానమ్మకు కూటిమీదేలోకము "వస్తుతానికివద్దాం" అని మొగలితుర్తి-పద్యాలు సోమినకామేశ్వరరావుగారు తమయింటికి వచ్చుట, బెజవాడ వెంకట స్వామినాయడుగారినూతినీళ్ళు కొబ్బరికాయనీళ్ళే. ఇత్యాదులు చెప్పుట, ఆరోగ్యకామేశ్వరి 63 లో పూర్తి-అయింది. 5 యేండ్లకు ముందే కామేశ్వరిలో 26 పద్యాలు "చావాచావడుచావఘాయ" డనుపద్యము, కామేశ్వరరావుగారు హోమోపతిమాత్రి లిచ్చినారు, వారిమీఁద కొన్నిపద్యాలు "వాటంత టవి తోస్తే వ్రాసిపంపించాను" నొప్పితగ్గుతూ తగ్గుతూ వుండగా రాజాగారివుత్తరం వచ్చింది అని దానికి జవాబు "అవ్వకు జవ్వనంవచ్చినా" అనుసామెత శ్రీవారు వ్రాయించినజాబు, ఆరాత్రినిద్రలో కొన్నిపద్యాలు, తోచినట్లు పేరాజుగారు లోనగువారు వెంటవచ్చుట 17 వతేది రాత్రి 12 గంటలకు ప్రయాణనిశ్చయం లేదు, బయలుదేరి పిఠాపురంలో పెద్దమ్మాయియత్తవారింటికిఁ బోవుట, అక్కడభోజనము చేయుట, వెంకటరావుమొదలగువారితో రై లెక్కి వాల్తేరులో దిగుట (ఇటరై లెక్కి వాల్తేరులో దిగియని యొక్కముక్కలో కథ సంక్షేపించు ట తసరిగాలేదు. పిఠాపురమునుండి వాల్తేరునకుఁ బోవుటకు సుమారు 4 గంటలైనఁ బట్టును. ఈలోనివిషయము విడుట సరికాదు. ఎన్నవబండిలో నెక్కినారో ? అదెంతబండియో ? అం దెంతమంది యుండిరో? తాను గూర్చున్నదేముఖమో? ప్రక్కనో? సమమనో? అం దెవరితో నేమేమి మాటలాడెనో? చాపినకాలు చాపినట్లె యున్నదో మడిచికొనుట జరిగెనో? లేదో! ఇత్యాదులే కాక రైలు

కూయుట, బడబడలాడుట, పరువెత్తుట, నడుమ పొడుముపీల్చుకొనుట, స్టేషనులవివరము లోనగుముఖ్యవిషయములు వ్రాసి దీరవలయును. అట్లు వ్రాయమి గ్రంథమున కొకకొఱంతయే యని పెద్ద లూహించుట కవకాశముగలుగును.) అట లక్ష్మీనరసింహముగారు ప్రత్యుత్థానముచేయుట, మహారాజావారిదర్శనము చేయుట, ఇటరైలులో దోచినపద్యములు మరునాడు మరలదర్శనము, జడ్జిగారు వచ్చుట, ఆనాఁటికి సెలవుగొనుట, మరునాఁడు తనకు వమన మగుట, గండూషము చేసికొనుట, నిద్ర పట్టకపోవుట, పింగళి లక్ష్మీకాంతంగారు వచ్చుట, వైద్యుని దెచ్చుట, ఆరోగ్యము గలుగుట, ఆయన యనకాపల్లిదాకా వచ్చుట, ఇటీవలిచర్యలోనిపద్యములు కొంచెము రుచి చూపుట, వనపర్తిఁ గొడవ, చెరువుగుట్టమీఁద నచటివాండ్రు వీరిని దిట్టుట, పుల్లారెడ్డిగారిపద్యములు ఆయన ఐ. సీ. యస్. మేను, జయపురప్రభువు త్రవ్వించినచెఱువుసంగతి వార్ధకే తీర్థయాత్ర హావామహాలులో సభ, భగవంతుఁడు వాక్కునందు తాండవించుచున్నాఁడనుట, తాత్కాలికపద్యము, గుంటూరియవధానములోని పద్యములు, ఏకటాకీగా తానుమాటలాడినట్లు ఒక్కొరుగనిశివంమాట, యావనస్థాతిఁ పద్యము, చర్యాగ్రంథమునుండి, కొమరుఁ డనఁగా దత్తపుత్రుడనుమాట ఓడ్రిలలో పూలమహాదేవు లనికొందఱు భార్య లుందురు అని చెప్పుట, వారిసంతానమునకు రాజ్యాధికార ముండదఁట! ఈసంప్రదాయ మీమహారాజునకు గలిగి చెప్పినట్లు చెప్పుట నేస్తము. కట్టుకోవడము వగయిరాలు. ఏదోపద్యము స్ఫురించి వదలుట, అప్పుడనుమానము లేదు గాని యిప్పుడు రాజుగారికి వినుపించునప్పు డనుమానము వచ్చుట, చర్యాగ్రంథమునుండి కొన్నిపద్యములు వ్యావహారికాంధ్రమునుగూర్చి ముచ్చటించుట లోనగు ననేకవిషయములు అందుఁ గలవు.

ఇత్యాదిగ్రామ్యవిషయములతో నాగ్రంథము ముద్రితమైనది. దానిముద్రాభృతి శ్రీవిక్రమదేవవర్మమహారాజుగారే దయచేయించి నారఁట! ఇందలితప్పు లెన్నఁబోవుట ఎలుగుగొడ్డునకుఁ జిమ్మిటాపని వంటిది. ఇదియొక గ్రంథమని ప్రకటించుకొనుటలో మందాక్షము న్నను లేకున్నను దీనిని విమర్శించుటలో కలదని సందేహము లేకపో లేదు. అయిన నిందలిగ్రామ్యభాగము స్పృశింపక గ్రాంథిక మను కొను పద్యభాగము స్థాలీపులాకన్యాయముగా విమర్శించుచున్నాను.

ప ద్య వి మ ర్శ న ము.

7 పుట 1 వ పద్యము—"వార్పించి నుతింతు" వా=నోరు అర్పించి=అప్పగించి; నోరప్పగించుట యేమో? "మిక్కిలిన్" విశేష ము దీని కీదుగితము తగదు. అదిం గూడ= అదియుఁ గూడ నను నర్థమా? హాహా! "నే నై యే తేరక యే" నేను, ఐ, రాకయే, పోకయే; అననేమియో! 2 వపద్యము— ఒకట=ఏకకాలమున, కూడ; ఈయర్థము లిటఁ బొసఁగవు. ఖర్చు=గ్రామ్యము; "సొమ్ము పోవు టొనఁగూడనిపద్ధతి భూమి యిచ్చి" భూమి యిచ్చిన చోఁ బైనుదాహ హరించిన కష్టము లున్నవి గావున సొమ్మిచ్చుట కేర్పాటుచేసి రనునపు డు "భూమి యిచ్చి" యనుట తప్పు. "భూమి యీక" యనుట యొప్పు. ఇందుఁ "గొండాక" సరిపడని యర్థము గలది. పాఠిసస్థాన మని మన మంగీకరింప వలయును. 3 వ పద్యము—"రాజితప్రేమ" సంయుక్తపూర్వ తకారము గురువుకానిదోషము భూషణము.

8 వ పుటలోని "ఇలఁ దా నెందనుకన్" అను పద్యము బొ బ్బిలి పట్టాభిషేక విమర్శనమునఁ జర్చింపఁబడినదియే.

13 వ పుట—కవనంబు=ఇట్లు లోకములోఁ బ్రసిద్ధి యున్నది. కాని ప్రయోగములు కానిపింపవు. కవిత్వము, కవిత, ఇట్లేకానిపించు ను. 16 వ పుట—"విశాఖపట్టణము రాఁగా" ఇట్లు తప్పు. "పట్టణ మునకు రాఁగా" అన నొప్పు. ఇట విశాఖపట్టణమే త్రిపురములు

వచ్చినట్లు వచ్చిన దేమో? కావుననే నేను "ఇదికూర్చి" కూర్చు=అక ర్మకము, ఇట సకర్మముగాఁ బ్రయోగము సరిపడదు. 21 వ పుట 1 వ పద్యము "జయపుర మేగ లేమి" ఇది తప్పు. జయపురమున కననగు. "సాగిరె యుండు" ఇట నీసాగున కర్థము లేదు. వ్యావ హారికమున నిది యుపయోగించును.

3 వ పద్యము—"దార్ఢ్యము సం దొసగునొ లేదొ" దార్ఢ్య ము సందిచ్చునో లేదో యను చెట్టిదో? విచారింప నగు. 22వ పుట5 నవారీ=ఇది యాంధ్రపదము కాదు; ఊరక=తూష్ణీ మర్థకము. ఇట సరిపడదు. 6 వ్యాజ్యము-తుప్పు "వ్యాజ్యము" అన నగు. 23 వపుట 4 పద్యము "ఆత్మకూరిగజారోహణాది యోగము" ఈ యాత్మకూరి నెక్కడ కన్వయింతురో మీరే యన్వయించుకొనుఁ డని మనవి. 5 "ఊరున నయ్యె" ఊరుశబ్దసప్తమీవిభక్తికము; ఇట్టివాని కేబుడక్క ల గ్రంథమేని ప్రమాణ మిత్తురేమో? 6 పద్యము అదనము అధికము; విశేషణ మెటకన్వయింతురో? "అది మొద లొంపు లనిన నా కద నము జాతకము నెడల నవ్వారికిఁ దొంబదిరెట్లప్రజ్ఞ యని మది నుద యించె నన్నమ్మకము సయుక్తిక మగుచున్"

28 వ పుట—1 వ పద్యమందు మనుష్యున కాయుర్భాగ్య ముకన్న మఱి యేభాగ్యమును లేదు. అట్టిభాగ్యము నాకు బ్రహ్మ యే యిచ్చినాఁడు. దానితో నేను గాలక్షేపము చేయుచున్నాను- అని చెప్పినప్పుడు ఇతరభాగ్యము లన్నియు నీచములే. యేవియు నెవ్వ రిని గోరఁ దగినవి యుండవుగదా! ఇట్టిచో "భర్తయున్ సాయంబొం డొకఁ జేసెఁ గోరెదను నీసాయంబు కామేశ్వరీ" అని వ్రాసె ఈభర్త యెవరిభర్తయో? కామేశ్వరిభర్త కావచ్చును. లేదా మఱియొ కరిభర్త కావచ్చును. సాయం బొండొక చేసె=ఏమిసాయమో? ఒండొకసాయ మనఁగా నేమి? ఒండు=ఒకటి; ఒక=ఒకటి యొకటి రెండు; లేదా ఒకటి నొకటి చేసె నని యేమో? "ఒండొక చేసె"

ఇది తప్పు; ఒకనాఁడు ఒకకవి యనవచ్చును గాని "ఒకచేసె" అని యుండదు. 2 వ పద్యము—నే నీజబ్బుకు వచ్చినపిదపఁ గ్రామమునకు వచ్చితి నన్నట్లు తగునేమో? ఇది యొకకారకము. జబ్బు=రోగమున కర్థము లేదు. అలస మందము దీని కర్థములు; ఇట నగాగమము లేదు. ఈలాగు=ఈలాగునే; లాగు=విధము, లాగున=విధముచేత ఇది ద్రుతాంతము ఇఁకారాదులకుఁ దప్ప ద్రుతాంతములకు సంధి లేదు. "ఈలాగుననే" యనఁ దగు" అనినఁ బద్యము చెడును.

29 వ పుట 1 వ పద్యము—"సంవత్సరన్నర" ఇది తప్పు. ఏనమన్నూరువంటి దనియు భారతసమ్మత మనియు కవి వ్రాసెనుగాని అట్టిదికాదిది. సంస్కృతము మీఁది యది; భారతసమ్మత మని డబాయించినం బోవునది కాదు. "తా" పాదపూర్ణము. అరుదెంచెఁ బుధుఁ డార్తిఁ వీని నడపన్ బ్రార్థింతు" ఆర్తి=దుఃఖము ఇది యెక్కడ కన్వయింప వలయునో? దుఃఖము వీని నడఁగింపఁ బ్రార్థింతు నవి యపార్థము స్ఫురించెడిని. 2 వ పద్యము "నేఁడు మరలన్ మృత్యుంజయు న్వేఁడికొంటకు సిగ్గయ్యెడి" మరలు=నివర్తిల్లు వెనుకకుఁ దిరుగుట, ఈయర్థము లిట సరిపడవు. దీనికి మఱియు ననునర్థము గ్రాంథికము కాదు. సామాన్యు లిట్లువాడుదురు. నే నింతవాఁడ నంతవాఁడ ననుకొనువాఁ డిట్లు వాడఁడు. మొదటఁ బ్రార్థించిన సంతసించి యుపకారము చేసినవారినే మఱియు వేఁడుకొనుట మంచిది. క్రొత్తవారిని వేఁడిన లాభముండునో లేదో! మొదటివాఁడు ఇంక నే నేమియు నీయ నని చెప్పినప్పుడు మఱియొకని వేఁడ వచ్చును. దేవుని వేఁడుకొనుటకు సిగ్గయ్యెడినంట! ఈసిగ్గే మిటికో! ఇట సిగ్గనుట పనికిమాలిన మాట.

30 వ పుట 1 వ పద్యము—"ఎకసక్కెంబుల నాఁడగాఁ దొడఁగె నా యీరుద్ధ్వయంబు" ఎకసక్కెములు=వికటపుమాటలు; రుద్ద్వయమ్ము వికటపుమాటలాడు నన నేమి యర్థమో? ఎకసక్కెము

నకుఁ బరిహాసార్థ మున్నదనుకొన్న నిటుఁ జెప్పెను. 'ఇప్పుడే సకలేశ్వ! కలిగించుకో వలయు నిచ్చలో [illegible] ఆవాయే కలిగించుకో వలయుననియా? బేసో బేసు!! [illegible] — "ఎటులో యూరించి పద్యాలచే,, ఊరించు=[illegible] అని యర్థము లున్నవి. ఇట నేమియర్థమో? "జీవయాత్ర[illegible] గాక,, ఇట నాశనార్థము స్ఫురించి యశ్లీలమగుచున్నది.

31 వ పుట 2 వ పద్యము — [illegible] నిర్జిదుఁ డెవ్వఁడో? కామేశ్వరియా? క్షమి గాసిపిఁడా? [illegible] ములో నున్న జయపుర శ్రీమన్మహారాజా? [illegible] దోషము, అనన్వితము. 5 వ పద్యము [illegible] కైతమునకే మొక్కెంతయుం దగ్గదు,, కై[illegible] యభిప్రాయము కాఁ జోలు! కవిత్వమునకు "కైత,, [illegible]; కైతమని శబ్దప్రపంచమున లేదు. 6 వ పద్యము — "[illegible] జర్పించి,, చాలు అ=చాల; ఇది కళ. దీనికి [illegible]. "అందు[illegible] స్థిర మయ్యెనేని,, మాట + ఏ=మాటే, [illegible]. స్థిరము=నిలుకడైనది; మాట యెప్పుడును [illegible]. [illegible] బని లేదు. మాటసత్యమైన [illegible] యిట్లనుట సరికాదు.

32 వ పుట 4 వ పద్యము — "[illegible]రుం గూర్చి,, కూర్చి= అకర్మకక్రియ; కూర్చు=[illegible]; ఇవి యిట సరిపడవు. కొమరునకుం గూర్చి [illegible] 5 వ పద్యము —

"శా. నీకారుణ్యము గాక [illegible] గాని వీనిఁ బూజింపఁగా
నీకాలమ్మున నెంతవాటికపిమో, మేమంతవిద్వాంసులో
నీకేస్పష్టము; వీనియుం దొకరుఁ జేసి [illegible] గట్టెక్కెనే!
మోకాల్బంటివె మో నీకటాక్షము [illegible] నాకుఁ గామేశ్వరీ,,
[illegible] నింత[illegible] గాని కవిగాడని, విద్వాంసుఁడు

గాడని దేవికి బాగుగాఁ దెలియునఁట! దేవికే గాదు. ఇప్పుడు లోకమునకే తెలియుచున్నది. "నేనియుం దొకరుఁడేని నిల్చి గట్టెక్కనే,, గట్టెక్కుట, మెట్టెక్కుట యనఁ నేమి? వారుం దెవ్వరును నిలువలేక పోయిరనియా? ఎవరు నిలువలేక పోయినారో? ఇంత యహంభావ మెందుకో? యేమి చూచుకొనియో? తప్పులతడక కవిత్వము చూచుకొనియా? గ్రామ్యభావం జూచుకొనియా? తనకు సముద్రములు మోకాలిబంటియఁట! ఒక్కసారి దిగి చూచినచో నంతయుఁ దెలియవచ్చును. అప్పు డీత్ని చెప్పుకో వచ్చును. ఇంతవిఱ్ఱవీఁగుట కా దనువాఁడు లేకపోవుటచేతం గలిగినది. ఇక్కాలమున నెందఱో మహాకవులు, మహాపండితులున్నారు. వారిముం దీగ్రామ్యకవి యొక లెక్కలోనివాఁడా? అణుమాత్రపువాఁడుం గాఁ డనియు నిట్లు వ్రాసికొనువాఁ డవివేకి యనియుం దెలియుచున్నై యున్నది. 3 వ పుటలో 5 వ పద్యము "అంతుబొంతు,, అనునది గ్రామ్యము; 35 వ పుటలో 2 వ పద్యము "కదుపు,, గ్రామ్యము; 4 వ పద్యములో "ఈలాటిగేస్తు,, గ్రామ్యము. ఏమి=యుక్తికై తడబడినట్టున్నాయి; 6 వ పద్యము సొదలు=తప్పు; 7 వ పద్యము "ఇప్పగిది తుదకు మొదటికే మోసము దెచ్చుపోల్కి యయ్యె,, మొదటికే మోసము దెచ్చుననుటచే నశ్లీలము ధ్వనించుచున్నది.

36 వ పుటలో 2 వ పద్యము— "ఆరోజారోజునకు,, అపశబ్దము. 39 వ పుట 3 వ పద్యము—

'మ. సకలమ్ము న్ద్యజియించి కష్టలపయిన్ సంసారము న్మించి యో
గిక్రియన్ దామరపాకుసీటివలె సోకీసోకకే యున్ననా.
కకలంకున్ జయపూర్ణమహేశ్వరు ననంతానంతు వీక్షించుకో
రిక పుట్టెన్ సఫలం బొనర్పు మిది గౌరీ! తల్లి! కామేశ్వరీ'

ఇందు కకారప్రాసమునకు రెండవచరణమున 'క్రియ' యని రేఫయుక్త కకారము ప్రాసము చేసెను. ఈకవికవిత్వములో సామాన్య

కవులు వాడునట్టియు, ప్రమాణగ్రంథములలోఁ బ్రమాదమునఁ గాని సంస్కర్తృదోషమునఁ గాని పతితము లై యున్నట్టియు తప్పుపదములే గతి గల వగుచుండు నని తెలియం దగు. నించి=నిండించి; కుక్కల మీఁద సంసారము నిండించుట యను నర్థమేమో? "వారియింటిలోఁ దండులములు నిండుకొన్నవి" లే వని చెప్పుట తప్పని యిట్లు కొంద ఱభావమును సూచించు చుందురు. ఈదోష మిట సోకకుండుఁ గాక. "సోకీసోఁకకే" పింగళి సూరన్న కవిత్వములో నిట్లున్న దని లేఖకదోషమును వీరు ప్రమాణీకరించిరను ఇది తప్పు. సుమ్మాటికిని దప్పు. ఉడికీయుడుకక, తిట్టీతిట్టక, కొట్టీకొట్టక, చూచీచూడక, దంచీ దంచక ఇత్యాదు లీకవికవిత్వమున కలంకారములు.

4 వ పద్యము — "తత్త్వగ్రాహిస్తుతం" ఉల్లత్తునకు మీచిత్తము వచ్చినట్లు సొత్తుచేసికొని యర్థము చెప్పుకో వలయు. ఇందు 4 వ పాదములోఁ 'దా' పాదపూరణము. తనకును మహారాజునకును గోత్ర మొకటి, ఇద్దరు కవులు, వయస్సు సమానము యశస్సును సమానమే. ఇత్యాదులం బట్టి మహారాజునకును దనకును సంబంధము వ్యక్తీకరించె. ఈసంబంధము బాదరాయణసంబంధము వంటిదని యెఱుఁగవలది "శ్లో" అస్మాకం బదరీకాష్ఠం యుష్మాకం బదరీతరుః బాదరాయణసంబంధా ద్యూయం యూయం వయం వయం' ఇది సంబంధము. 40 వ పుట — 1, 2, పద్యములు రాజుగారు భజగోవిందము దెలుఁగుచేసెను. నేను భజగోవిందము చేసిన బ్రహ్మము పేరింటి వాఁడను. కాని జపించు మంత్రము "అది యోన్నమశ్శివాయ" యనున దఁట! దాని నితఁడు స్తోత్రముచేసినాఁడఁట! ఇది యొకసంబంధము. మఱియు రాజుగారు జనకులఁట! జనకుని శుకుఁడు దర్శించెనట! నేను శుకుఁడఁట! చిలుక పలికినట్లు సభలలో స్వరము మార్చి పలుకుదును. గావున శుకుండనే. అని తన చిలుకపలుకు లొలికించె

మఱియు 3 పద్యము—

"శా. ఏ నాఁడేఁడును నిప్పుడెట్లనుచు నన్నేమాత్రమో కావ్యస
మ్మానంబందినయా ప్రధానరసమున్ మున్నుంచితే యందు మ
ద్ధానంగాక రసాంతరమ్మునఁ గనిట్లిం బిట్టు సాగించి ని
జ్ఞానాంకూరములన్ వెలార్చుమని కాజ్ఞాపింపు కామేశ్వరీ"

మహారాజును నేనుఁ ఇప్పుడెట్లున్నను=ఏవిధముగా నున్నను; అనుటవలన నిప్పటికిని నైర్మల్యము గలిగినట్లు నిశ్చయజ్ఞానము లేమిం దెలుపుచున్నది. మున్నెమాత్రమో=కొంచెముగానో? గొప్పగానో? కావ్యసమ్మానం బందినప్రధానరసము=శృంగారము; "శృంగార వీర కరుణాద్భుత హాస్య భయానకాః" అనుటం జేసి యాదిగను కావ్యములలో శృంగారముగా వర్ణింపఁబడినది. "ఇప్పు డెట్లున్నను మున్నుమేము" అనుటవలన మున్ను నేను శృంగారరసము (తప్పుపని)లో మునిఁగి తేలినవాఁడను, అని యసభ్యమైన విషయమును లోకమునకుఁ దెలియ వాక్రుచ్చుట పాత్రౌచిత్యము కాదు. అందు ధర్మావతార మని ప్రసిద్ధిఁగాంచిన మహారాజు నిట్లనుట యెంత యేని యు జుగుప్సాకరము. ఇప్పు డెట్లయినను యనుచోటి సంశయము. ఇపుడు రసాంతరముచేత జ్ఞానాంకూరము వెలార్చుమని కాజ్ఞాపింపుమని దేవిని గోరుచున్నాఁడు. అట్లామె యనుగ్రహించునో లేదో! అనుగ్రహింపకున్నఁ దొంటిచందమే. ఇట్టిపద్యములు సెప్పి కవి ననుకొనుట రెండును విడిచినప్పుడే శోభిల్లునని తెలుఁగగు నైయున్నది. ఇట 4, 5 పద్యములు భావార్థసందేహాగర్భితములు ఫారన్మేటరం బలంకారము, రాజధానిసామ్యకల్పన నుత్తరమ్ము యసభ్యము.

41 వ పుట 1 వ పద్యము—ఇందు మూఁడవంశము "లంబునఁగా" దనునది మహాపభూషణము. దోశ్శక్తి "చూపించకుంటినచో నెగ్గని చోట" ఇది యొక మహాద్భుతదర్శనము. చూపించకుంటినచో ననుచోట దంత్యచకారమునకుఁ బలము నెక్కొండు అనునది యాధారభూతము. చదివి యానందింపుఁడు.

42 వ పుట 4 వ పద్యము [illegible] తోసంబు,, తోసంబు=ఇట్లు ప్రయోగించుచున్నారు. ఏ [illegible] ప్రాచీనగ్రంథములలో సైతము గానరాదు. [illegible] సంస్కృత [illegible] తోష మని యున్నట్లు తెలుగు [illegible] ,,తోసము,, శబ్దప్రపంచమునం గానరాదు 6 వ పద్యము—

,,మ. ఇహాసౌఖ్య [illegible] యేతేని దా
స్సహానంసారభరుం [illegible], యీ [illegible] నమూర్తినో
బహుయత్న [illegible] గా [illegible] మోక్షంపున
న్నహానం [illegible] గాంక్షి [illegible] ,,

ఇది [illegible] సంసారభరు లే రైన ఇహం [illegible] (ఏతేని నేని) కనుగొనుట (క [illegible] నే కాంక్షింతురని యన్వయము ,, [illegible],, మోక్షపు యత్న [illegible] పంపులు. ఏ తేని యే [illegible] ము.

45 పుట [illegible] గలదె మత్కవిత్వము,, [illegible] యెట్లో?

5! వ పుట 1 వ పద్యము—,, [illegible] గాదు బ్రాహ్మణులను,, [illegible]. జడవాచకముల కే గాని యు [illegible] వర్ణనములో వ్రాయంగా [illegible] ,, అని వ్రాసినది సాధువే [illegible] వ్రాసె. తిక్కన భారతములో [illegible] నిజమే. అది సంస్కృతశాలవాసము. తిక్కన [illegible] వ్రాసె నని ప్రమాణము లేదు. యతిప్రాసములలో లేదు. ,,మనుజుల విప్రుండు,, అనుచో

,,జనులందు విప్రుండు,, అనికాని ,,నరులందు విప్రుండు,, అనికాని సరిచేయవచ్చును ఇట్లు బహుస్థలములలో నున్న నంగీకరింపవలసిన దియే అట్లు లేదు గావున నిది తప్పని సర్వజనులు నంగీకరించినదియే.

60 పుట 3 వ పద్యము—,,యంబ్రహ్మలు, ఇదంబ్రహ్మలు,, అని బ్రకారము వ్రాసెను. దీనికి ,,చెందుం బారగుండు, పంబెడి,, అని రేఫరహితబవ్రాసినములు నాడె. ఇట్లు సామాన్యకవిప్రయోగము లున్నను శాస్త్రప్రకారము తప్పు కాకపోదు.

61 వ పుట 4 వ పద్యము—,,అన్యత్రకుం బోవఁగా,, అన్యత్ర యనునది సంస్కృతావ్యయము. దానికి విభక్తి చేర్చుట వీరిసంప్రదాయము కాఁబోలు! అవ్యయములను వ్యయము చేయు నేర్పు సామాన్యమా? ఇట్టివాఁడే కింకవిసింహము.

62 వ పుట 1 వ పద్యము—,,నన్ను ముం చెత్తినన్,, ముంచి యెత్తినన్=ముంచెత్తినన్; క్త్వార్థకసంధి క్త్వార్థకమునకు సంధి లే దని వ్యాకరణములు ఘోషించుచున్నవి. ,,మూపెత్తినన్,, మూపెత్తుట యెట్లు? మూపు+ఎత్తినన్=మూపునెత్తినన్ అనఁ దగు.

ఇత్యాదు లెన్నియో దోషము లీపుస్తకమునఁ జూపట్టుచున్నను స్థాలీపులాకన్యాయముగాఁ గొన్నిమాత్రమే మచ్చునకిట్లు చూపఁబడిన వని పాఠకమహాశయు లెఱుంగుదురు గాక యని విన్నవించుచున్నాను.

చెళ్లపిళ్లవారి చెరలాటము

మహానైవేద్యము

నా రచించిన బొబ్బిలిపట్టాభిషేకవిమర్శనమునకు సమాధానమని మహానైవేద్య మనుపేరితో చెళ్ళపిళ్ళవారు కృష్ణాపత్రికలోఁ గొన్నివ్యాసములు ప్రకటించినారు. అందుఁ దెలివిలేనివాఁడని, శబ్దములు తెలియనివాఁడని, వ్యంగ్యప్రధానముగా నన్నుఁ దిరస్కరించుటయె కాక, తాను గురువులకుఁ గూడ గురువు నైతి ననియు నెవరో విమర్శకబుద్ధుఁడు పరాజితుఁడై క్షమాపణ కగ్గ మయ్యె ననియు వ్రాసి తనయహంభావమును వేనోళ్ళతో వెళ్ళఁబొయ్యుకొనుచు నాక దంపుమాట లేవో పది కలయఁ గూర్చి తలయుఁ దోఁకయు నుండని తనయుపన్యాసములవలెఁ బొడిగించి పెద్దపెద్దవ్రాఁతలు "సున్నకు సున్న హళ్ళికి హళ్ళి" యనునట్లు "అబ్బో! యెన్నియధాతలు వేసినాఁడురా" అనుకొనునట్లు సమాధాన మిచ్చితి నని సంతసించుచు ననేకరీతుల వాపోయినాఁడు. ఎట్లుపోయినను నే నం దుదాహరించినవి దురుద్ధరదోషములు. వానిలోఁ గొన్నిఁటికి సామాన్యకవులు వాడినట్టియుఁ బ్రమాణకవులగ్రంథములలోఁ బ్రమాదవశమునఁగాని, సంస్కర్తృదోషమునఁగాని యేకదేశపతితము లైనట్టియు ప్రయోగములు ప్రమాణీకరించినాఁడు. అవిగ్రామ్యకవులకుం గతి యగుచుండును. వీనికవిత్వమంతయు గ్రామ్యభూయిష్ఠము గావున వీనికి నవియే గతియైనవి. ఇట్టివి ప్రమాణీకరించు నని నే నెఱుంగుదును. వీరు సూచించినవి యెవ్వరికినిఁ గ్రొత్తలు కావు. అవి యపప్రయోగములు. వానితోఁ దనగ్రంథ మందలి నల్లమచ్చలను దుడిచివేసికొందు మనుకొనుట కలికుక్కను గంగిగోవును జేయుదు మనుకొనుటగదా. ప్రమాణకవు లెవ్వరు న్న

అపప్రయోగము లను [illegible] కవిసార్వభౌమునకు వీరిసమర్థనము సరి యైనది కాదని తెలియుచున్నది. అయినను సర్వసామాన్యానుబోధక మగునట్లు, అందుచే [illegible] ప్రశంసించు [illegible] మాటికిఁ బదిగాఁ జెప్పిన సమాధానము లన్నియు నెలిఁగిపోవుచున్నవో తెల్లంబు గావించు చున్నవాఁడ [illegible] గ్రహింతురు గాక.

(1) "చేసెన్ [illegible]" అనుపద్యము బొబ్బిలి పట్టాభిషేకములో [illegible]. కృతిపతి పూర్వులవర్ణనము లలో మొదటిది. [illegible] కాదనిన, "సిరియును సంపద" యనునది [illegible], షష్టిపూర్తి ఉదాహరణములో "సిరియు" ననునదియే మొదటఁ జెప్పఁబడినది [illegible] నగుబాట్లుగా టలు వ్రాసి "గ్రంథారంభ మెక్కడను ఏమో తెలిసికొనక పరిశీలన లేనికారణమున [illegible] "గరుత్మంతే" ఇత్యా దు లేవో వ్రాసి [illegible] నన్ను గర్హించె. ఫెదర్ స్టోన్ కాగితము [illegible] ముద్రించినప్రతి నాకు దొరికినది. [illegible] "చేసెన్" అనుపద్యమున్నది. అది ద్వితీయముద్రణములో [illegible] ఇంతియే కాని "చేసెన్" [illegible] నా [illegible] చెప్పలేదు కావున "చేసెన్" అను [illegible] స్పష్టము. ఇఁక నది మొదటిదిగాదని [illegible]. అవిబొబ్బిలి పట్టాభిషేక కృతిపతి [illegible]. అగ్రభాగమునే యుంచవలయును గాని [illegible] గాని చేర్చుట తగదు. కావున "[illegible]" [illegible] సిద్ధాంతము. షష్టిపూర్తి [illegible] మొదట [illegible] చేయుట తప్పు. మార్చినంతమాత్రాన దోషము పోయిన దనుకొనుట తెలివి తక్కువ రాజు న [illegible] లో నది మొదటిది కదా! గ్రంథములో నుండి వానిని తీసివేసి [illegible] ముద్రించినను దోషము దోషము గానే యుండును. [illegible] యొకసారి [illegible] "[illegible]

గా నున్నది. "సున్నకి సున్న హళ్ళికి హళ్ళి,, అనునది సమాధానమునకే యసహ్యించును. ఇది గ్రంథారంభము కాదు. 'సిరి' యనునది గ్రంథారంభ మని కదా సమాధి. అట్లయినచో నదియు దోషదూషితమే. అట సకార మగ్నిబీజమై యాగ్నేయధర్మముం జూపునది యగుచున్నది. అం దాఱవచో "వ" కారము దానికిఁ దోడుపడు చున్నది. గ్రంథకర్త బుద్ధిమంతుఁ డైనచో నిట్లు చెప్పక "ఈసనాతనాచార మిప్పటివారు పాటింపరు" అని నేను వ్రాసినది పురస్కరించుకొని "గ్రామ్యకవుల మగుమేము దీనినిఁ బాటింపము" అని యొక్కముక్క వ్రాసినచోఁ గొంతలోఁ గొంతగా నైన సరిపెట్టుకొన్నట్లగును. అట్లు చేయక యిట్లు చేయుటచేత నీదోషము కవి యంగీకరించె నని లోకము విశ్వసించును. ఇట నవిమృశ్యకారి యెవ్వరో తేటతెల్ల మగుచునే యున్నది. మఱియు నందు నేఁ జూపిన తప్పులు మిక్కిలి శోకనీయావస్థలో నున్నవఁట! పాప మట్టియవస్థ వారికిఁ బట్టినందులకు విచారింపవలసి నదియే. కానీ! యేమిచేయుద మిది తాను దెచ్చిపెట్టుకొన్నదే కదా!

అచ్చుతప్పులు ప్రమాదములు విమర్శింప లేదు. కావున "భూధరణీభర్త" యనునది యచ్చుతప్పని విమర్శింప లేదని యెఱుంగునది. రెండవముద్రణములో "అచ్చులోపాన్నిన్నీ మఱికొన్నిటినిన్నీ సవరించి యున్నాము" అనుటచేత నేను సర్వజ్ఞుఁడ నని వ్రాసికొన్నను, దాను సర్వజ్ఞుఁడు కాఁడనియుఁ "మఱికొన్నిటి" ననుటచేతఁ దనకును దప్పులు రాక మాన వనియు తెలియుచున్నది. "వకపద్యంలో వకచరణంలో మాకు అంగీకారము గాని విశ్రమం పడ్డది" అనెను; "మాకు" ఇది రాయల్ వుయ్ కాబోలు! కాని దాని నేల సవరించి యుండలేదో? అతిశయమా? దానికే బుడబుడక్కలగ్రంథమని ప్రకమాణీకరింతు మనిగదా? 'మొదటిముద్రణాన్నే పట్టుక వ్రేళ్ళాడ తానే

మో?" అనెను. రెండవముద్రణమునం గల దోషములు చూపిన మూండవముద్రణము నందు నట్టే యయిన నాలుగవ ముద్రణ మని చెప్పునే! యప్పుడెట్లు? ఎన్నిముద్రణము లైన నిట్లే యుండును. కుంటివాండెంత నడచినం గుంటి కుంటి గానే యుండును. కానీ యొక్కమాట. వారి మొదటిముద్రణములో దోషము లున్నవని యంగీకరించుచున్నారు గావున దానికి లోకములో వ్యాప్తి గలుగకుండం జేసికొనుట శ్రేయ మని బోధించుచున్నాను. రెండు, మూండుములకు నిట్టిగతియే పట్టిన దానికి నిట్టే నిష్కృతి చేసికో వచ్చును. ఇట్టిచో నే నపహాస్యము పాలైతి నని వ్రాసి పిచ్చితందనాలు త్రొక్కుట పాడి యగునా?

(2) "ఎందయినను మొదటిసృష్టికంటెం దరువాత సృష్టియే చక్కంగా నుండును" అని నేను వ్రాసినది సరి గాదని హేళనముచేసె. చిత్తు వ్రాసి సాపు వ్రాయుదు రన్నది సరి యైన యుదాహరణము కాదా? తనగ్రంథము మొదటిముద్రణములోని దోషములు ద్వితీయముద్రణములో సవరించితిమని వ్రాసెను. అట్లు చేయ నేమిటికి? 'మొదటిదానిలో నేదో కారణముచేతం దప్పులు పడెను.' అని యెవరెవరో చెప్పుటచేతనో తనకే తోంచుటచేతనో కదా ద్వితీయముద్రణమునందు సరి చేయం బడెను! దీనింబట్టి మొదటిసృష్టికన్నం దరువాతసృష్టియే చక్కంగా నుండు ననునది సరి యని తేలుట లేదా? చిత్తు వ్రాయుట సాపు వ్రాయుట నాకుం గల యనుభవ మనెను. నాకే గాదు లోకమంతకు నిదియే యనుభవము. కాదన్న ద్వితీయముద్రణమున సవరింప నేల వచ్చును? "సృష్టి రాద్యేవ ధాతుః" అను కాళిదాసోక్తి కభిప్రాయ మతం డూహించినట్లు కాదు. అది యెన్నవసృష్టియైనను అగ్రగణ్యతం గాంచినదనుట కట్లు ప్రయోగింపం బడెను. సుందరవస్తువులలో నద్ది మొదటి దని తెలియందగు. ఈవానివ్రాంత గొంకతప్పును.

సవరింపఁ బోయి వేయితప్పులను జేసినట్లు పరిణమించుచున్నది. "కాళిదాసాది కవులకైనఁ గలవు తప్పులు" అనుటంజేసి తానును లోకముతోఁ బాఁటివాఁడనే యని తెలివి తెచ్చుకొని "ఇవి నాతప్పులే" అని యంగీకరించుట మంచిది. అట్లు కాక యిట్లు వ్రాసిన లోకము హీహీ!! యనక మానదు. "తాము వ్రాసినదిన్నీ అనుభూతమే. నేనువ్రాసినదిన్నీ అనుభూతమే కాబట్టి ఉభయాన్నీ స్వీకరించవలసి యుండఁగా,, అని వ్రాసెను. వాని దనుభూతము కాదు. మొదటి దెప్పటును జిత్తే. తరువాతిదే సాపు. ప్రపంచముపై కొంక్కుమాఱు కన్నెత్తి చూచినం దెలియును. వస్తునిర్మాణాదికము, పరిపాలనాదికము; నాగరకతాది ధర్మములును సాక్ష్య మిచ్చును. గద్దరించిన లాభము లేదు వ్యంగ్యముగాఁ దిట్టుటయును దగదు. ఇతరులును దిట్ట నేర్పు గలదని తెలియవలయు. తాటియాకులచప్పుళ్ళకుఁ గుందేళ్లు చెదరవు. నే నింతవాఁడ నని విఱ్ఱవీఁగుట వేసికినిం దగదు.

(3) "దగ్గరనున్న భర్తనిది" అను పద్యములో భర్తృశబ్దమునకు రాజనునర్థములే దని నేను వ్రాసితి ననుకొనుట తెలివి లేకయే. "భృఞ్ ధాతువునకు భరణార్థ మున్నను భర్తయనుపదము పెనిమిటికే రూఢ మగుచున్నది" అని యంటిని. ఒకరాజుగారు తమ్ముఁబాలించునట్టిఁడు చూపట్టు వతని నితఁడు నాభర్త యని స్త్రీ కాని పురుషుఁడు కాని యనునా? వారిమతములో నన వచ్చునేమో? ఆపద్యములో గవి యవివేక మెట్లు తేలుచున్నదో లోకమునకుం దెలియదా? సిగ్గుపడి__చ్చినవానివలెఁ బడియుండక యిట్టినో రెత్తవచ్చుట యేమో? అందు నేఁ జూపిన మహాదోష మంతయుం గప్పిపుచ్చి సమాధాన మిచ్చినట్లు నటించుచు "భర్తృశబ్దమునకు రా జర్థము లే దనియె నఘుంటు చూచుకో వలసింది" అనుట యెట్టిదో తెలియదు శ్రీగన్నవరపు సుబ్బరామయ్యగారు నన్ను నిరాకరించిరో వాని నిరాకరించిరో వ్యాసము చదివినవారికిఁ దెలియకపోదు. లేదా సుబ్బరామయ్యగారినే మీ

యథార్థాభిప్రాయము తెలుపుఁ డని కోరిన వారే చెప్పుదురు.

(4) "బలవశులు—గ్రామ్యోక్తి. బలవంతు లనఁదగుఁ" అని శతఘ్నిలోనిది నే వ్రాసితిని. దీనికి సమాధానము "కొబ్బరిచెట్టెందుల కెక్కితి వన దూడగడ్డికి" అని చెప్పినట్లే యున్నది. బలవశులు, బలవంతులు రెండును సంస్కృతపదములే యని యందఱకును దెలియును. చెప్పనక్కఱలేదు. "రూపభేదమేకాని యర్థభేద మంతగా లేదనిన్నీ, తాత్పర్యంలో అసలే లేదనిన్నీ" సమాధాన మిడుచున్నారు. "అంతగా లేదు" అనుటచేతనే యర్థములోఁ గొంతభేదమున్న దని స్పష్టపడుట లేదా! ఇఁకఁ దాత్పర్యములో నంతయు భేదమే. బలవంతుఁడు=బలముకలవాఁడు; బలవశుఁడు=బలమునకు వశమైనవాఁడు; అనఁగా బలశూన్యుఁ డని తేలుచున్నది. ఇందులకుఁ గవి ప్రమాణీకరించిన పరవశశబ్దమే సాక్ష్యమిచ్చుచున్నది. పరవశుఁడు=పరులకు వశ మయినవాఁడు, దేహ మెఱుంగని వాఁడు; ఇట్టియర్థమే బలవశశబ్దమందును, వచ్చుననుట నిశ్చయము. ఇటఁ గవిమతములో బలవంతుఁ డనియే కావున "బలవశి" అను వ్యావహారికపదము గ్రహించె ననుటలో సందేహింప నక్కఱ లేదు కావున నది గ్రామ్యోక్తి యని చెప్పితిని. చెప్పుచుంటిని. దాని కేగురవయ్యగుడ్డిపద్యమైనఁ బ్రమాణీకరించి తప్పు కా దని చెప్పుకొనుట యొప్పునేమొ?

(5) "మధ్యమధ్య, మువర్ణములేక ప్రయోగములు మృగ్యములు" అని నేను వ్రాసితిని. "మృగ్యము లనడంలోనే వెదకితే ప్రయోగాలు దొరుకుతాయనే మాట స్ఫురిస్తూవుంది. వెదకడమూ అయింది. దొరకడమూ అయింది" అని సమాధానము. వెదకితి మనుట చేతనే ప్రయోగబాహుళ్యము లేదనియు, వెదుకగా వెదుకగా నెక్కడనో యేపుచ్చుపుస్తకములోనో దొరికె ననియు దేలుచున్నది. ఆ, దొరికినది. అపప్రయోగము; వేంకటరామశాస్త్రిగారు వ్రాసినను, నేను

వ్రాసినను, బ్రహ్మదేవుని పెద్దకొడుకు వ్రాసినను దప్పే. ముమ్మాటికిని దప్పే. "మధ్యమధ్య" యనఁ గూడదనుట శిలాక్షర లిఖితమే.

(6) అందున--సప్తమీప్రత్యయ మగు అంపుపై నకారము తప్పు. అనునావిమర్శనముపై, గొన్నిపాదుప్రయోగములు చూపి "హైసరబజ్జా" అనుకొనుచుండఁ బోలును మనగ్రామ్యకవి! అవి యన్నియు సంస్కృతీకలయపప్రయోగములు. "సీ.........చప లత్వే ముడిగి ఖాద్రిపదంబునందున జప మొనర్చితి" అదు + అ=అందున; ఖాద్రిపదమునందే యనునిశ్చయార్థమున వచ్చినది కాని, సప్తమీప్రత్యయముపై సప్తమ్యర్థమున వచ్చినది కాదు. "శా. తల్లీనిన్ను దలంచి" యనుపద్యములో "నుల్లంబందుననిల్చి" అనునదియుఁ బైదానివంటిదే. ఈకవి ప్రయోగము లిట్టివి కావు. సప్తమిమీఁదనే మఱియు సప్తమిగా వచ్చినవే. "జతుగృహమ్మందునఁ జావకుండ" ఇట్లు వీరు చూచినప్రతిలో నున్నదేమో? నేను జూచినప్రతిలో "జతుగృహంబునయందుఁ జావకుండ" అని యున్నది. ఇత్యాది సంస్కృతర్భాదోషములు పట్టుకొని మనగ్రామ్యకవులు ప్రాకులాడుచున్నారు. ఇవి యస్మదాదులకుఁ దెలియునిప్రయోగములు కావు.

(7) అందుకు-ఇందుకు-తప్పులు కావని చెప్పుటకు వసుచరిత్రము "మ..........ఇందుకు సుదృగ్జాలంబు రాఁ జెల్లునే" అని యున్నదఁట! దీనిం గూర్చి చర్చింతము. ఇందుకు=ఈప్రదేశమునకు, ఈకార్యమునకు; అని సాధారణార్థము. ఇట్టివిరభిప్రాయమైనపదము చు రామరాజభూషణుఁ డెప్పుడుం బ్రయోగింపఁడు. వసుచరిత్రలో సార్థకము గానిపద మొక్కటియు నుండదు. ఇట "ఈడకు" అని ప్రయోగించె ననుట సమంజసము. ఈడ, ఆడ, శబ్దములు నీచప్రదేశమును దెలుపునవి. అది పంచమహాపాతకులుండెడునది. దుష్టస్థానము గావున 'ఈడకు' అని వ్రాసె నని మనము సులభముగా సంస్కరించుకొ

నవచ్చును. ఎందుకు అని సుప్తార్థప్రకాశికాకారుఁడు వ్రాసెనఁట ! నాగ్రంథములలో "పన్నుకు నిజాముకు" అని యున్నదఁట ! ఎందు న్నదో ? ఉండుఁ గాక. నావ్రాఁతలలో నున్నను బ్రహ్మదేవుని వ్రాఁత లలో నున్నను దప్పే. కింకవులలెక్క యేమి ? ఎవ్వరైనను జచ్చినట్లు దిద్దుకో వలసినదే.

(8) "చేతురు, కోతురు" ఇవి దోషములని చెరలాటము మొదటిభాగమున వ్రాసితిని. దోషము లే దని గ్రంథకర్త గట్టిగా జెప్పుచున్నాఁడు "చేతురు కోతు రిత్యాదులు అసాధువు" లని బాల వ్యాకరణములో సూరిగారు వ్రాసిరి. ఆవ్రాఁత కైతగాఁడు ప్రమా ద మనియె. అది యెన్నటికిని ప్రమాదము కాదు. బహుగ్రంథములు పరిశోధించియే సూరి వ్రాసెను. భారతాదులలో సూరి కట్టిప్రయో గము కానిపింపలేదు. ఇప్పుడు వీనికిఁ గనిపించునవి సంస్కర్తలు దిద్ది పాడుచేసినరూపములు. మనము చేతఁ గాక తప్పులు చేసి ఆతప్పులు గ్రంథకర్తలు చేసి రని వారిపై దోష మారోపించుట మహాపాత కము. "సుప్తార్థప్రకాశికలో కవిబ్రహ్మగారి ప్రయోగాలనే చూడ కుండా అసాధువు లనడం ప్రమాదం కాక మరేంటి?" అనె నీగ్రామ్య కవి, బాలవ్యా. క్రి. ప. సూ 108 "చువర్ణంబుతోడ దుగ్ధకారంబు త కారంబగు" దీనిచే నిలుచు, నిలుతురు; అగును. ఇట్లు యువర్ణాంత ధాతువులకుఁ గాదు. చేతురు కోతు రిత్యాదు లసాధువులని చెప్పఁబడు చున్నది. అనిబాలవ్యాకరణము. దానికి వ్యాఖ్యానమైన సుప్తార్థప్రకాశికలో క॥ వేంకటరామశాస్త్రిగారు—"చేయునకును, గోయునకును చుకు రాఁగా చేయుదురు కోయుదురు అనురూపంబులలో—చువర్ణంబు లేపింం జేసి యీసూత్రమునఁ దకారము రాదు. 'చేతురు' ఇత్యాది తకార ఘటితరూపంబులు కవిత్రయేతరకృతులందుఁ గొన్నిటం గానిపించెడిం గాని అవి యార్యస్వీకార్యంబులు గానందున నుదాహార్యంబులు గా

పమ్యో" అనివ్రాసి కవిబ్రహ్మకవిత్వములో నీక్రిందిపద్య మొక్కటి కానిపించుచున్న దః—

"మ. బలియుం డాసాంబగుండు భావభవదర్పభ్రాంతుఁడై వచ్చి ని
శ్చలసర్వాంగత నున్న న న్నరసి నీచందంబు గాకున్న నా
కులతం బొందెదునప్డు మంటపము సంక్షోభింపఁగాఁ జేతుఁ గ
ట్టలుకం బెబ్బులిఁ గోల వ్రేసినటు లుగ్రాకార మేపారఁగన్"

అని యుదాహరించినమాట నిజమే. ఇట్లు శాస్త్రిగారు చూచిన పుస్తకములో నున్నదేమో ? వారిమతము మున్నే చెప్పి యిది యెట్టిప్రయోగమో యని చర్చ చేయక యూరక దీని వ్రాసి వదలినారు. ఇట్టిచో దీనిం బ్రమాణీకరించుట మనకై తగానియజ్ఞానవిలసిత మనక తప్పదు. తిక్కనప్రయోగించె ననునది సంస్కర్తలదోషము గాని తిక్కనదోషము గాదు. నేను చూచినతాళపత్రగ్రంథములలో నిట్లు లేదు. "సంక్షోభింపఁగా లేతు" అని యొకదానిలోను "సంక్షోభింపగాఁ నేతు" అని మఱియొకదానిలోను ఉన్నది. ఇదిగాక 1914 సం॥రమున ముద్రిత మైనవావిళ్ళవారిప్రతిలో 62 వ పుటలో "సంక్షోభింపఁగా నేతు" అనియే యున్నది. సంక్షోభింపఁగాఁ జేయుదు ననుటకంటె సంక్షోభించునట్లు బెబ్బులిఁ గోలవేసినటు లుగ్రాకార మేపార నేతు=అతిశయింతు; విజృంభింతు; నని చెప్పుటయే సమన్వయము. చేతునన్నది సమన్వయము కాదు. ఇట్లే భారతాదిగ్రంథములలోఁ బెలువితక్కువవారు కొన్ని సంస్కారములు చేసినారు. "నేఁను విదప దగియెద" అని వ్రాసస్థానమున నున్నది గావున నేను శబ్దము కళ యని వాదించిరి. తుద కొప్పు డొకశుద్ధప్రతిలో "నేఁను వెనుక దిగియెద" అని కానిపించుటఁజేసి దుర్వాదము లడుగంటినవి. కర్ణునిజన్మము సద్యస్సూల మని యుద్యోగపర్వములో నుండఁగా నారణ్య

పర్వములో "శ్లో॥ శుక్లే దశోత్తరే వర్షే" అని యుండుటం జేసియట "కుంతిపదిమాసములు నీరుమోసి కర్ణుం గనినది" అని సంస్కరించిరి. ఇత్యాది సంస్కర్తృదోషములు కవుల గర్హింపఁ జేయుటే కాక లోకమును బాధించుచున్నవి. ఇత్యాదు లీకవి "భారతాన్నుంచే యిచ్చి పాశుపతంలో చర్చించి వున్నాను" అని వ్రాసె నవియన్నియు నిశ్లేభగ్నములు కాఁ గలవని వెఱింగికొనుంగాక. కూచిమంచితిమ్మకవి "మ॥ తనరారన్ నుతిసేతుసేతుహిమవత్,, అని తనగ్రంథములో వ్రాసికొనెనట; అతఁడు ,,నుతిసేతు,, ననెనో ,,నుతియింతు,, ననెనో యెవ్వని కెఱుక? అనుప్రాస మతని నంతగా బాధింపదు. ఇది కంఠపట్టుకొనునది—ంఠము పట్టుపట్టుకొనునదియుఁ గాదు. తిమ్మకవి వ్రాసిన వ్రాయుఁగాక. అది మనకు విశ్వాసపాత్రము గాదు. అతఁ డొకవ్యాకరము వ్రాసి అం దెన్నో తప్పు లుదాహరించినాఁడు. ద్రుతముమీఁద నచ్చు సంధింపఁబడిన దుస్సంధి యని వ్యాకరణము లెల్ల ఘోషించుచుండ దుస్సంధి కా దిది చెల్లునని భారతాదులనుండి పైనుదాహరించి నట్టి తప్పుప్రయోగములు చూపినాఁడు. ,,మ॥.........చోట్లంబలెన్నురుశోభావిభవాకరంబు లగుచున్ రోమాంకుర స్థానముల్,, ఇత్యాదులు. ఈపద్యములో 4 వ చరణమున దుస్సంధిదోషమే కాక యతిస్థానమున నుండునకారముతో నంఖండమో గిఖండమో! యతియుం దప్పినది. ,,చోట్లంబలె న్నురుశోభా,, అని కవియే వ్రాసినాఁ డని వానినెత్తిపై నీదోషము పెట్టుటకంటె ,,చోట్లంబలెన్ గురుశోభా,, అని వ్రాసె నని మనము సవరించుకొన్నచో దుస్సంధిదోషము దుర్యతిదోషముం గూడఁ దొలఁగిపోయి పద్యము శుద్ధస్ఫటికసంకాశ మగుచున్నది కదా! ఇటులే యాయావిషయముల గ్రామ్యకవు లిచ్చిన ప్రయోగము లన్నియు. వీనిం బట్టుకొని తమపాడుకవిత్వమును సవరించుకోఁబోవుట పరిహాసపాత్ర మగుటకే యని ముమ్మాటికిం జెప్పుచున్నాను.

(9) "అందచందములు—ఇదితప్పు" అంటిని. ఇప్పటికిని దప్పే. ఒప్పనుటయుం దప్పు. "ఆచ్ఛికంబుతోడ స్త్రీసమంబు ప్రాయికంబుగా ద్వంద్వం బగు" అన్నదమ్ములు, తల్లిదండ్రులు, ఊరువల్లెలు, ఆలుమగలు; మగఁడును బిడ్డలును; పల్లమును గళ్ళెయును, ఇత్యాదులు సమసింప వని యీ నియమంబున నెఱుంగునది. ఇట్లుండ "ప్రౌఢవ్యాకరణము చూస్తే తెలుస్తుంది" అనిరి. ప్రౌఢవ్యాకరణమిప్పుడు చూడ నక్కఱ లేదు. చూచి నిరసించినదియే. ప్రౌఢవ్యాకరణ మొక లక్షణగ్రంథ మని దాని నాధారము చేసికొనుట కంటె నారచించిన గారిమ్మవ్యాకరణ మాధారము చేసికొనుట మంచిది. "బాలవ్యాకరణవ్యాఖ్యాన మగుగుప్తార్థప్రకాశిక చూచినా తెలుస్తుంది" ఆవ్యాఖ్యానములో నే మన్నారంటె "తెలుంగులో నిద్వంద్వసమానము తఱచు స్త్రీసమంబై ప్రథమైకవచనము లోపించుపదమై ఉండవలెను.... ......" అని కొంత వ్రాసి "అందచందములు" అని వుదాహరించారు. అనియు, "ఆక్షేపించేటప్పుడు వోపికపెట్టి గ్రంథాలు తిరగేసి చూడాలి" అనిరి నేను సల్లక్షణగ్రంథములు చూచియే సల్లక్ష్యములు చూచియే "యిదితప్పు" అని వ్రాసితిని. గుప్తార్థప్రకాశికలో "స్త్రీసమపదమై" యని సూత్రార్థమే యనుసరించిరి. సమాదేశము లేక కొన్నిద్వంద్వము లున్న వని యేవో కొన్ని ప్రయోగము లిచ్చిరి. అప్పచెల్లెండ్రు, కండతుండెములు మొదలగునవి "క॥........ అనఁ గశ్యపుభార్య లిరువు రప్పచెల్లెం డ్రనిమిషుల నసురగణముం గనిరి" అని యుదాహరించి అన్నాదమ్ములు, తల్లిదండ్రులు మున్నగునవి యాంధ్రంబునం గానఁ బడుచున్న వని వ్రాసిరి. అట్లగుటకుం గల సూత్రముం జూపలేదు. "ఇరువు రప్పయుఁ జెల్లెల్ అనిమిషుల" అని కాని మఱియొకవిధముగాఁ గాని యుండ వచ్చు నిట్లే "అన్నాదమ్ములు, తల్లిదండ్రి" లని యెఱుంగునది. ఇట్లువ్రాసిన శాస్త్రిగారే సమాసప్రకరణములో "ద్వంద్వంబులోని పూర్వపదంబు స్త్రీసమాసంబు గావలె నన్న నియమంబుచేత (మగఁడును బిడ్డలును, ఇత్యాదు

లందలిపూర్వపదంబునకుఁ బ్రిథమైకవచనంబు లేనియందున నిట్టిశబ్దం బుతో ద్వంద్వంబు ఘటియింపనేరదు.........వ్యస్తంబుగానే ప్రయోగింప వలయును,, అని వ్రాసిరి. దీనివలన ,,అందచందములు,, అని సామాన్యకవులగ్రంథములలోఁ గానిపించు నది తప్పని తెలియుచున్నది. దీనికి మహాకవులప్రయోగములు మృగ్యములు కావున నిది తప్పని చెప్పితిని. కా దనినచో ,,వాఁడూవీడూ, పిల్లాజెల్లా,, అనియు (గుజ్జము గాడిద) గుజ్జగాడిదలు; మంచకుంచములు మంచాకుంచకులు, నిప్పులు,, ఇత్యాదులు ప్రయోగించుకో వచ్చును. ఎవనికిఁ గావలయును. ,,వస్తాడు, పోతాడు, చూస్తూ చేస్తూ,, ఇత్యాదులకు శ్రీనాథునిచాటువు ,,దస్త్రాలున్ మసిబుడ్లులున్...... ..వస్తా చూస్తిమి రోస్తిమి,, ఇత్యాదు లున్నవి గావున తనకవిత్వమున కలంకారముగా గ్రహించుకొనుటయే మంచిది. అప్పుడు నే నింతవాఁడ నంతవాఁడ నని విఱ్ఱవీగ వచ్చును. తనరాత బండ్లమీఁదఁ దోల వచ్చును.

(10) ,,రాజితప్రేమ—ఇత్యాదు లెన్నో సంయుక్తపూర్వము గురువు కాకుండఁ దేచ్చినేసిన తప్పులు కుప్పలు,, అని నాయాక్షేపణమే ,,సంయుక్తపూర్వము గురునయి తీరే మాట సత్యమే కాని రేఫసంయుక్తపూర్వ మైతే గురుత్వం వైకల్పికం అన్నది ప్రీపీకొన్నిలు తీర్పు,, అని ఈకవి చెప్పుచున్నాడు ,,సంయుక్తపూర్వము గురువయి తీరేమాట సత్యమే,, ఈవాక్యము వలననే అట్టిదానికి గురుత్వసిద్ధి ప్రీవీకౌన్సిలుతీర్పే యగుచున్నది. రేఫసంయుక్తమైతే గురుత్వం వైకల్పికం,, అనునది ప్రీవీకౌన్సిలు తీర్పుకాదు. వృత్తరత్నాకరములో నుండనిండు, మృచ్ఛకటికలో నుండనిండు, మఱియెందునే నుండ నిండు. అవి క్వాచిత్కప్రయోగములు. ప్రమాణములు కావు. తిమ్మకవి తన సర్వలక్షణసార సంగ్రహములో రేఫసంయుక్తము క్వాచిత్కముగా నుండు నని కొన్నిప్రయోగము లిచ్చినాడు. అవి యన్నియుఁ దప్పుప్రయోగమ్ములే ,,భారతంలో నన్నయగారివి చాలా వున్నాయి,, అ

సను. వానిని ప్రదర్శింప లేదు. తిమ్మకవి తనలక్షణసారములో శ్లో॥ కస్మాజ్జీవసి హేనఖే విషక్రిమిన్యాయేన జీవామ్యహమ్,, అని సంయుక్తపూర్వము గురువుగామికి ప్రయోగ మిచ్చిరి. క్రిమి=పురువు; కృమి=పురుగు; ఇట ,,విషకృమిన్యాయేన,, అని కవిప్రయోగించె నని మన మనుకొనుట సమంజసము. ఇక భారతమునుండి ,,చం॥ కృప కృతవర్మలం గడిమి గిట్టి శిఖండిప్రభద్రకుల్ మహాగ్రిపువడి,, ఇట ,,శిఖండిప్రభద్రకుల్,, అనునది సమస్తపదము కాదు. శిఖండి, ప్రభద్రకుల్ అనినం బైదోషము లేదు. ఇది సిద్ధసమాస మనక తత్సమ సమాస మనుచో సమస్తపద మైనను బైదోషము లేదు. మఱియు ,,అనవుడు ని ట్లను విదురుండక్కట ధర్మసుతుండు బాంధవుం డును చెలికాడునుం దగుభటుండును బ్రెగ్గడయుం గురుండుగాడె నరవరేణ్యా! ధర్మప్రకటీకృతచిత్తుండు శాంతమూర్తి,, ఇట ,,ధర్మప్రకటీకృత యనునది లేఖకదోషము 1914 సం॥రములో వావిళ్ళవారు ముద్రించిన భారతములో ,,నృపవరేణ్య! నీకుం బ్రకటీకృతసత్త్వుండు శాంతమూర్తి అని యున్నది. ఇది విదురుండు ధృతరాష్ట్రునితోం జెప్పినది సర్వలక్షణసారములోని పద్యములో బాంధవుండు, భటుండు, ప్రెగ్గడ అనునవి యెవ్వనికో చెప్ప లేదు. ఇట ,నీకు, అనుట మిక్కిలి సమంజస మని తెలియుచున్నది. అట్లయినచో పైదోషము లేదుగదా! మఱియు కాశీఖండములో ,,సీ॥ సంధ్యాభివందనశ్రద్ధ యుజ్జనసేయు గీతవాద్యవినోదక్రియలం దగుట,, ఇట ,,గీతవాద్య వినోదకేళిం దగులు,, అని నాబాల్యపాఠము గ్రంథములో నెట్లుదోయని యిపుడుచూడఁగా. 1916 సం॥లో ముద్రించిన వావిళ్ళవారిప్రతిలో వినోదకేళి యని యున్నది. ఇప్పుడేమిచెప్పనో? శ్రీనాథకవిసార్వభౌముని పద్యమని మనకవి—,,సీ॥ చంద్రశేఖరక్రియాశక్తి రాయలయొద్దం బాదుకొల్పితి సార్వభౌమబిరుదము,, ఇందుం జంద్రశేఖర క్రియాశక్తి యను చోట ,,రా కొ——మిస్త్రీ రూ,, అను సూత్రము ప్రయోగించుకొని

,,చంద్రశేఖరుక్రియాశక్తి,, అని సంస్కృతకాలచంపలు వ్రాయించి సవరించుకొనుట మంచిది. మనకవియుఁ దిమ్మకవియు నుదాహరించిన ప్రయోగము లిట్లయినవి. ,,మాగ్రామ్యకవిత్వములో రేఫసంయుక్తమే కాదు. ఏసంయుక్తపూర్వమును గురువు కానక్కరలేదు' అని తలంచినయెడల ,,చ,, ,,ధరణీంద్ర మెక్క,, ,,చ॥ కంధ్రముల తెక్కలక్క,, చ॥ జల్ + రమణ=జల్రమణ, కట్ర ,,భుజంగ్వయము,, గురుస్థానము, నివృత్తము, మత్స్యములు అస్తవ్యస్తములు, ఇత్యాదిసంయుక్తపూర్వములు లఘువులు చేసి తమకవిత్వము నలంకరింపఁ జేసికొన వచ్చును. ఎవరికిఁ గావలయును? ,,మేమే సర్వోత్కృష్టులము మాకవిత్వమే కవిత్వము,, అనుటచేత ఇత్యాది యసంగతప్రయోగము లున్న వని తెలియఁ జెప్పవలసివచ్చినది లేకున్న నెవరి కేమి యవసరము?

(11) "ఒకరా, ఇద్దరా, నిత్యైకవచనాంతము గాన ఒకండా యనఁ దగు" అని వసరణను ప్రతిపాదిస్తారు,, అ నెను. ఇవి యును, పినాశి, బలవశులు, లోసగు శబ్దములు నావిమర్శనములో. బ్రతిపాదించినవి కావు. శతఘ్నిలో నిట్లున్న వని చెర్లాటము మొదటిభాగము నఁ దప్పులజాబితాలోఁ జూపితిని. అట్లయిన నీ వుదాహరించితివే తప్పులనియే కదా! అందురేని—తప్పు లనుటకు సందేహము లేదు. పెద్ద తప్పు. చిన్నతప్పు. అని చెప్పుదును. దీనికి వారి పాశుపతములో బోతె డున్నాయఁట! బోతె డుండనిండు బొక్కె డుండనిండు. దానివిషయమై నాకుఁ జర్చింప నవసరము లేదు. "అబ్బో యెన్నిప్రయోగాలు చూపిస సమాధాన మిచ్చినాడురా" అని పామరు లనుకొనుటకు నిట్లు వీరు పెక్కులు (దిక్కుమాలినన్ని) వ్రాసికొనవచ్చును. మఱియు నీ రంగడు లోది పింగడిలో బెట్టునట్లు దీనిలోని దొకపదము, దానిలోనిదొకపదము, నే నన్నదొకపదము, పైవారన్న దొకపదము వ్రాసి కలగాపులగము చేసి సమాధానము లని యేవో కొన్ని పూకలూకాయిమాటలు వ్రాసి తన యతిశయముం జూపికొనుచున్నాఁడు అని మాత్రము చెప్పక మానను.

12 "చంపీచంపనిరీతి—నింద్యగ్రామ్యము" అని నేను నావిమర్శనములో వ్రాయలేదు. (ఇది శతఘ్నిలోని మహాగోళము) కాని విశ్రామ చెళ్ళపిళ్ళలో—తిట్టీతిట్టక, కొట్టీకొట్టక, చంపీచంపక, ఇత్యాదులు వీరికవిత్వమున కలంకారములు. అని వ్రాసితిని. ఇది తప్పక ముమ్మాటికీ నింద్యగ్రామ్యమే. భారతమహాకవి ప్రయోగము కాదు. గిరతమహాకవి అజ్ఞానమును స్వీకరించినది. ఇది శుద్ధప్రయోగ మను కొనుట తగదు. దీని నెవ్వరో తొల్లి సమ్మరించినారంట! అదిశుద్ధతెలివి తక్కువయని వీరు సిద్ధాంతము చేసినారంట! వీ రెవరు సిద్ధాంతము చేయుటకు? కవిబ్రహ్మ దను "నమ్మీనమ్మక" శ్రీనాథుండను "వినీవినక,, ధూర్జటిదను "రోసీరోయక" ఇత్యాదు లమ్మహాకవులు ప్రయోగించునవి కావు అవియే సరియైనప్రయోగము లైనచో పెక్కుస్థలములలో వాడియే యుందురు. ఇవి శుద్ధతెలివితక్కువ నెఱ్ఱి వెంగలి నెంబరవిత్తు చిత్తు కూళలు సమ్మరించిన యపప్రయోగములు ఈ గ్రామ్యకవి వ్రాసిన "చంపీచంపని," యనునది "శుద్ధతప్పు" తప్పు స్వరయును. "ఉడికీ యుడకక" యనునది యపప్రయోగ మని నే ననినట్లు వ్రాయుట ప్రతారణము లోకముచే నన్నుం బరిహసింపం జేయుటకుం జేసినమోసము. నేనీవిమర్శనములో "ఏదో తోచినట్లెల్లా గిల్లు నెట్టితి" ననుట విమర్శనజ్ఞానము లేకయే వేచు పెట్టినవి తోచినట్లు వ్రాసినట్లు కావు. తూరుపుపెద్దులకు వేయుంట్టికరుకోలవాతలే. అగితలు పెట్టుట కర్థము కనుపడలే దంట! "వాతలు వేయుట రోగనివృత్తికే" అని యూహముచేసికో వచ్చును.

13 "కళ్ళు" ఇది తప్పులజాబితాలో వ్రాసితిని. సమాధానములో శ్రవణానందములో నాకళ్ళ యెదుట,, అని యనుకరణముం జేసితిమి. అని వ్రాయుటచేత కళ్లుశబ్దము తప్పు కాని యనుకరణము చేసితిమి కావున నిటుందప్పు కాకపోయిన దనుచున్నారు. అట్లయిన నంగీకారమే ఇట్లు వ్రాసి స్వవచనవ్యాఘాతముగా "కళ్ళు,, అని

వ్రాయడం తప్పంటారే లోకంల్లో నాకళ్ళయెదుట అంటారే కాని నా కన్నులెదుట అని యనరుకదా! దాన్ని అనుసరించడ మని తెలుసుకోక పోతే మెల్లాగ,, అని వ్రాసినాఁడు. దీని బట్టి యనుకరణము లేక యీకవిరాముఁడు "కళ్లు,, అని ప్రయోగించు నని స్పష్టపడుచున్నది. లోకమున వాడుకలో నున్నపదము లన్నియు గ్రంథములలో వాడుకొని వచ్చు ననియే మన గ్రామ్యకవి యభిప్రాయము కదా? "ఎల్లెద్దు, యెంకయ్య, వొస్తాడు, పోతాడు, పొయ్యేటివోడు, ఇత్యాదు లెన్నియో కలవు. అవి కూడ వీరికవిత్వములోఁ జేర్చుకొని "నే నింతోణ్ణని,, గంతులు వేయ వచ్చును. ఇట నప్రస్తుతముగా నూఁకదంపు వ్రాఁత కొంత వ్రాసెద కవికి లోకజ్ఞాన మనఁగా వాడుకలో నున్నవన్నియు గ్రహించుట యఁట! నాకు నిదానించుట లేదఁట! క్రిందఁబడినను మీఁదఁ బడితిననునట్లు చెప్పుకొనుట ప్రయోజనకారి గాదు. దేశ మున్నది. పండితు లున్నారు. ఆభరణపుగాండ్లకుఁ గాని, యభరణా పుగాండ్లకుఁ గాని, అట్టివిని ప్రయోగమునకు సమాధానము నేను చెప్పనక్కఱలేదు. ఆచార్యులుగారే చెప్పఁగల రని చెప్పుచున్నాను. ఆభరణపుగాండ్లని యున్నను, "అర్ధాన్నము పుట్టమృత్తికయే'' చాలు. చాలు. సమాధానము!!

14 "కొమిరెలు''—కూఁతుల కర్థము లేదు. ఉన్న దనుట యజ్ఞానవిలసితము. "దీన్ని కూడా ముద్రాప్రమాణముక్రిందే జమకట్టుకో మంటారా?'' అని వ్రాసెను. అట్లన్నను తనతప్పులు తడకకవిత్వముక్రింద జమకట్టుకో వలయు నని చెప్పుదును. పెద్దలును జెప్పుదురు. "చ॥ కొమిరె మనోవ్యథం గురిచి క్రుచ్చి కవుంగిటఁ జేర్చి తల్లి ను, క్రిమతి'' అని వసుచరిత్రములో నున్న దనియు, దానికిఁ గూఁతుఁ రని యర్థము చెప్పుకొనక తప్ప దనియుఁ అందులకుఁ దల్లి పదము బోధక మనియు, వ్యాఖ్యాత స్పష్టముగా "కూఁతు రనియే వ్రాసియున్నాఁ డనియుఁ పరిశీలనలేక నేను వ్రాసితి ననియు, శబ్దరత్నాకరము కూఁతు

రని వ్రాయకున్న నిది తగు ననియు, అది యేశబ్దములో నుండి పుట్టె నదియో తెలిసికో వలసిన దనియు, కుమారశబ్దమునుండి కొమరుఁడు పుట్టునట్లు కుమారీశబ్దమునుండి యిది పుట్టిన దనియు, నాబుద్ధి శాస్త్రచర్చయందుఁ గాని లక్ష్యప్రపంచముమీఁదఁ గాని ప్రసరింప దనియు, మఱి యేమేమో తెగవ్రాసినాఁడు. నేను బరిశీలింపక వ్రాసితినో? పరిశీలించి వ్రాసితినో? విజ్ఞులకుం దెలియకుండునా? కుమారశబ్దమునుండి కొమరుఁడు, కొమారుఁడు, అని పుట్టెను. కుమారీశబ్దమునుండి కొమరిత, కొమారిత, కొమారి, కొమార్త అని పుట్టెను. కాని "కొమిరె" అని పుట్టలే దని ముమ్మాటికిం జెప్పుచున్నాను. కుమారీశబ్దమునుండి కొమిరె పుట్టినదనుట శాస్త్రజ్ఞానము లేకయే యనియుఁ జెప్పుచున్నాను.

"కొమిరె" వై. వి. యౌవనము గలస్త్రీ; "కొమిరెలు వేరె నీకుఁ బదికోటులు. ఉ. రా. ఆ. 4 అని శబ్దరత్నాకరములో వ్రాయఁబడియున్నది. ఇట యౌవనము గలస్త్రీ లని చెప్పుదురో? కూఁతులని చెప్పుదురో! యౌవనముగలస్త్రీ లనియే చెప్పవలయునుగదా? ఇప్పుడు ముద్రితములై యున్న యెల్లనిఘంటువులు నిట్లే కొమిరె నా యౌవనముగలస్త్రీ యనియే చెప్పుచున్నవి. కూఁతునకుఁ "గొమిరె" యని యేకవియుం బ్రయోగింప లేదు. "సుమతి నవమాసములు మోసి కొమిరెఁ గాంచె" ఇట్లేకవిగ్రంథమందును లేదు. ఇట్లున్న నించుక విచారింపఁ దగి యుండును. వసుచరిత్రములో—కొమిరె యున్నది. దానికిఁ గూఁతు రర్థమని పీరు చెప్పుచున్నారు. వ్యాఖ్యానకారుఁడు ను వ్రాసె నని గద్దరించుచున్నారు. వ్యాఖ్యానకారుఁడు ప్రమాద పడి వ్రాసినను, ఆయర్థము సరికాదు. "కొమిరె మనోవ్యథన్" మనోవ్యథ; గిరిక వసురాజునకై మన్మథతాపము నొందుచున్నది. అదియే యామనోవ్యథ. మన్మథతాపముం బడునది యౌవనవతియే గాని లేఁత కందు, కాదు గదా! ఇటఁ గొమిరె=యౌవనము గలస్త్రీ గావున వ

నోవ్యథంపడుననునది సార్థకము. కూఁతు రన్న సార్థకమా? దురర్థకమా? కావున కొమిరె=కొమరిత, పసికూన: అని చెప్పరాదు. రామరాజభూషణునికవితాసామర్థ్య మిట్టిదియే కదా! చూడుఁడు "పువ్వుఁదీవియలచెంతన చేరి లతాంగిరూపు......నవాంబురుహాంబక" అనెను. పువ్వుఁదీఁగెలచెంత నుండుటఁజేసి "లతాంగి" యనె ననియు, "నవాంబురుహాంబక" అనుటచే నీవుఁ జూచి ధన్యుఁడ నగు మనియు భావము ఇత్యాదు లమ్మహాకవికవిత్వమునకు విభూషణములు. కావున "కొమిరె=యౌవనవతి, అనియే యర్థము చెప్పి తీరవలయును. మఱియుఁ గూఁతు రనునర్థమునఁ దల్లిసగము బోధక మనుచున్నారు. ఆయర్థమున బోధక మనుట కాదు. గిరిక మనోవ్యథం బొందుచున్నది. కావునఁ గన్నతల్లి యగుటంజేసి క్రుచ్చి కవుంగిలించుకొని యూరార్చుచున్న దని తాత్పర్యము. కావున నీశబ్దప్రపంచమునఁ గొమిరెకుఁ గూఁతు రనునర్థము లేదు. కావున దిద్దుకొని తమయపయశస్సును బాపుకొనుట మంచిది.

15 "చూచుక, పట్టుక, కొట్టుక—ఆత్మార్థమందుఁ గాని "క॥ ప్రయోగము సరికాదు" అని నావిమర్శనము. "క్రియారూపములు కతత్క్రాగామి యగుచోఁ గొనుధాతు వనుప్రయుక్తం బగు" ఉ॥ పఁడసా కొనుచున్నాఁడు. ఇది భారతసాంప్రదాయసిద్ధ రూపము. "చేసుక, చదువుక — ఇత్యాదిక్త్వాప్రత్యయాంతసంగ్రహరూపంబు లనంతామాత్య తిమ్మకవ్యప్పకవ్యాదిలాక్షణికులచేఁ దమగ్రంథములందు వ్రాయఁ బడినవి. ఈరూపంబులు సూత్రముచే నిరూపింపఁ బడలేదు" అని గుప్తార్థప్రకాశికలో వ్రాసియున్నారు. అనంతామాత్యాదులగ్రంథములలో నున్నవన్నియు సంస్కర్తృదోషములే గావచ్చును. "వారిది తకారము కూడుక సరి నేఁబది యయ్యె వర్ణసంఖ్య" అని యనంతునిఛందములో నున్న దనిరి. ఇటఁ "గూడుక" యనుటకంటె "కూడికన" యని కాని "కూడఁగ" యనికాని [illegible]

ర్థము పొసఁగుచున్నది. కావున నిది యనంతునిదోషము కాదు. "టకారము వెట్టుక" అని యప్పకవీయము ఇటఁ బెట్టుక యనుటకంటె "టకారము వెట్టఁగ" అని యుండు ననుకొనుట యొప్పు. ఇట్లే యివి యన్నియును లేఖకపాఠకదోషములే. "గరళం బెత్తుక క్రోలఁగాఁ దలఁచితే" భాస్కరరామాయణము ఇట గరళంబుం గొని క్రోలఁగాఁ దలఁచితే అనిన నర్థము చక్కఁగాఁ గుదురును. ఎత్తుకయనుట మొత్తుకొనునట్లే యున్నది. ఇత్యాదు లుదాహృతములు. ఇందొక్కటియుఁ గంఠము వట్టునట్టిదై యతిప్రాసస్థానములలేదు. చక్కఁగా నవరించుటకర్హములై యున్నవి. "ఈరూపంబులు సూత్రముచే నిరూపింపఁబడ లేదు" అనిగుప్తార్థప్రకాశికాకారులు చెప్పి యీప్రయోగము లిట్లు గ్రంథములలోఁ గానఁబడుచున్నవని చూపినారు. వారిమతమున నివి దోషములే యనుట స్పష్టము. ఏదీ! భారతములో దీని కొక్కప్రయోగముఁ గంఠము బట్టుకొనునది చూపఁ గలరా? చూపలేరు. "ఉత్తరస్య క్త్వానోర్ధాతోః కం బుధాః కేచి దూచిరే" అనునది పై నుదాహరించిన సంస్కృతజ్ఞ్యదోషప్రయోగములను బట్టి కల్పించి వ్రాసినశ్లోకము. ఆ ప్రయోగములే నిలువనప్పు డీశ్లోక మెట్లునిలుచును? ఇందు ,,కేచిత్,, అనుటచే నిది సుప్రయోగము కా దని తేలుచున్నది. నేను గుప్తార్థప్రకాశికలో నేమివ్రాసిరో చూడకుండ వ్రాసితినో? మనకింకవీంద్రఘటాపంచాననుఁ డాలోచింపక దురహంకారమునఁ బ్రయోగించినదియో? పండితలోకమునకుఁ దెలియక పోదు.

16 ,,క్షమియింపుటల్—ఇట్టివి పెక్కులు,, అని నేను వ్రాసితిని. ,,పెక్కులంటే యేమన్నమాట! తప్పులన్నమాటేకదా?" అనెను. ముమ్మాటికిని దప్పులన్నమాటయే. తప్పులే. దీనికిఁ బాశుపతములో సమాధాన మిచ్చిరఁట! పాశుపతములో నిచ్చినను గీశుపతములో నిచ్చినను దప్పే. మహాభారతాదిగ్రంథములలో యతిప్రాసస్థా

నములలోఁ జూపఁ గలిగినప్పుడు చూతముగాక. ఇటుఁ దిమ్మకవివ్యాకరణము నిరాకృతము.

17 "తెల్వి—తెలివి యగుఁ గాని సంయుక్తము కాఁదదు," దీనికి పురాణపండమల్లయ్యశాస్త్రులవారు ప్రభావతీప్రద్యుమ్నపీఠికలో వ్రాసియున్నారఁట! అది వచనము వారు "తెలివి," యనియే వ్రాసియుందురు. "భావవిశేషము లొప్పఁ దెల్వులన్," అని నన్నెచోడుఁడు వ్రాసె నని మఱియొకటి. అటుఁ దెల్వులో, గిల్వులో పద్యమంతయుం జదివి యర్థవిచారము చేసినప్పుడు గాని దానిసంగతి తేలదు. నిర్బాధకమైనచోటనే యున్నది. ఇత్యాద్యసాధుప్రయోగములు గతిగాఁ గలిగినకవిత్వము చెప్ప నేర్చినకవిని కింకవియనవలయునో? కింకవిగజసింహ మనవలయునో? పండితులు నిర్ణయింతురుగాక.

18 "గ్రంథార్జన చేసి—ఆర్జనము చేసె యన నొప్పు," మఱియు శబ్దవిచారముతో నిది గతార్థమయ్యె ననియె; నేను స్పష్టీ చెప్పుచున్నాను. ఇ క్లైవ్వరువ్రాసినను దేవుఁడువ్రాసినను దప్పు. దిద్దుకొనఁ దగినదియే. తాను నందఱతోఁ బాటు దిద్దుకో వలసినదియే కాని గద్దరించ వలసినది కాదు.

19 "కింకవిగజసింహబిరుదు— సింహశబ్దము సంస్కృతము. బిరుదు తెలుఁగు సమసింపదు సింహబిరుద మనఁ దగు," "ముఖ్యబిరుదు," ఇదియుం దప్పు సంకరసమాసము" అని నే నంటిని. సమాధానము చిత్తగింపుఁడు. సింహ ఇతి బిరుదః=సింహబిరుదః; దీనికిఁ దత్సమరూపములే బిరుదు, బిరుదములు, వర్గము, వర్గు, రసాభాసము, రసాభాసు; అనివ్రాసి "వాఙ్మకలోనున్న ప్రయోగాలకు ప్రమాణగ్రంథాలతో కూడా పనిలేదు; నిజమైనశక్తిగలకవి యీలాటిప్రయోగాలను ప్రయోగించడమును సమర్థించడమును కలిగివుంటాడు," అని సమర్థించె. ఇది యెంతచక్కని సమర్థనమో? నిజమైనశక్తి గలకవి గావునఁ దానిట్లు సమర్థించినాఁడట! నలుగురు నవ్వుదు రని సిగ్గు లేనప్పు డిట్లుగాక

బోడుకో వచ్చును. చాలు. చాలు. ఈసమర్థనము. దూడ గడ్డిసమర్థనము.

,,వృద్ధాదులడుజ్ఞునకు లోపము విభాషనగు,, వృద్ధ, మూర్ఖనీచ, చార్వాక, గృహస్థ ప్రభృతులు, ఆప్రభృతులలో నీబిరుద, శబ్దము చేరదు. ,,డుజ్జున,, కనుటచేఁ బుంలింగమునకే గాని పెరల కట్లు కాదు. ఇది చరిత్రాదులలోఁ గాని బాహ్వాదులలోఁ గాని దూతాదులలోఁ గాని, చేరదు. దుష్టసంకరాదులలోఁ జేరును. ,,వర్గ,, అని కొందఱాధునికులు ప్రయోగించిరి. అది యుపప్రయోగము. ,,రసాభాసు,, ఇది వ్యావహారికము గాని గ్రంథస్థము గాదు. గ్రామ్యాదులలోఁ జేరును. సింహబిరుదు, ముఖ్యబిరుదు, ఇవి తప్పులు. తత్పురుషములకన్నింటికి నిట్లు రూపమువచ్చుచో—లోకేశు, సత్యసాధు, మాధవు—ఇత్యాదిపదములన్నియు సాధువులనవలసివచ్చును, బిరుదముగ్ర తత్సమమో బిరుదు నట్టితత్సమమే యైనయెడల బిరుదునకు వైకృతసంజ్ఞ గాక, తత్సమసంజ్ఞయే వచ్చును. అయినను సింహబిరుదు, ముఖ్యబిరుదు వంటిప్రయోగములు భారతాదులలోఁ జూపినప్పుడు చూచుకొందము. ఇట్లు నాసిప్రాసి వారేమకాయచేసినట్లు సమర్థించిశక్తి గలకవిననిగర్వపడు నీగ్రామ్యకవి శక్తిగలవాఁడో కాఁడో తెలియుచునే యున్నది. ఇట్లు సరిపెట్టుచున్న సరిపడదు. కావున “శంకవిగజసింహ బిరుదు, ముఖ్యబిరుదు” అనునవి తప్పులు. సంకరసమాసములు. తనకుఁ దెలియకున్నఁ బండితుల నడిగి తెలిసి కొని యీతప్పును సవరించుకొనుట మంచిది.

20 “త్రాతలప్పటిటివి—కలగి, శబ్దదోషములు” అని చెరలాటములోని జాబితాలో వ్రాసితిని. శబ్దరత్నాకరములో—కలయు=కూడు; కలియు=పొందు; అని యర్థభేదముగా నుండుటంబట్టియు, గ్రంథములందుఁ గూడునను నర్థమందు మహాప్రయోగములో “కలయు” అని కాని పొందుటంజేసియు నట్లు వ్రాసితిని. ఇత్యాదు లన్నుతప్పు లని తోఁచె.

వేయఁ దగినవని పట్టాభిషేకవిమర్శనములో వ్రాసితిని. "తాతలప్పటివి అను శబ్దదోషమునకేమి యీపద్యమునగల "దగ్గరనున్న భర్త—" అను పద్యములోని మహాదోషమును సమర్థించుకొనుటయే కాక "కేలాగ్గము తాతలప్పటివి" అనునది మొదలుకొని చివరవఱకుం గలిగిన యర్థదోషమును సమర్థించుకొనుట మంచిది. అది దురుద్ధర మయ్యెనేని లేనిపోని పొల్లుమాటలు వ్రాసి కృష్ణాపత్రిక కడుపునింపఁ వచ్చునని తెలియఁ జెప్పుచున్నాను.

21 "జటప్రోలిందిర.—ఈసమాధానము తప్పు" అనుదానికి విద్వత్కవులమతములోఁ దప్పుకా దని విజ్ఞప్తి; అనియె. నేను విద్వత్కవిని గాను గాన నాకుఁ దప్పయినదని ధ్వని; విద్వత్కవిగాదు. కవిమాత్రుఁ డిట్లువ్రాయఁ డని నాయభిప్రాయము తెలుగుపదము సంజ్ఞావాచకమైనను సంభావనాపూర్వ పదకర్మధారయమునం దగును గాని సర్వత్ర దగదని వీరెఱుంగక "జటప్రోలిందిర" అనివ్రాసిరి. ఇట్లుప్రయోగములు లేవు. జటప్రోలః + ఇందిరా = అనివిగ్రహ మఁట! ఇట నర్థమెట్టులో దానిపేరు జటప్రోల్ కాదు. జటప్రోలు, అప్పుడిది అజంతమా? హలంతమా? సంజ్ఞావాచకమైనజటప్రోలు శబ్దము ఉకారాంతమగునా? లకారాంతమగునా? జటప్రోలః ఇందిరా=జటప్రోల్విందిర; యగునా? నేవ్రాసిన "నాయడమహ్వయుఁడు" రామరాజభూషణుఁడు వ్రాసిన "తిరుమలేంద్ర ...మహారాయఁడు" ఇట్టివియే యగునా? ఇట జటప్రో లనునిందిరయా? ఎట్లర్థము చెప్పుకోవలయునో? జటప్రోల్పురేందిర, జటప్రోల్గ్రామేందిర, ఇట్లున్ననెవ రధిక్షేపింతురు. సంజ్ఞావాచక మని నాకుఁ దెలియదఁట! తెలిసినవాఁడు చేసిన బూతే కాఁబోలు నిది. ఇట్టితా నొకవిజ్ఞుఁ డట విజ్ఞుఁ డైన నిట్లు వ్రాయునా? ఇట వ్రాసినదంతయు మునిసిపల్ చెత్త. అది యెన్నిబండ్లమీఁదనైనఁ దోలవచ్చును. ఇట్టి శబ్దప్రయోగము చేయగలుగుట విజ్ఞులలక్షణమో? యవిజ్ఞులక్షణమో? పెద్ద లూహింతురు గాక.

———

22 "చెవులూరుచు—ఇది నోరూరువంటిది కాదు. చీము గారునప్పు డిట్లు తగును" అని వాయాక్షేపణము. ఇందు దురర్థ మున్నదని నే నాక్షేపించిన ట్లూహాముపడి తెగ వ్రాసినాఁడు మన గ్రామ్యకవి. దురర్థ మున్న దనునభిప్రాయముతో నేను వ్రాయలేదు. అట్టి దురర్థము మనుబోంట్లకు స్ఫురింపదు. "నోరూరు" నన నొప్పుఁ గాని చెవులూరుట యేమి? ఇట్లు కవులు వాడి యుండలే దని నా శంక "నోరూరు నన్నప్పుడును దురర్థం తీస్తే యేంచెబుతారో? ఇక్కడ చీముగారుట యనునట్లే అక్కడ—కారుట చెపితేనో?" అని పాడువ్రాత వ్రాసెను. అట్లక్కడఁ గారును గాఁబోలు! అనుభవశాలికి మాత్రమే తెలియును. గాని యితరుల కీయర్థము తెలియదు. ఇట మగగురినుండి బూతు కారుట యని మనకైతగాని హృదయమునకుఁ బట్టినది! తట్టి బెట్టు వావిడిచినాఁడు. ఇట్టిదురర్థ మెట్టివానికిఁ దోచునో? నే నిట వ్రాయ నక్కఱలేదు. ఇటఁ దన్నాక్షేపించితి ననుకొని నాభారతములో "వివాహకరణము" అనుచోట దురర్థ మున్నదని వ్రాసె అది వర్ణనాతీత మఁట! అమంగళరూప మయినయశ్లీలముఁ - గలిగించుచున్నదఁట! ఏమి యశ్లీలమో? సపిండీకరణము లోనగునవి హృదయసమీపవర్తులై స్ఫురించినవి కాఁబోలు! "శాంతం పాపం, ప్రతిహతమమంగళం" అని దీవించినాఁడు "తిట్టినవీవెనయగు దీవించెనేఁ దిట్టగున్" అను రకములోఁ జేరిన యితఁడు దీవించు వాఁడు దిట్టువాఁడును క విచూడప్ప శతక ముదాహరించినాఁడు. అందుఁ గరణశబ్దమును నిందించియుండఁ బోలు! సమయమున కట్టిప్రయోగములు జ్ఞప్తికివచ్చువాఁడు గనుకనే నాయంతవాఁ డెవఁ డని వ్రాసికొనునంతశక్తి గలవాఁడగుచున్నాఁడు. కవిచూడప్ప చెప్పినాఁడు మనము శంకింపవలసినది లేదు. గాని కరణము, శిష్టకరణము, అనుకరణము సమీకరణము. నామకరణము, పంచీకరణము, వ్యాకరణము, "కృయకరణము" ఇత్యాదు లన్నియు సపిండీకరణ సదృశములే యగునుఁ గాఁబోలు! అవసర

నైవేద్య న్యాసములో "సుభగస్నిగ్ధములై" అను నాభారతదోష మును జూపె నంట. తనతప్పులకు సమాధానము లని గీకిగీతలను అవన నైవేద్యము, మహానైవేద్యము అనునామము లేమిటికో? దీనింబట్టి కవిత్వములోని సందర్భశుద్ధికేమి మాటలాడుటలోఁ గూడ నీకవికి సందర్భశుద్ధి లేదని స్పష్టపడుచున్నది. అట్లు గాకున్న నెట్లును సరిపడని యిట్టిపేళ్లు పెట్టునా? ఏదోజిద్దు పోనిందు దాపికేమి! "సుభగస్నిగ్ధములు" అనుచోట భగశబ్దము వేసిని బాధించుటం జేసి యశ్లీల మని వానివిడిచి నాఁడు. కావ్యాదర్శము 1-68 శ్లో "భగినీ భగవత్యాది సర్వత్రైవానుమన్యతే" అని దండిమహాకవి; కావ్యాలంకార సూత్రవృత్తి 2 అధి 1 అ. 17. లో "సూ. లోకసంవీతం సంవృతం" లోకే సంవీతం లోకసంవీతం యత్సంవృతం, యథా సుభగా, భగినీ, ఉపస్థానం, అభిప్రేతం, కుమారీ దోహదః, ఇతి, అత్రహి. "శ్లో॥ సంవీతస్య హి లోకేన నదోషాన్వేషణం క్షమమ్ శివలింగస్య సంస్థానే కస్యాసభ్యత్వభావన" అని వామనకృత కావ్యాలంకార సూత్రముల వృత్తి వ్రాయంబడియున్నది. కావున భగశబ్దమునకే గాక పైనుదాహరించిన శబ్దములకన్నింటికిని అశ్లీలదోష మూహింపరా దని తెలియుచున్నది. అశ్లీ లమూహించినయెడల — భగవతి, భగవంతుఁడు, భగీరథుఁడు, భాగీరథి, భాగవతము, భాగము. భగోళము, భగవద్గీత, భగదత్తుఁడు, భగినీ, లోనగు శబ్దములు దోషయుక్తములై ప్రయోగానర్హములే యగుచుండును. ఇట్టి తానే బొబ్బిలిపట్టాభిషేకము ప్రథమాశ్వాసములో 'పూజ్యభావ మంది భగవత్పదంబున కరిగె నితఁడు' అని యేమిటికి వ్రాసెనో? మఱియు నీయనపుచ్చుకవిత్వములో నెన్నిభగములున్నవో చూచుకొన నక్కఱలేదా? వానిమోముమీఁదక మోముమీఁద నల్లబఱ్ఱెగీతలు పెట్టుకొనునా యేమి? "సుభగస్నిగ్ధము లనుచో నశ్లీల మున్నదనె నిట్లు మూలమందె యున్నచో వ్యాసభగవాను నాక్షేపించునా? అట్లాక్షేపించినప్పు డావాగాయమునఁ జేమిసమాధా

నను చెప్పునో? తరువాత విచారించెదం గాక. ఆఁ! మఱచితిని. నీకింకవిసిఁవహుఁ డట్టిచో నైన నాక్షేపింపక మానఁడు. ఏమందురా? ఈసడుమ నేదో సందర్భమున ,,ఉచ్చైః కులం చాత్మసక్షి,, అను కాళిదాసోక్తిలో ,,ఉచ్చ,, (ఇట దంత్యచకారము) స్ఫురించుచున్నదని యాక్షేపించినాఁడు. తల్లిచెవులు త్రెంచినవానికిఁ బినతల్లిచెవులు బీరపువ్వులును గావు,, అని యుండలేదా సామెత? ఉండనిండు.

,,చెవులూరు,, అను నాయాక్షేపణ మేమో తెలియక యధికప్రసంగము చేయుట యవివేకముగాక యేమగును? వసుచరిత్రము —,,చ॥ అని మనసూర నూరడిల నాడి,, అనునది యుదాహరించి, ఇట మన సూరె ననుటుంజేసి నా చెవులూరు ననుట తప్పుగా దనియె. ఇచ్చోట నాయొద్దనున్న వ్రాతయచ్చుప్రతిలో ,,మనసార,, అనియున్నయది. ఆరు=కలుగు, నిండు; మనసార=మనఃపూర్తిగా; అని యర్థము. ఊరు=లోపలినుండి జలాదికము వెలికిఁ దోఁచు, (నీళ్లూరు) నాను, తడిగలది యగు, పుట్టు; అని యర్థములు గలవు. వసుచరిత్ర వ్యాఖ్యలో ,,మనసు, ఊరన్=మనసు ఆశలూరు నట్లుగా,, అని యూరున కూరే పెట్టినాఁడు. పైపెచ్చు ,,ఆశ,, యనునది క్రొత్తది చేర్చినాఁడు. ఇది యసంగతము. మనసార=మనఃపూర్తిగా ననుపాఠమే సాధుపాఠము; అట్లుకాదు. ,,ఊరు,, అనునదియే కవికృత మందురేని ఊరు=పుట్టు; అను నర్థము స్వీకరించి, (ఆశలూర) అనునట్లు మనస్సునఁ బుట్టగా ననునర్థము చెప్పుకో వచ్చును. ఆ యర్థ మీచవల చెవులకట్లుఁ జెల్లదు. ఇటఁ బుట్టునది యేదియు నుండదు. చెవుడు పుట్టును, లేదా నేను చెప్పినట్లు పుండు పుట్టినఁ జీము పుట్టును. ఒకప్పుడు నెత్తురును బుట్టును. ఆవసుచరిత్రవ్యాఖ్యలో ,,ఊరుట,, యని లఘురేఫ మున్నది. ,,ఊఱట,, యని యలఘురేఫ ముండ నగుఁ గావున మనసార యనుదానికిఁ ,,ఊర,, అని పఠించిన దని మనము సులభముగాఁ దెలిసికొనవచ్చును. ఇట్లున్నదాని

లో నీపాడుప్రయోగమునకు వసుచరిత్రము, మనుచరిత్రము లోనగు గ్రంథములేవి టికి? మనసులోఁ గోరికలు లోనగునవి పుట్టును గావున ,,మనసూర,, అనిన నిరాడియెప్పును గాని ,,చెవ్రులూర,, అన్నది యెప్పడు. అది గానఁ జెవ్రలూరు సన్నది త్రిలోకసంచారము చేసినను దప్పు గాక పోదు తప్పే. తప్పే. ముమ్మాటికిం దప్పే.

ఇక్కడ మఱికొన్ని యప్రస్తుతప్రశంసలు చేసినాఁడు. నేను దన్ను రేఁగ గొట్టితినఁట! తా నందున రేఁగి విజృంభించు చున్నాఁడఁట! ఎవరు రేఁగఁ గొట్టినారో లోకమునకుఁ దెలిసియే యున్నది. కానీ! ఈతూలాగ్ని రేఁగి బాడబాగ్నిన్ భరింపఁ గలిగిన పారావారము నేమిచేయఁ గలదో చూతము గాక. మఱియు నిట ,,దివాంధ గ్రంథ కర్తగారిచేత నాకవిత్వంలో తప్పులు పడుతూ వున్నాఁడు. వెం॥ శా॥ మహాదుర్మార్గుఁ డనే అర్థంవచ్చేమాటను వ్రాయిస్తాడు. యుగ వాణీపత్రికలో వున్న బహిరంగలేఖవల్ల యీవిషయం స్పష్టపడుతుంది" అని వ్రాసెను. ఈవిషయమున నే నొరులసాయ మపేక్షింప నక్కఱ లేదు. నేనెప్పుడు న ట్లపేక్షింపను. చేతనైన సమాధానము చెప్పుదును. లేదా యూరకుందును. దివాంధగ్రంథకర్తగారు యుగవాణిలో వ్రాసిన బహిరంగలేఖలోఁ గాని మఱియొకదానిలోఁ గాని కర్తృత్వకారయితృత్వ ప్రేరకత్వానుమోదకత్వాదులఁ ద్రసరేణు పరిమాణమాత్ర మైన నాసాయము లే దని నే నెఱుఁగ నని బాస చేయుచున్నాను. వృథాగా నట్లు వ్రాయుట పాపము మూఁట గట్టుకొనుటకే యని చెప్పుచున్నాను. దీనికి దైవమే ప్రమాణము. నావ్యాసములు కృష్ణాపత్రిక ప్రచురించిన నెంత? ప్రచురింప కున్న నెంత! ఆంధ్రదేశములో నదియే పత్రికయా? నావ్యాసములు ప్రచురింపు మని దానిని మరల వేఁడుకొనువాఁ డెవ్వఁడు? దానిం దలఁదన్ను పత్రికలు పెక్కులు కలవు. నాకు వజ్రాయుధపత్రిక యున్నది. ఇట్టిబెదరించుటల్లు నాకడం జెల్లవు వ్రాసికి శాంతి చెప్పుకొనుటయే

శ్రేయము. మాటకు మాట గానే సమాధాన ముండ నగును గాని చెత్త, చెదారము ప్రోగుచేసి పదిసాటులు పాడి గ్రంథము పెంచుట చేత గాని వానిలక్షణ మని మఱియుం జెప్పుచున్నాను.

23 "చూపఱులు—బహువచన మైనచూపఱు మీఁద బహువచన ప్రత్యయము తప్పు" అని నేను వ్రాసియుంటిని. దానికి ప్రౌఢవ్యాకరణముగాని, సంగ్రహవ్యాకరణము గాని, నా గ్రామ్యవ్యాకరణము గాని యేవ్యాకరణములుగాని చూడ నక్కఱలేదు. చూచినం బ్రయోజనము లేదు. ప్రయోగము లున్నవన్న నవి సంస్కరింపఁ దగినవై యుండును. సుకవు లట్లు ప్రయోగింపరు. "వెదకితే దొరుకుతాయి" అన్నవానిమాటయే నావాదమును బోషించుచున్నది. భారతాదులలో నెన్నిప్రయోగములు యతిప్రాసస్థానములలో దొరికినవో? "దేశ్యంబులం గొన్నియెడల...మరల బహువచన ప్రత్యయంబు చూపట్టెడి" ఉ. నీళ్ళు,నీళ్ళులు; వళ్లు, వళ్లులు; త్రాళ్ళు, త్రాళ్ళులు; ఇత్యాదులం జెల్లు ననుకొందము. అది బహుళం బగుటంజేసి నిత్యబహువచనములపైఁ జెల్లదు. పాలు, పాలులు; సురలు, సురలులు; ఇత్యాదులందును; చేలు, చేలులు; పేలు, పేలులు; మీలు, మీలులు; గోగులు, గోగులులు, రేగులు, రేగులులు; రేలు, రేలులు, ఇత్యాదులందు వచెనే చూపఱుపై "లు" ప్రత్యయంబు చేర్పరాదు. అట్లు చేర్చినచో నది దుష్కవిత్వమే. గ్రామ్యమే. నింద్యగ్రామ్యమే. "చూపఱుల చూడ్కికొక వింతసొబగొనర్చె" అను కళాపూర్ణోదయ ప్రయోగము సంస్కర్తృదోషముగాని కవిదోషము గాదు. మహాకవి యగుసూరన యట్లు ప్రయోగింపఁడు. ఇది సాధువైన నిట్లు తనకవిత్వము లో ననేకస్థలములలోఁ బ్రయోగించియుండును. ఏకదేశపతితము. దీని నెట్లయిన సరిచేసికొనుటయే శ్రేయము. "చూపఱునుదృష్టికి" అని కాని మఱియొకవిధముగాఁ గాని సరిచేయ వచ్చును. భారతాదిమహాగ్రంథములలో సంస్కరింప శక్యముగాని స్థలములలోఁ బెక్కులని కాని

పించునప్పు డేమో కాని యిప్పటికీ మూఢులు సుద్దతప్పు. గ్రామ్య కవుల మఱుమాకవిత్వములోఁ దప్పులేదన్న నమ్మతమే.

24 "పినాసి—"అపశబ్దము" అని నేను విమర్శించినది కాదు. శతఘ్నిలోనిది. ఇట్టిప్రయోగములు చూపట్టుటంజేసి శతఘ్నియట్లు వ్రాసినది. అది నేనును వినసిశబ్ద మగుటచేత దాని నంగీకరించితిని. లుబ్ధునికిఁ బర్యాయపదముగాఁ గృష్ణా గుంటూరు మండలములలో వాడుదు రన్నప్పుడును, అనుకరణములో నున్నదన్నప్పుడును అందఱు నంగీకరింపవలసినదియె. ఆమండలములలో "పీనాసి" అందురు. గాని "పినాసి" యనరని తెలిసినది. దీనికి నాభారతములోని గోణిబిళ్ళ, తూర్క, జివ, గోడి, ఇత్యాదుల నుదాహరింప నక్కఱలేదు. మాండలిక పదము లుపయోగింప వచ్చునను వాఁడనై యిట నట శేఖాభాగ ముల మాచించియుంటిని. "జివ" శబ్దమునకు గోదావరికూడ జీవకము కాదు." అను వ్రాఁత నిరస్తము "ఏడుబొత్తిగా "జివ" లేనివాఁడు అని అందురు. విచారించినఁ దెలియును.

25 తేలపోల్చిభుఁడు (శ్రీసింహాద్రిరాట్ప్రతీకన్" ఇట నేక దేశాన్వయదోషమనుట సిద్ధాంతమే. మనకవియే యంగీకరించుచున్నాఁడు. ఏకదేశాన్వయదోషమున్న దని యంగీకరించినప్పుడు దానివిషయమైన వ్రాఁతలతో నవసరము లేదు. ఎవరో చేసినారు. మేమును జేసితి మం దురా? అట్లయిన వాఁడుదొంగతనము చేసినాఁడు కావున నేనును జేసి తి ననుట యెట్లుండునో యిదియు నట్లేయుండును. ఇది భారతసమ్మత మన్నమాట వట్టి బూటకము. వారిభారతవిశేషాలలో నున్నదఁట. అది తరువాత విచారింతము. నాభారతములో నేరిట్టివి చూపినారఁట అవి యెట్టివో 20—7—36 సం॥ర ప్రజాసేవలో వ్రాసి యున్నాను. దానిపై వీరికన్ను పడలేదేమో? "హరిలేదు అచ్యుతా లేదన్నట్లు" నే నూరకుండ లేదు. కాని మఱియు నిట వ్రాయుచున్నాను. చిత్తగిం పుఁడు "నాదగుపాణిగ్రహణం బానర్పుఁడగు" నిట నేకదేశాన్వయదోష

మనిరి. త్రికమునకును, నా, నీ, మా, మీ, తన, తమ, లకు నీదోషము పట్టదని వీరికిఁ దెలియదేమో? అయిన నిట నట్టిది కాదు. పాణిగ్రహణము=వివాహము; నాపాణివివాహ మని కాని నాదగుపాణి యని కాదు. అట్లయిన నేది యేకదేశాన్వయదోషము? "దేవతా చక్రవర్తికి నాచార్యుని యంతవాని నగుదుఁడు" ఇట నేకదేశాన్వయదోష మనిరి. వ్యస్తమయినప్పుడును దోషము పట్టునా? ఇట సిద్ధసమాసపదము కాదు. కావున నేకదేశాన్వయదోషము లేదు. "నీమనధరామృతము" ఇట నమృతమే కాని యధరము కాదు. ఆ నమృతము నధరసంబంధ మయినదని యర్థము. "నామహీంద్రపుత్రప్రాణవిభుఁడు" నాయల్లుఁ డని యర్థము "జామాతా, దుహితుః పతిః" ఇట నలుక్సమాసము. "దుహితృప్రాణవిభుఁడు లుక్సమాసము. ఇంతేభేదము. ఇంతమాత్రము తెలియనందులకు లోక మానందపడవలసి యున్నది. అని వ్రాసియుంటిని. మఱియు నిప్పుడు వ్రాసితిని. నాభారతములో నివి యేకదేశాన్వయదోషములని దోషజ్ఞుఁడు కాని యూతఁడుగాక మఱియేపండితుఁడు చెప్పినను దిద్ది సరిచేసికొనుటకు సిద్ధముగా నున్నాను. తప్పులు చూపినప్పుడు నేను గద్దరింపను నే నింతవాఁడ నని విజ్ఞపించెను. అవి యుండనిండు

"రామాభ్యుదయాన్నుంచే దురుద్ధర మైనప్రయోగం చూపి విరమిస్తాము" అని "కం...... నాకుం బరమగురువైన ముమ్మిడివరదాచార్యాంఘ్రివనజషండాళుఁడనై" ఇట నేకదేశాన్వయదోషము కానిపించెడిఁ గాని పద్యములో నెవరో తప్పు వ్రాసినారు. "పరమగురువాట" అని కాని మఱియొకవిధముగాఁ గాని దీనిని సంస్కరింపనగు. భారతములో "వధగావచ్చినవిప్రార్థము" అని యున్నదనిరి. అది యొక్కడిపద్యమో కాని నెఱిఁగి సంస్కరించుట సులభము. ఇట్టి యేకదేశపతితము లగతికములైన తప్పులు ప్రమాణీకరించుకొని మేము మహాకవులము విజ్ఞులము గాయకులము అని చెప్పక తప్పదు. 'తేలపో'

ల్వీభుఁడు? ఇది సంభావనా పూర్వపదకర్మధారయము గామించేసి "తేల పో్రలిందిర" అనుచోటదోషమునంటిదోష మిచ్చటను గలదు.

26 "చంద్రద్యుతుల్ యామినుల్ — వసంతరాత్రుల నిట్లు వర్ణింపరు. ఈరాత్రులు శరద్రాత్రులు కావు" అని నేనువ్రాసితిని. దీనియభిప్రాయ మేమో యెఱుంగఁ జాలక మనగ్రామ్యకవి యెంతో కొండంత వ్రాసి వసంతరాత్రుల వెన్నెలయుండనే యుండ దని నే నని నట్లు తేల్చివ్రాసె. నిజమే! అజ్ఞానాంధకారబంధుర మైనయీకాలములోఁ జంద్రుఁ డెటఁ డున్నాఁడనుట సరికాదు! ఉన్నను వాఁడు ప్రకాశహీనుఁడు. వాఁడు చంద్రుఁడే కాదు. చంద్రుఁ డుండుననుటకు వసుచరిత్ర ప్రమాణీకరించినారు. అందు సూర్యాస్తమయ, చంద్రోదయవర్ణన మున్నదఁట! ఆహా! యేమియీయాశ్చర్యము! వసంతరాత్రిలలోఁ జంద్రుఁడా? ఉదయించుటయా? వెన్నెలఁ గాయుటయా? ఇట్లు నేను నమ్మను. ఇది "రాళ్లారో కళ్లా" పాడేపాటయే యని—ద్దానోరూ బద్దలు చేసికొని చెప్పినను వట్టి పొల్లుమాటయే. ఇట్టిస్వల్పశంకలు వారి "పుణ్యైర్యశో లభ్యతే" యనుదానిలోనివే నఁట! కానిండు. సంతోషింపనిండు. ఇట భట్టుమూర్తి-బాపురు మని యేడ్చినసంగతి కూడవ్రాసి నాయజ్ఞానమును బ్రచురింపఁ బోయి తనయజ్ఞానమునే ప్రకటించుకొనియె. ఈయొక్కదానిచేతనే వీరికి శంక యేయో సమాధానమేమో తెలియ దని స్పష్టపడుచున్నది. నేను సర్వజ్ఞుఁడ ననిగర్వపడుట తప్పవట్టితప్పి యని తేటతెల్ల మగుచునే యున్నది. "వసంతరాత్రిలలో వుండే వెన్నెల శరద్రాత్రిలలో వుండేవెన్నెలవలె చిక్కగా (ప్రకాశమానముగా) వుండక పోవచ్చును" అని వారువ్రాసినవాక్యమేనావాదమును బోషించుటకును వారివాదమును దూషించుటకును జాలును. అసలు వర్ణనీయమే కా దని నావాదమా? ఆహాహా! తెల్లవారినట్లే యున్నది. సూర్యప్రతాపము గ్రీష్మమునందును, చంద్రప్రకాశము శరత్తు

నందును గవులు వర్ణింతురు. గ్రీష్మమునందుఁ దప్ప సూర్యునకు తీక్ష్ణ
నియు, శరత్తునందుఁ దప్ప చంద్రుఁడే లేఁడనియు నభిప్రాయమా ?
శరదాత్రులలోఁ జంద్రికాంతికిఁ బ్రాధాన్య మొసంగి కవులు వర్ణిం
తురు. అట్లే యిట వర్ణింపవలయును. కాని యీయుదాహరణమునకు
"పరిలసచ్చంద్రమ్యుతుల్ యామినుల్.... ...వనప్రియముఖపక్షి స్వ
నముల్" కలది వసంత మని చెప్పుచు నారాత్రులకుఁ జంద్రద్యుతులకుఁ
బ్రాధాన్యము గలిగించె. ఇట్లు కవులు వర్ణింప రని నేను వ్రాసినది
సరియైనవాక్య మని యక్షరాస్యుల కందఱకును దెలిసిన విషయమే
గావున నింతకంటె వ్రాయక పండితులనడిగిన శంకానివృత్తి యగు నని
చెప్పుచున్నాను.

27 "పంచభూజత్వచములు—పంచపల్లవములు కిట్లు తెలియు.
త్వచము పల్లవము కాదు" అని సామాన్యముగా లోకములో నుండు
నాచారమును బట్టి పల్లవములే కాని త్వచము లుండవనునభిప్రాయము
తో నట్లు వ్రాసితిని. ఇటఁ దొక్కలుకూడ భక్షింపబడును రని తమకుఁ
బురోహితుఁడు వ్రాసినట్లు వ్రాసిరి. అది తమకును దెలియనివిష
యమే కావున దాని కంతవిస్తరములో నవసర ముండదు. సంప్రదాయ
మును బట్టి యాచారభేద ముండునని తానే చెప్పుచున్నాఁడు. దానం
జేసి నాశంకకుఁ జోటుండక పోదు. దీనిపై వ్రాసినదంతయు మఱి
పల్ చెత్తక్రిందఁ బరిగణింపఁబడును. చిన్నబడిలోఁ జదువు పిల్లవాఁడు
నయిత మాక్షేపింపఁ దగినతప్పులు చేయుచున్నప్పుడు తన్నుఁ దానే
నిందించుకోవలయును గాని యొరుల నిందించినలాభము లేదు.

28 "ధామ్యులు ప్రవేశించును" ఇది నే నాక్షేపించినది కాదు.
కాని శతఘ్నిలో నున్నతప్పులజాబితాలో ఇత్యాదులెన్నో శతఘ్నిలో
దోషము లుదాహృతములు" అని వ్రాసితిని. పూజ్యార్థబహువచన
ముపై నాశంక లేదు. నేను బ్రయోగించితి ననుటయు నిజమే. కాని
పట్టాభిషేకవిమర్శనము 26 పుటలో "ఈయన, వీరుచేసితిః" అని

పూజార్థబహువచనముగాఁ బలికి యంతలో నే 'ఈవు' అని యేక వచనముగాఁ బలుకుట తగదని వ్రాసితిని. దానివిషయమై సమర్థన మున్నప్పుడు సమాధానము నుండును.

2) "బృందారణ్యము—ఇది తీర్థముగాదు క్షేత్రము" అని లోకప్రసిద్ధినిబట్టి వ్రాసితిని. తీర్థశబ్దమునకు క్షేత్రార్థము నున్నదని తెలియును. తీర్థము=మహర్షులు స్నానము చేసిన పుణ్యోదకము, పుణ్యనది, అనియు, క్షేత్రము=పరిమితి, [illegible] శేషనము, [illegible], శరీరము, సిద్ధస్థానము, అనియు ప్రసిద్ధిగా నర్థము లున్నవి. ఇది బృందారణ్యము గావున సిద్ధస్థానము" అని చెప్పుట సరిగాని విశ్వనిఘంటువులో నున్నది చూచుకొనుఁడు. [illegible] సిద్ధార్థము రాజునకు భర్త యని యెట్లు ప్రయోగింపఁ గూడదో యట్లే యిక్కడ నని నా యభి ప్రాయము. ఇది యెవ్వరైన సరియైనదియే "అరణ్యము" అని వ్రాయుచుఁ దీర్థమని చెప్పుట సరకా దనియే యందురు. నీరసాతి నీరసపదప్రయోగములు చేసికొన్నప్పుడు వానిపై నేమిచ్చిన నను భవింపవలసినదే కాని జన్మమును బట్టుకొనిన లాభము లేదు. పెర లను దిట్టిన లాభమును లేదు. గ్రహచారమును దిట్టుకోవచ్చును

3) "ఊరకొనుము—ఇది పరిష్కృతిపరిత్యక్తము లేక వ్రాసినది. ఊరక+ఉండుము" అనుదానికి వచ్చునని: ఊరకొం దము ఇది పైయుక్తతను స్థిరీకరించుచున్నది. "మనమూరకున్న నితఁడూరకొన్నట్లు లేడు"........ఇత్యాదు లెన్నో శతకములలో నుదాహృతములు" అని చెఱ్ఱాటము మొదటిభాగమున వ్రాసి చూపితిని. నీకవిత్వమును నేనే కాదు రామకృష్ణకవులు, తిరువేంగళాచార్యులు గారు, ఓలేటి సుబ్బరాయశాస్త్రిగారు, మొదలగువారే కాక, యిప్పు డొక బడిపిల్లవాఁడు సయితము [illegible] దగిన [illegible] నిపద ప్రయోగ మని చెప్పుట కట్టుదాహరించితిని. [illegible], పరిష్కృతి, ఉండును. పరిత్యక్తము నకు [illegible] నేను ఉదాహరించినది

కాదు. ఆమాటకు మనగారి వ్యాకరణికి "పట్టరానికష్ట వస్తుం"దఁట! నవ్వువచ్చిన నవ్వవచ్చును. మఱియొకరికి వచ్చిన జేయు వచ్చును. దాని కాక్షేపణము లేదు. "ఊరకొనును" ననుదానిలోనితనమహాదోషమును గప్పిపుచ్చి దోషమున్నదనుమాటలో దోష మున్న దనుట "మీాయిఁటిల్లిపాదీ" అనునట్లున్నది. ఇట నాకేమియుఁ సంప్రదాయము తెలియ దని తెగవ్రాసెను. తనకు లెంకయై పత్రిక యున్నదిగదా మఱియింతకు నూఱింతలు వ్రాసికొనవచ్చును.

"ప్రకృతిప్రత్యయజ్ఞానము లేక వ్రాసినది" అనఁగా నిటఁ బ్రకృతి ప్రత్యయము లని యభిప్రాయము కాదు. "ఓనమాలు రాక యిట్లు చేసెను" అనఁగా నేమియుఁ జదువ రానివాఁడు గావున నిట్లు చేసె నని యభిప్రాయము. మఱియొకసారి పై వాక్యమును జిత్తగింపుఁడు. అది సాధువో కాదో తెలియవచ్చును. "ఊరకుండును" అని వ్రాయడానికి బదులు "ఊరకొను" అని వ్రాయడం గ్రామ్య మని శంకిస్తే యుక్తంగా వుండేది" అనివ్రాసె. ఈవ్రాతఁ—"దవడబ్రద్దలగులాగున లెంపకాయ కొట్టినాఁడు గాని పుఱ్ఱచేతితోఁ గొట్టుట బాగుగా లేదు" అని చెప్పికొనినట్లే యున్నది. ఇటఁ బ్రకృతిప్రత్యయజ్ఞానముం గూర్చి నన్నుఁ బరిహసించుచు నాపై దోషమారోపించుట మోసకృత్యము. "వెం॥రా లయితే దీన్నిగురించి.....ఇంత అసంప్రదాయంగా అడగలేము" అని వ్రాసె. వారెట్లడిగినారో యేమి చేసినారో నాకుఁ దెలియదు. కాని వారచ్చుపడిన శతఘ్ని యనుపుస్తకములోనున్నట్లుగా నే వ్రాసితిని. దానిని మార్చుటకుఁ గాని చేర్చుటకుఁ గాని నా కధికార ముండునా? ఉండదు. "ఊరకొనును" అనునది గ్రామ్యమని తానే వ్రాసియున్నాడఁట! అట్లయిన నీగింజులాట యేమిటికో? ఇట మఱియొకవింత "తి॥ వెం॥ కవులు పొరపాటువల్లనో శ్రీనాథాదుల ప్రయోగాలు చూడకుండా అసంద్యగ్రామ్యంగ భావించుకొనో ప్రయోగిం

తురు గాక" అని యహంకర్తృత్వాభిమానమును జూపుచున్నాఁడు. చూపనిం డది యెవ్వరికి నష్టము? శతఘ్నిలోని తప్పులజాబితాలో జరిగి నట్లు, అట్లనే, తాఁ సి, దేవునై గురవునై, అనుంగతిని, నిగుడ్చి, పిల్చినావు, ఇత్యాదు లుదాహృతములు. ఇందు=పిల్చినావు="ఇది యేనుఁగు నెక్కి నిక్కినాము జాతిలోనిది" అని నేను భవిష్యత్కాలసూచకంగా నీచపుమాట వాడినారు. అని నన్ను గర్హించినాఁడు. ఇదియును శతఘ్నిలోనిమాటయే ఇది నాహృదయసౌభాగ్యమును వెల్లడించుచున్నదఁట! కానిండు. ఇట వేంకటరామకృష్ణులుగాని, నేను గాని, మఱియొకరుగాని నిందించినా రనుకొనుట పొరపాటు. నిక్కినామని తమ్ముఁ దామే నిందించుకొన్నారు. చిత్తగింపుఁడు. "ఉ॥ ఏనుఁగు నెక్కినాము ధరణీంద్రులు మ్రొక్కఁగ నిక్కినాము" అని వారి నానా రాజసందర్శనములో వారే వ్రాసికొని యెవ్వరో యేమో యని రని వాపోవుట తమయజ్ఞానమును వెల్లడించునది యగుచున్నది.

నాకర్ణపర్వములో "పిల్చినావునఁటిప్రయోగములు" ఉన్న వనెను. నేనుసామాన్యముగా నట్టిప్రయోగములు చేయను. ప్రమాదమునఁ గాని యజ్ఞానమునఁ గాని పడియున్నచో సవరించుకొందును. తప్పులు కా వని మొఱఁగను. మగటిమ యున్నచో వానినెల్ల వెల్లడింపవలసినదియే యని చెప్పుచున్నాను. "యీయాక్షేపణ గురించి వీఁడు (తాను) వ్రాయడ మనేది తప్పు' అని వ్రాసి తానే మోసస్యజ్ఞ సింగమనీఁడనను నభిప్రాయసూచకంబుగాఁ బిచ్చిసోమయాజులకథ చెప్పినారు. ఆకథపీఁపట్లఁ జక్కగా లగించినదియే నాయభిప్రాయము. ఏకథ చెప్పినను "ఊరకొను,, అనునది తప్పుకా దని సమర్థించుకో లేకపోయె. ఇప్పట్ల రామకృష్ణకవులశతఘ్ని యైరోపామహాసంగ్రామములో జర్మనీవారు ఏంట్వర్పుకోటమీఁద బ్రయోగించిన మహాసహస్రఘ్నిఅయినదని లోకమునకుఁ దెలియఁ జెప్పుచున్నాను.

31 "ఏనిసి" ఇది తప్పని చెప్పితిని "దీనిపై గూఢంగా భారతంలో ప్రస్థానమందున్న దని మాత్రం వ్రాసివున్నాను. ఆప్రయోగం సౌప్తికపర్వంలో చూస్తే దొరుకుతుందని కూడా యిక్కడ సూచిస్తూ వున్నాను" అనియె నిది సాధుప్రయోగమేయైనచో దీని నింతగూఢముగా నుంచుటేమిటికి ? ఇదిగో పద్య మని నుదాహరింప రాదా ? త్రిలోకసంచారముచేసినను "కొంకణంబుఁ జనినఁ గుక్కసింహముగాను కాశి కేగఁ బంది గజము గాదు" సౌప్తికపర్వములో దొరకదనుట చేత మఱియు నిప్పు డది సావధానముగాఁ దిలకించితిని. అందలి రెండాశ్వాసములలోను హ్రస్వముపై" నకారము ప్రాసము గలవి 21 పద్యములు మాత్రమే యున్నవి. అం దెందును "ఏనిని" అనుపదము గలది లేదు. కాని ప్రథమాశ్వాసము 155వ పద్యము—అశ్వత్థామ ధృష్టద్యుమ్నునితో—"క॥ వినుము గురుద్రోహికిఁ గల్గునె యుత్తమ గతిసితాంతకుత్సితభంగిన్ దునిమితివినీవుగురు నేనును దుర్విధకరణమున నినుం దెగఁ జూతున్" అని యొకటి లోచనగోచరం బయ్యె నిందు "గురు నేనును" అనుచో వీరు చూచిన యేప్రతిలోనైన "గురు" నేనిసి" దుర్విధకరణమునన నినుఁ దెగఁ జూతున్" అని యున్నదేమో? అది చూచి మనకవిగారు భ్రమపడియెనో యని యనుమానించితి. అది నిజమైనయెడల నట "నేనిని" యనునది నమన్వయము కాదు. నీ వల్లు గురునిం దునిమితివిగావున నేనును నిన్ను దుర్విధకరణముననే తునుముదు ననుటయే తగియున్నది. కావున "ఏనిసి" యనుట ముమ్మాటికిం దప్పు. జన్మాంతరస్వీకారముచేసినను దీని నెవ్వరు నొప్పుచేయఁ జాలరు. మఱియు నీపద్యములో గురుద్రోహి కుత్తమగతులు లేవనియు వానిని వేధించి చంపిన నుచితమే యనియుం జెప్పఁబడియున్నది. కావున "నేనును" అనుటయే సర్వాంగీకారమైనది.

మఱియు నిందు "దుర్విధకరణమున" అని యొకవాక్యము కలదు. ఇది యీవిమర్శనమునందు 22వ దోషమున నుదాహరించిన "నిర్వాహకరణము" వంటిదేమో? కాదు కాదు. ఇది నపింపీకరణదోషమున్ని మనగా ప్రియ్యకవి నిశ్చయించి వ్రాసినా నని తొంచెదను

"నేను తిరగఁ బడి వారిని విమర్శించే యెడల లోకము సహించదు" అని వ్రాసె. తిరగఁబడె నన వెల్లకిలఁ బడె నని వ్యవహారము. అది చివరిదే. నిరపరాధినగు నాపైఁ బడి నానావిధములఁ నన్ను వ్యంగ్యప్రధానముగా దూరి పరాభవించుటయు కాక తాను వ్రాసికొన్న యేనుఁగునెక్కినా మనుమాట యనువదించుటంజేసి "భవిష్యత్కాలసూచకముగా" అనుటంజేసి తాను ఉత్స్వరూపుఁడై నిక్క తప్పుఁజేయుదు నీకమీఁద నని నోటినుండి బూతు గానిచ్చి యవివేకి, తుదమొదలు తెలియనివాఁడు లోనగు నీచసంభాషణము చేయఁ గలగియున్నప్పుడు నేను లోకమునంగల దోషము లుదాహరించినప్పుడు "గురుతల్ప" మన్నది యెత్తుకొని నన్నుందాక సూచించుచు చెప్పరానియపచారము చేసినప్పుడును లోకము సహింపదని తలంచెనా ? ఇపుడు లోకము సహింప దని వ్రాయు టేమిటికి? తిరుగఁబడిగాని బోర్లఁబడిగాని సందేహింపక విమర్శింపవచ్చు ననియే నేను జెప్పుచున్నాను. నాభారతములో గణములు, యతులు, ప్రాసములు నాప్రమాదమునఁగాని ముద్రాప్రమాదమునఁగాని పడియున్నవి. అందులకే. „శ్రీకృష్ణభారతభావార్థదీపిక„ వ్రాయుచున్నాఁడ నని చెప్పియేయున్నాఁడ. చేతిపొరపాట్లుపడినను నాభారతములో మనగ్రామ్యకవి తెలివిలేక చేసినట్టి తప్పులు మాత్ర ముండవు. కావున సందేహింపక నాభారతమును విమర్శించి ప్రదర్శింపఁ గలిగినచోఁ దనకువలెఁ గాక కృతజ్ఞుఁడనై సరిచేసికొనియెద నని హెచ్చరించుచున్నాను.

ఇదివఱలో „స్త్రీలనుగూడ„ అను తనపద్యములో నేఁ జూపిన దోషమునకు భారతప్రయోగము చూపితి నని గర్వించుచుండె. అది సరియైనది కాదని నిరసింపఁబడినదియే. కాని నాభారతమున నట్టి ప్రయోగ మున్నదని „ఆర్యవర్యులరెడ్డయ్య యశముఁ గాంచె" అనునది యుదాహరించె. అది పూర్తిగా నచ్చుతప్పు. కర్ణపర్వాదులు గలసంపుటమున భావార్థదీపిక వ్రాసితి నందు „ఆర్యవర్యుఁడు రెడ్డయ్య యశముఁ గాంచె" అని సరిచేసితిని. సరిచేయునప్పుడు నావ్రాఁతకాపీలో నెట్లున్నదో యని చూడఁగా నర్థానుస్వారసహితముగా

"డు" వర్ణమే యున్నది. అందఱినిజం బెఱుంగఁ గోరు వారు నా వ్రాఁతప్రతిం బరీక్షింపవచ్చును. అది నే నిపుడు దిద్దినట్లున్న యెడల నామాట నిరాకృతమే యగుచున్నది. మఱియు రెడ్డిశబ్దము శూద్రులే గాక బ్రాహ్మణులును వైశ్యులును గొందఱు పెట్టుకొనుచున్నారు. ఇతఁడు వైశ్యుఁడని చెప్పుటకు "బ్రాహ్మణులపిల్లవాడు" అనునట్లు ఈ రెడ్డయ్య "ఆర్యవర్యుల రెడ్డయ్య" అని సంబంధషష్ఠినిఁ జెప్పినది యనుకొనినను సాధువె యగుచున్నది. "ఆర్యవర్యుల" ద్వితీయ యనియు దానికి సప్తమిచెప్పుకోక తప్పదనియు చెప్పుటతప్పు. ఇట్లే నాభారతములో వీరుచూపి చూపఁబోవుదోషములు సమర్థింపఁబడు నని ఢంకామీఁద దెబ్బగొట్టి చెప్పుచున్నాను.

32—"అలఘుని యాజ్ఞఁ గైకొనిమృతాయితుఁ డౌనుతుతో డ" ఇట హల్లుంకోడనే యతియుండవలయును గాని యచ్చుతోనైన యాయతితప్పు" అని నా యాక్షేపణము. ఇట మనబుద్ధిమంతుఁడు నాచెప్పినది సరియని యంగీకరించియు "అపశబ్దభయంనాస్తి వ్యాప్పలాచార్యసన్నిధౌ" అనుపాండిత్యంబునమృతాయితుఁడన్నచోట నకారప్రాప్తికి "మృత + అయ + ఇత = తారకాదిత్వా దితచ్ ప్రత్యయః మృతశ్చాసౌ అయితశ్చ మృతాయితః అని మృతుఁ డైనవాఁడు శుభముగలవాఁడునని సాధింపఁ జాలినాఁడు. ఇంతగొప్పకార్యము చేసెను గావున "మీవంటికవిని గాను" అనుతోఁటిపుంటిమాట దృఢీకరించుచున్నా నని యెన్నుకొనుచున్నాఁడు. ఆమాట కిప్పటికైన పరాభవమే చాలును మఱియుం గావలయునా? అని మందలించుచున్నాను. "మృతాయితుఁడు" అనుచో మృతప్రాయుఁడు గాని మృతుఁడుగాడు. తాను చెప్పిన ద్రావిడప్రాణాయామార్థమందు మృతుఁడు=చచ్చినవాఁడు. అని యర్థము వచ్చును. చావలేదే యిట్లు సమర్థించుట యెట్లు దని నే నాక్షేపించితు నని కాఁబోలు! మాతప్పయినను "జితకాశిని" సమర్థించితినట్లు సమర్థించి నని పెద్దచెత్త పోఁగుచేసి వ్రాసినాఁడు. "జితకాశి" యనుచోటిసమర్థనము నిట్టిది గానే యుండును. శాస్త్రజ్ఞు లయినగురువుల శుశ్రూషచేసినఁ గాని యిట్టివి గోచరింపవఁట

ఇటుఁ దా నెంతనోరు నెత్తి మొత్తుకొని చెప్పినను లోకమది పాటింపదు. ఇటుఁ గపాలముకథ యేకరువు పెట్టినాఁడు ఎన్ని యేకరువు పెట్టినను యతిదోష మజ్ఞానవిలసితమే. తనబాల్యకథతో నీసమర్థనము పూర్తి యైనది. మార్గాంతరములు కూడఁ ద్రొక్కినాఁడు. ఆయతీతి, యద్వా ఆయత ఇతి అయితః, వర్తమానేక్తః; వర్తమానసామీప్యవర్తమానవద్వా అని తనవర్తమానమునకు భవిష్యదర్థము వచ్చునని కూడఁ జెప్పి ,,మృతులను బొందఁగలవాఁ డనఁగాఁ జచ్చుటకు సిద్ధముగా నున్నాఁ డని యావదర్థ మఁట! ఇంకను గొన్ని మార్గము లున్నవని తనశాస్త్రసహాయ మిట్లు వెలుఁగుచున్నదని యుప్పులేనిగంజి ముప్పందుముఁ దాగినాఁడు. కౌముదిలోని రెండుముక్కలు వ్రాసి తనభాష్యపరిభావమును వెల్లడించుకొనియె. తాను బెల్లము వండిన పొయ్యి యఁట! బెల్లమువండినపొయ్యి రోతగానే యుండును దాని చుట్టును బొగ్గులు, పోళ్ళు, కాలినకట్టెలు, పిడుకముక్కలు, సున్నపునీళ్ళు, లోనగునమంగళపదార్థములు పడియుండును బెల్లపునీటి చుక్కలించుకించుక చుట్టునుం గలబూడిదలోను బుగ్గిలోను పడి దుమ్మునం గలసి చీమకైన నుపయోగింపక పనికిమాలిన వగుచుండును. ఇట్లు చేతఁగాని సమర్థనము చేసి తనకాకరకాయ కవిత్వమును సాధువు చేసికొనెంచె నని యిప్పట్లు విద్వాంసులగువారు వా! వా! సీ! వా! వా! అని హర్షింపక మాన రని నానమ్మకము. ఇట్టిపుచ్చసమర్థన మెట్టి-చో నైనం జేయవచ్చును.

"కాకరకాయ" కాకాః, రాతి, ఆకర్షతీతి, కాకరం, కాకుల నాకర్షించునది; "కై, గై శబ్దే" కాయతి, గాయతీతి, కాయం; కాకరంచ, కాయంచ, కాకరకాయం; కాకరకాయం-కవిత్వం; అనగాఁ గాకుల నాకర్షించు కవిత్వము; నీకవిత్వము కాకిమూకకే కాని కవికోకిలములకు రుచ్యము గాదని ఫలితార్థము; (యద్వా) "కం మూర్ధ్నిచ వారిణి" క + ఆకర=నీళ్ళకు నెలవైనకాయము గలది కవిత్వము; కవిత్వము నీళ్లు గాఱిపోవుచుండు నని యావదర్థము; (కించ) "కోబ్రహ్మాత్మానిలార్కాగ్ని చిత్తధీయమకేకిషు, విష్ణావాహాతశబ్దే" "ఆకారస్తు

పదే భావే పరితాపే పితామహే” “కాయో దేహసమూహయోః” నానార్థరత్నమాల. కశ్చ + ఆచ = కే; కే ంరోతీతి కాకరః; కాకరశ్చ, కాయశ్చ, కాకరకాయః తేన యుక్తం కవిత్వం; శాకపార్థివాదివత్సమాసః; క = అహతశబ్దమును ఆ = పరితాపమును, కర = చేయునట్టి, కాయః = సమూహము గలది కవిత్వము. అనఁగాఁ బాడుశబ్దమును బరితాపమును జేయువాగు (గద్యపద్యములగుంపు) గలకవిత్వ మని తెలుచున్నది. మఱియు నిట్టియర్థము లెన్నని మనకాకరకాయ కుఁ జెప్పవచ్చును. లాక్షణికులెల్లరు “మృతాయితి” ఇత్యాదులందు “క్యజ్ ప్రత్యయాంతము” గావున నచ్చునకు యతి చెల్లదని ఘోషించుచుండఁ నీవుచ్చునమర్థన మేమిటికో? గంతులువేయు టేమిటికో? ప్రతిశబ్దము నిట్లు సమర్థింపలేవా! ఇదియా పాండిత్యము!

మహానైవేద్య మనుటకు నేను దయ్యమో దెయ్యమో? యను నభిప్రాయమే కదా! నేను దయ్యమనని చెప్పుకొనను గాని దెయ్యము ననియే చెప్పుచున్నాను. తొల్లి వీరిశిష్యు లెవరో కవిరాక్షసుఁ డని నాకు బిరుద మిచ్చినారు. వీరిపాలింటి కిపుడు నేను బ్రహ్మరాక్షసుఁడ ననియే యొప్పుకొనుచున్నాను. ఈరాక్షసుఁడు మంత్రములచేఁ గాని, తంత్రములచేఁ గాని మారణాది హోమములచేఁ గాని, చంకదుడ్లచేఁ గాని, శాపవాక్యములచేఁ గాని, బెదరించుటలచేఁ గాని, అదలించుటలచేఁ గాని, అసాధ్యుఁ డవధ్యుఁ డభేద్యుఁడు. ఎట్లుచేయవలయునో యట్లుచేయుక మానఁడు. ఇట్టి యలంతిమహానైవేద్యములఁ దృప్తిఁ నొందఁడు. అవియన్నియు నప్పటికప్పుడే “గుటకాయస్వాహా,, అగుచుండును. వీరి మైమహానైవేద్యములును, ప్రాణాహుతులైనవి. ఇది బ్రహ్మహుతికిఁ బరిసమాప్తము. కావున నిట జాగరూకులై యుండకున్న నపాయమే యని హెచ్చరించుచున్నాను.

౩౩—“కవిత్వానికి వేదశాస్త్రాలు చేసే సహాయం యేమిటి” అని వ్రాసెను. ఏంటో చెప్పలేను గాని “శ్రుతిశాస్త్రాంగ పురాణప్రతతియు” ఇత్యాదులు కవి కుండవలయు నని లాక్షణికులు చెప్పుచున్నారు. కవిలక్షణములలో “వేదశాస్త్రాలుకూడా చేరితే చేరవచ్చును

వని తానే చెప్పుచున్నాఁడు. కావున వేదశాస్త్రాదులును గవికుండ దగినవియే. తా నొక ఘనపాఠియొద్ద నాఱవయత్థమో తొమ్మిదఁ యత్థమో చెప్పుకొన్నాఁడఁట! ఇప్పుడు అది చెట్టెక్కినదఁట! అట్లు చెప్పక సర్వవేదములును వచ్చుననియుం జెప్పుకొనిన నేవఁ డేమనఁ గలఁడు? కవిత్వమునకు వ్యాకరణసహాయ మక్కఱలే దని వెఱ్ఱివాఁడును జెప్పఁడు. భాష్యసహాయము కవిత్వమునకు గడ్డిపరకంతయు లేదు. "మృతాయితు" లకు వీరికిఁ గౌముది చాలును. అదియును గాకరకాయసమర్థనము వంటిదే ఇట్టి వధమసమర్థనములు. సమర్థించితి మనుకొనుటయుఁ బరిహాసపాత్రి మగుటకే ఈతఁడు కవికి ముఖ్యముగా వ్యాకరణశాస్త్రము కావలయు ననెను. కావ్యాలంకారాదులు లేని వ్యాకరణము కృష్ణలో వేయుటకే యుపయోగించును. "వ్యాకరణం రాకుండా కవిత్వం చెప్పి మెప్పించుకో వచ్చును" అనెను. ఇది సరికాదు. తాను బలెఁగవిత్వము చెప్పవచ్చును. మెప్పించుకో రాదు. ముంచెత్తినన్, ప్రతివాఁడు; నిందానెత్తిపై, మధ్యముపురుషమునఁ గెల్చిరేని, చచ్చిచావక, పోరిలందిర, చెవులూరు, అన్యత్రికు, తోసము, ఒండొకచేసె; ఇత్యాదులు వ్రాసినకవి మెప్పించుకోఁ గలఁడా? లేదు. కావునఁ గవియగువానికి శ్రుతులు, పురాణములు, ఛందస్సులు, వ్యాకరణము, అలంకారములు. భాషాజ్ఞానము లోనగునవి యుండి తీరవలయును కేవలవ్యాకరణ మొందులకుం బనికి రాదు.

ఇట నీతఁడు తనబడాయిని సూచించుచు నప్రస్తుతముగాఁ బండెడంత మ్యునిసిపల్ చెత్త పోగుచేసి వ్రాసినాఁడు. బ్రహ్మముగారి హరికథలో నాచావునెత్తుకొని జాతక ప్రభావము సూచించినాఁడు. ఆసూచన తెల్లవారినట్లే యున్నది. మఱియు నిటఁ గొల్లాపుంపుగోల యెత్తుకొన్నాఁడు. అది చర్వితచర్వణము, పిష్టపేషణము. "పాడిందే పాడరా" అనుసామెత లోనదే. ఆశ్లోకపంచక నిరాకరణములో—

"కాలీన" ఇది సమానకాలీనం ప్రాక్కాలీనమిత్యాదిచ అపభ్రంశా ఏవైత ఇతి ప్రామాణికాః" అని కౌముది. కావున "కాలిక" అనవలయు నని నేనంటిని. దానిపైఁ దనపుప్పుఅభిప్రాయ మొసంగుచు

మనగ్రామ్యకవి "పణికిమొప్పకున్నను" అని తానే వ్రాయుచు మహర్షులు వ్రాసినవి దోషములైనను వారితపోమహిమచే నాదోషము తొలంగి పోవును. మనకు శక్తి లేదు గావున మనము వానిని స్వీకరింప రాదు. శబ్దేందుశేఖరమున "స్వాతంత్ర్యేణేదృశం ప్రయుంజమానా అస్మదాదయః ప్రత్యవయన్తే" అని శంకరాదులు ప్రయోగించినను మనము ప్రయోగింపరాదు. దాన ప్రత్యవాయము వచ్చుననుటచే నార్షములును దోషములే. అవి మనకు స్వీకరింపరాదు. "త్రియంబకం" అని మహాకవులు వాడినను మనము వాడరాదు. అట్టిచో కాలీన శబ్దము దోషదూషితమని నేను వ్రాయుటలో నాక్షేపణ ముండునా? సిగ్గులేక గదా మఱియు మఱియు దాని నెత్తికొనుట. చెర్లాటము ప్రథమభాగము ౩౯ వ పుటలో నీవిషయ మంతయు వివరముగా వ్రాసితిని. అటనే "ఆత్మనేపద, పరస్మైపదములం గూర్చియు, "అసీశాం" అనుచోట నశ్లీలమునుగూర్చియు, యతిభంగమును గూర్చియు, వ్రాసియుంటిని. అందుపైఁ దనపుచ్ఛభిప్రాయ మిచ్చినందులకు సిగ్గుపడి యుండక అందుఁ దనదోషము లేనట్లును నాది యవిమర్శనమైనట్లును వ్రాయుట లోకప్రతారణము గాక యేమగును? మఱియు నావిమర్శనము చివర నేను గొన్ని పద్యములు వ్రాసితిని. అవిపాడు పద్యములనె నీగ్రామ్యకవి అందు—,,సీకవిత్వము. కంటకాకీర్ణము..... సంస్కారశూన్యము........సంస్కార మొనరించుకొమ్ము భూతిగల వాఁడ వగుదువు,, అని యున్నదఁట? అది చూచి ఈమహానుభావుఁడు, ఈశాంతమూర్తి, ఈసత్యసంధుఁడు, ఈయకోపనుఁడు ఈపరదూషణానభిజ్ఞుఁడు సహింపలేక పోయెనఁట. ,,సంస్కారమొనరించుకొమ్ము,,అనుదానికిఅష్టాదశవర్ణములవారును నన్నుగర్హించుచున్నారఁట? తాను వ్రాసినశివాగ్రహము సోమేశ్వరశతకముగీరతము మొదలగువానికేఁ తగహించునో? ,,పాశుపతాగ్నిహోత్రమున భగ్గునమండి,, నశించిపోవలయు నని వ్రాసినదానికిని ,,మూఢరోద్ర్మమువు నీవు...సోమా పామరగ్రామణీ" అని వ్రాసినదానికి అట్టివానికిని లోకము హోరుహోరుమని సంతోషించుచున్న దనుకొనుచున్నాఁడు గాఁబోలు! మనయూహాం

కారకవి తా నొకమహర్షి ననుకొనుచు శ్రీరంగనీతు లాలికించుచున్న ఈసమాయకు నేను నవలసియున్నదో లోకమే నిర్ణయించుఁగాక.

ఏడవపత్త్రము పేరునకుఁ దగినట్లే యున్నది. అది నేఁడొల్లిప్రాసిన వనంవారిశ్లోకపంచకనిరాకరణముమీఁదనే నడచినది. ఆ విషయ మిఁట నేను మఱియు విస్తరింప నెంచను. సమయమువడినప్పుడు విజ్ఞానము వచ్చునట్లు లోకముచేఁ జెప్పింపఁ గలను. అందు నే నేమో తప్పుచేసితి ననియు దానిని సమర్థించుకో వలసినదనియు నీకై తగాఁడు చెప్పుచున్నాఁడు. ఆకార్యము నాకవసరముకాదు. తన కవసరమైనచో మహాసభం జేయించి నన్నుఁ గా దనిపించుట సామర్థ్యము లేకున్న మౌనమే భూషణ మని చెప్పుచున్నాను. నేను దనకవిత్వమును విమర్శించుటనుగూర్చి యేమో చెప్పినాఁడు. "నేనును దమయంటికివినే యగుదుననియు నాభారతము దోషదూషితమనుటచేతను కవిత్వములోఁ దానే కాని యొరులు కారనియు" లోనగుమాటలును, నేనింతవాఁడ నని చెప్పుటచేతను తనకవిత్వము పనికిమాలిన దని రుజువుచేయుటకు విమర్శించి విమర్శించుచుంటి ననియుం చెప్పుచున్నాను. గీరతము పనికిమాలినగ్రంథ మనియు నట్టికవిత్వము బడిలోనిపిల్లవాఁడుసహితము చెప్పఁగలఁ డనియుఁ దెలియఁజెప్పుచున్నాను. ఇప్పు డావేశముతో రాక తెలియక క్రిందుమీఁదును గానక బొబ్బిలిపాటవంటిపాట 11 వందలచరణములతోఁ జెప్పినాఁడట! అది యచ్చువేయించునఁట! నన్ను బెదరింప నక్కఱ లేదు. ఒడలెఱుంగక చేసినయది యంతలో గండికొక లగు నని దానితోఁతగ్రంథము 11 వేలుచరణములతో భీకరమై రాక మానదనియు మహానైవేద్య మంతయుఁ భగ్న మయినదనియుఁ దాను జేయ నెంచినది మా...క చేయవలసినదియే యనియు మఱియు హెచ్చరించుచు నవ్విషయము మఱియుఁ ద్వితీయభాగమున వివరించువాఁడనై యిప్పటికి క్రింతిక్లో విరమించుచున్నా నని లోకమునకు విన్నవించుచున్నాను.